




నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com








visit us @ http://epaper.suryaa.com

సంపుటి 17 | సంచిక 103

మంగళవారం | 6 ఫిబ్రవరి 2024 | విజయవాడ

| పేజీలు 8+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi


అనుగ్రహం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయనం - హేమంత ఋతువు, పుష్య మాసం బహుళ ఏకాదశి ఉ.11.06, మూల తె.3. 44 వర్జ్యం ఉ.11.28 నుంచి 1.28 వరకు రాత్రి 1.01 నుంచి 3.43
రాహుకాలం ఉ. 9.30 నుంచి 10.30 వరకు, దుర్ముహూర్తం ఉ.8. 48 నుంచి 9.14 వరకు తిరిగి రా.10.59 నుంచి 11.49 వరకు



# మళ్లీ నేనే 'వస్తున్నా'

ప్రతిపక్ష కాంగ్రెస్‌పై ప్రధాని మోడీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మహిళలు, యువత, పేదలు, రైతులపైనే దేశాభివృద్ధి ఆధారపడి ఉంది. మైనారిటీల పేరిట ఎంతకాలం రాజకీయాలు చేస్తారు? ఎన్నికలను ఎలా ఎదుర్కోవాలో తెలియని స్థితిలో విపక్షాలు ఉన్నాయి.

● వెయ్యేళ్లు గుర్తుంచుకునేలా మూడోసారి పాలన ● ప్రతిపక్షంలో వారంతా ఉండాలని కోరుకుంటున్నా ● వికసిత్ భారత్‌తో దేశంలో ఆర్థిక అభివృద్ధి షురూ ● ప్రపంచంలో మూడో ఆర్థిక శక్తిగా ఎదగటంపైనే దృష్టి ● రానున్న రోజులలో విశ్వానికి నిర్దేశం చేసేలా భారత్ ● ఆర్థిక వ్యవస్థలోనూ ఉన్నత స్థానానికి ఎదిగే ఆస్కారం ● మరోమారు మోడీదే ఘన విజయమని తేల్చి చెపుతున్న సర్వేలు

విపక్షాలు చాలాకాలం అటువైపే ఉండాలని సంకల్పం తీసుకున్నాయని, వారి కోరికను భగవంతుడు నెరవేరుస్తాడని భావిస్తున్నానని ప్రధాని మోదీ అన్నారు. దశాబ్దాల తరబడి అధికారంలో ఉన్నందున... అంతే సమయం ప్రతిపక్షంలో ఉండాలని వారు కోరుకుంటున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ సందర్భంగా మోదీ లోక్‌సభలో మాట్లాడారు.

వివరాలు-3లో



# రైతులకు ఏడాదికి 20 వేలు

● పేదలకు 2 సెంట్ల ఇంటి స్థలం ● చంద్రబాబు పలు ఎన్నికల హామీలు ● ఆడబిడ్డ నిధి కింద నెలకు రూ. 1,500 ఇస్తామన్న చంద్రబాబు ● తల్లికి వందనం పేరుతో పిల్లలకు రూ. 15 వేలు ● మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, 3 గ్యాస్ సిలిండర్లు ఫ్రీ ● టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు

వచ్చే ఎన్నికల్లో రాష్ట్రం, రాష్ట్ర ప్రజలు గెలవాలని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అన్నారు. వైసీపీని బంగాళాఖాతంలో కలపాలని చెప్పారు. సైకో పాలన అంతం చేస్తే తప్ప మనకు భవిష్యత్తు లేదని అన్నారు. విశాఖను క్రైమ్ సిటీగా, గంజాయి కేంద్రంగా మార్చేశారని విమర్శించారు. తన సొంత పత్రిక సాక్షికి జగన్ వందల కోట్లు దోచిపెట్టాడని చంద్రబాబు మండిపడ్డారు. ఏపీ పోలీసులు హైదరాబాద్ లో గంజాయి అమ్ముతూ దొరికిపోయారని అన్నారు. అనకాపల్లి జిల్లా మాడుగులలో నిర్వహించిన సభలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర ప్రజలందరికీ న్యాయం చేసే బాధ్యత తమదేనని చంద్రబాబు చెప్పారు.ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలను కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఉద్యోగం వచ్చేంత వరకు నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పారు. ఆడబిడ్డ నిధి కింద నెలకు రూ. 1,500 ఇస్తామని తెలిపారు. ఇంట్లో ఎంత మంది ఆడబిడ్డలు ఉంటే అందరికీ ఇస్తామని చెప్పారు. తల్లికి వందనం పేరుతో పిల్లలకు రూ. 15 వేలు ఇస్తామని అన్నారు.

వివరాలు-2లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## ఇంగ్లండ్‌పై భారత్ విజయం

● విశాఖ టెస్టులో టీమిండియా విన్నర్ ● 106 రన్స్‌తో ఇంగ్లండ్ ఓటమి ● మూడున్నర రోజుల్లోనే ముగిసిన మ్యాచ్ ● రెండో ఇన్నింగ్స్‌లో ఇంగ్లండ్ 292 ఆలౌట్ ● బుమ్రా 3, అశ్విన్ 3 వికెట్లతో రాణించిన వైనం



7లో

ఐసీసీ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2023-25 పాయింట్స్ టేబుల్లో టీమిండియా దుమ్మురేపింది. ఐదు టెస్ట్ సిరీస్లో భాగంగా ఇంగ్లండ్తో వైజాగ్ వేదికగా జరిగిన రెండో మ్యాచ్లో టీమిండియా 106 పరుగుల తేడాతో గెలుపొందింది.

## నష్టాల్లో స్టాక్ మార్కెట్లు



5లో

● చివర్లో అమ్మకాల ఒత్తిడికి గురైన మార్కెట్లు ● 354 పాయింట్లు కోల్పోయిన సెన్సెక్స్ ● 82 పాయింట్లు నష్టపోయిన నిఫ్టీ

## అసెంబ్లీ నుంచి టీడీపీ సభ్యుల వాకౌట్



2లో

## సర్కారు స్నేహ హస్తం

● మజ్లిస్‌తో పొత్తు కోసం కాంగ్రెస్ తహతహ ● ఎంబీటీ, ఎంఐఎం పార్టీలతో దోబూచాట ● ఇంకా వేచి చూసే ధోరణిలోనే పాలక పక్షం ● ఇప్పటికే గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన ఏఐసీసీ



కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అయితే, ఎంఐఎంతో కుదరకుంటే ఎంబీటీతో పొత్తు పెట్టుకునే అవకాశాలు ఉన్నాయి. ఎంబీటీతో 2012 నుంచి పొత్తు చర్చలు సాగుతున్నా ఇంకా ఓ కొలిక్కి రాలేదు.



3లో

ఎంఐఎంతో పొత్తు కోసమే ఎంబీటీతో దోస్తీని కాంగ్రెస్ పెండింగ్‌లో పెట్టిందని చెబుతున్నారు.తెలంగాణ కాంగ్రెస్ పార్టీ స్వల్ప మెజార్టీతో అధికారాన్ని దక్కించుకుంది. ఒక్క సీపీఐ ఎమ్మెల్యే మద్దతు కాంగ్రెస్‌కు ఉన్నది.

## అంతా ఇంతే!




ఇంకో రెండు మూడు గుళ్లు కట్టిస్తే అదే గుర్తుండి పోతుంది సార్

## నవరత్నాల ద్వారా పేదరిక నిర్మూలనకు కృషి

● ఆంధ్రప్రదేశ్ గవర్నర్ అబ్దుల్ నజీర్ ● విద్యా రంగంపై రూ. 73,417 కోట్లు ఖర్చు చేశామన్న గవర్నర్ ● ఏపీ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం

ఏపీ అసెంబ్లీ సమావేశాలు సోమవారం ప్రారంభమయ్యాయి. సమావే శాలకు వచ్చిన గవర్నర్ అబ్దుల్ నజీర్ కు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి స్వాగతం పలికారు. ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగించారు. గవర్నర్ ప్రసంగం తర్వాత బీఏసీ సమావేశం జరిగింది. ఈ నెల 7న ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ ను ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ప్రవేశపెట్టనున్నారు.



2లో

## శ్రీ శారదా పీఠం వార్షికోత్సవాలకు సీఎం జగన్‌కు ఆహ్వానం



2లో

● ఫిబ్రవరి 15 నుంచి 19 వరకు విశాఖ శారదా పీఠం వార్షికోత్సవాలు ● చివరి రోజున రాజశ్యామల యాగం ● నేడు క్యాంపు కార్యాలయంలో సీఎం జగన్‌ను కలిసిన స్వాత్మానందేంద్ర

## పోటీ పరీక్షల్లో అవకతవకలకు పాల్పడితే రూ.కోటి జరిమానా

● ప్రశ్నాపత్రాల లీకేజీల కారణంగా పలు పోటీ పరీక్షలు వాయిదాతో నిర్ణయం ● అక్రమార్కులను అడ్డుకునేందుకు మోడీ సర్కారు సిద్ధం ● లోక్‌సభలో బిల్లు ప్రవేశ పెట్టిన కేంద్రం

## ఝార్ఖండ్‌లో బలపరీక్షలో నెగ్గిన చంపయ్ సోరెన్ ప్రభుత్వం

● మహాఘట్‌బంధన్‌కు అనుకూలంగా 47 ఓట్లు ● బలపరీక్షకు వ్యతిరేకంగా 29 ఓట్లు ● బలపరీక్షకు అనుకూలంగా జేఎంఎం, కాంగ్రెస్, ఆర్జేడీ, సీపీఐ(ఎంఎల్)



6లో

## విశాఖ ఉక్కు అమ్మకానికి ఈవోఐ జారీ చేయలేదు



న్యూఢిల్లీ, సూర్య ప్రత్యేక ప్రతినిధి : విశాఖపట్నం ఉక్కు కర్మాగారం (ఆర్ఐఎన్ఎల్) అమ్మకానికి ఈవోఐ (ఆసక్తి వ్యక్తీకరణ) జారీ చేయలేదని కేంద్ర ఉక్కు శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా స్పష్టం చేశారు. సేలం స్టీల్ ప్లాంట్, దుర్గాపూర్ అల్లాయ్ స్టీల్ ప్లాంట్, భద్రావతిలోని విశ్వేశ్వరాయ స్టీల్ ప్లాంట్‌లలో పెట్టుబడుల ఉపసంహరణను ప్రభుత్వం ఉపసంహరించుకున్న నేపథ్యంలో విశాఖ ఉక్కు కర్మాగారం విక్రయానికి సంబంధించి కొనుగోలుదార్ల నుంచి ఆసక్తి వ్యక్తీకరణ (ఈవోఐ) జారీ చేసే ప్రక్రియను ప్రభుత్వం విరమించుకున్నదా అని రాజ్యసభలో సోమవారం వైఎస్సార్సీపి సభ్యులు విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి జవాబిస్తూ విశాఖ ఉక్కు విక్రయానికి ఈవోఐ జారీ చేయలేదని తెలిపారు.

పెట్టుబడుల ఉపసంహరణ చేపట్టే సమయం, అందుకు నిర్దేశించిన ధర, విక్రయానికి సంబంధించిన నియమ నిబంధనలు, నాన్-కోర్ అసెట్స్, మైన్స్, అనుబంధ పరిశ్రమలు, యూనిట్లు, జాయింట్ వెంచర్లలో ఆర్ఐఎన్ఎల్ వాటా వంటి అంశాలు పరిగణలోనికి తీసుకున్న తర్వాత మాత్రమే విశాఖ ఉక్కులో పెట్టుబడుల ఉపసంహరణ ప్రక్రియకు శ్రీకారం చుట్టాలని ప్రభుత్వం స్పష్టం చేసినట్లు మంత్రి చెప్పారు. సేలం స్టీల్, దుర్గాపూర్ స్టీల్ ప్లాంట్, భద్రావతి స్టీల్ ప్లాంట్‌లలో పెట్టుబడుల ఉపసంహరణపై బిడ్డర్లు ఆసక్తి చూపనందునే ఆయా స్టీల్ ప్లాంట్‌ల విక్రయ ప్రతిపాదనలను ఉపసంహరించుకున్నట్లు మంత్రి వెల్లడించారు.

# రైతులకు ఏడాదికి రూ. 20 వేలు

**● పేదలకు 2 సెంట్ల ఇంటి స్థలం ● చంద్రబాబు పలు ఎన్నికల హామీలు ● ఆడబిడ్డ నిధి కింద నెలకు రూ. 1,500 ఇస్తామన్న చంద్రబాబు ● తల్లికి వందనం పేరుతో పిల్లలకు రూ. 15 వేలు ● మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, 3 గ్యాస్ సిలిండర్లు ఫ్రీ ● టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు**



అనకాపల్లి జిల్లా మాడుగుల నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : వచ్చే ఎన్నికల్లో రాష్ట్రం, రాష్ట్ర ప్రజలు గెలవాలని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అన్నారు. వైసీపీని బంగాళాఖాతంలో కలపాలని చెప్పారు. సైకో పాలన అంతం చేస్తే తప్ప మనకు భవిష్యత్తు లేదని అన్నారు. విశాఖను క్రైమ్ సిటీగా, గంజాయి కేంద్రంగా మార్చేశారని విమర్శించారు. తన సొంత పత్రిక సాక్షికి జగన్ వందల కోట్లు దోచిపెట్టాడని చంద్రబాబు మండిపడ్డారు. ఏపీ పోలీసులు హైదరాబాద్ లో గంజాయి అమ్ముతూ దొరికిపోయారని అన్నారు. అనకాపల్లి జిల్లా మాడుగులలో నిర్వహించిన సభలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర ప్రజలందరికీ న్యాయం చేసే బాధ్యత తమదేనని చంద్రబాబు చెప్పారు. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలను కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఉద్యోగం వచ్చేంత వరకు నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పారు. ఆడబిడ్డ నిధి కింద నెలకు రూ. 1,500 ఇస్తామని తెలిపారు. ఇంట్లో ఎంత మంది ఆడబిడ్డలు ఉంటే అందరికీ ఇస్తామని చెప్పారు. తల్లికి వందనం పేరుతో పిల్లలకు రూ. 15 వేలు ఇస్తామని అన్నారు. ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉంటే అందరికీ ఇస్తామని చెప్పారు. ఆడబిడ్డల కోసం ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు ఇస్తామని తెలిపారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తామని చెప్పారు. రాష్ట్రంలో రెండున్నర కోట్ల మంది ఆడబిడ్డలు ఉన్నారని తెలిపారు. ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హోమ్ అవకాశం కల్పిస్తామని చెప్పారు. రైతును రాజుగా చేస్తామని.. ఏడాదికి రూ. 20 వేల ఆర్థిక సాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రతి నెల ఒకటో తేదీన ఇంటి వద్దకే వచ్చి అందరికీ పెన్షన్ ఇస్తామని చెప్పారు. పేదలకు 2 సెంట్ల ఇంటి స్థలం ఇస్తామని తెలిపారు. టిడ్కో ఇళ్లను ఉచితంగా ఇస్తామని చెప్పారు. సిద్ధం అన్న జగన్ సందిగ్ధంలో పడిపోయారని, ఎమ్మెల్యేలు, ఎంపీలను కూడా ట్రాన్స్ ఫర్ చేస్తున్నారని ఎద్దేవా చేశారు. రాజకీయాల్లో జగన్ కు ఏబీసీడీలు కూడా తెలియవని చెప్పారు. జగన్ ను రాజకీయాల నుంచి తరిమేయాలని అన్నారు. అమరావతి మన రాజధాని, విశాఖ మన ఆర్థిక రాజధాని అని చెప్పారు.

బటన్ నొక్కుడు కాదు..నీ బొక్కుడు సంగతేంటి?: రానున్న ఎన్నికలు రాష్ట్ర భవిష్యత్ కోసమని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అన్నారు. 64 రోజుల్లో తమ ప్రభుత్వం రాబోతోందని చెప్పారు.. అనకాపల్లి జిల్లా మాడుగులలో నిర్వహించిన 'రా.. కదలి రా' సభలో ఆయన మాట్లాడారు. బటన్ నొక్కుతున్నానని సీఎం జగన్ గొప్పలు చెబుతున్నారన్నారు. "బటన్ నొక్కుడు కాదు.. నీ బొక్కుడు సంగతేంటి?" అని ప్రశ్నించారు. ఆయన పుణ్యం వల్లే చెత్తపన్ను వచ్చిందని ఎద్దేవా చేశారు. ఈ ఎన్నికల్లో రాష్ట్రం.. ప్రజలు గెలవాలి. సైకో పాలన అంతం చేస్తే తప్ప మనకు భవిష్యత్ లేదు. ఇలాంటి సీఎంను నా జీవితంలో చూడలేదు. ప్రజలపై భారం వేసిన గజదొంగ జగన్‌మోహన్‌రెడ్డి. కరెంటు ఛార్జీలు పెంచి రూ. 64వేల కోట్ల భారం మోపారు. జగన్ బటన్ నొక్కుడుతో ఒక్కో కుటుంబం రూ. 8లక్షలు నష్టపోయింది. జాబ్ క్యాలెండర్, మద్య నిషేధం, సీపీఎస్ రద్దు, రైతు ఆత్మహత్యలు ఆపేందుకు ఎందుకు బటన్ నొక్కలేదు? ఈ విషయాలను ప్రజలు తెలుసుకోవాలి. జగన్‌ది ఉత్తుత్తి బటన్ అని గమనించాలి. జాబు రావాలంటే బాబు రావాల్సిందే" అని చెప్పారు.

## అసెంబ్లీ నుంచి టీడీపీ సభ్యుల వాకౌట్



వెలగపూడి, సూర్య ప్రత్యేక ప్రతినిధి : ఏపీ అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగాన్ని వ్యతిరేకిస్తూ టీడీపీ సభ్యులు వాకౌట్ చేశారు. గవర్నర్ ప్రసంగం సందర్భంగా పలు అంశాలపై వారు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. సార్..మీతో రాష్ట్ర ప్రభుత్వం అబద్ధాలు చెప్పిస్తోందంటూ నిరసన వ్యక్తం చేశారు. రైతు భరోసా కేంద్రాలు ఎక్కడున్నాయని ప్రశ్నించారు. ఇన్ పుట్ సబ్సిడీని రైతులకు కాకుండా వైసీపీ నేతలకు ఇచ్చారని విమర్శించారు. అంగన్వాడీలకు జీతాలు పెంచకుండా అన్యాయం చేశారని అన్నారు. విద్యార్థులకు పూర్తిగా ఫీజు రీయింబర్స్ మెంట్ చేశామని గవర్నర్ చెప్పడంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. మెగా డీఎస్సీ కాదు..దగా డీఎస్సీ అంటూ నినాదాలు చేశారు. ఈ క్రమంలో సభలో తీవ్ర నిరసన నెలకొంది. టీడీపీ సభ్యుల నినాదాల మధ్యే గవర్నర్ తన ప్రసంగాన్ని కొనసాగించారు. గవర్నర్ ప్రసంగాన్ని వ్యతిరేకిస్తూ టీడీపీ సభ్యులు వాకౌట్ చేశారు.

## ఫిబ్రవరి 8 వరకు ఏపీ అసెంబ్లీ సమావేశాలు



అమరావతి, సూర్య ప్రత్యేక ప్రతినిధి : ఈనెల 8 వరకు ఏపీ అసెంబ్లీ సమావేశాలు జరుగనున్నాయి. ఈ మేరకు బీఏసీ సమావేశంలో నిర్ణయించారు. సోమవారం అసెంబ్లీ సమావేశాలు ముగిసిన అనంతరం స్పీకర్ తమ్మి నేని సీతారాం నేతృత్వంలో బీఏసీ సమావేశమైంది. నాలుగు రోజుల పాటు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని బీఏసీలో నిర్ణయించారు. బుధవారం (ఫిబ్రవరి 7) అసెంబ్లీలో ప్రభుత్వం బడ్జెట్‌ను ప్రవేశపెట్టనుంది. ఈనెల 8 వరకు ఏపీ అసెంబ్లీ సమావేశాలు జరుగనున్నాయి. ఈ మేరకు బీఏసీ సమావేశంలో నిర్ణయించారు. సోమవారం అసెంబ్లీ సమావేశాలు ముగిసిన అనంతరం స్పీకర్ తమ్మినేని సీతారాం నేతృత్వంలో బీఏసీ సమావేశమైంది. నాలుగు రోజుల పాటు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని బీఏసీలో నిర్ణయించారు. బుధవారం (ఫిబ్రవరి 7) అసెంబ్లీలో ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌ను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది. బుధవారం ఉదయం 11 గంటలకు ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథరెడ్డి 2024-25 ఆర్థిక సంవత్సరానికి ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌ను శాసనసభలో ప్రవేశపెడతారు. శాసనమండలిలో గతేడాది మాదిరిగానే ఉపముఖ్యమంత్రి అంజాద్ బాషా ప్రవేశపెట్టే అవకాశం ఉంది. బీఏసీ సమావేశం అనంతరం స్పీకర్‌తో ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి సమావేశమయ్యారు. కాగా బీఏసీ సమావేశాన్ని టీడీపీ బాయ్‌కాట్ చేసింది. అసెంబ్లీ బీఏసీ సమావేశాన్ని బహిష్కరించాలని టీడీఎల్పీలో నిర్ణయం తీసుకున్నారు. అయితే టీడీపీ సభ్యులు లేకుండా బీఏసీ సమావేశం జరిగింది.

## విశాఖ శ్రీ శారదా పీఠం వార్షికోత్సవాలకు రావాలంటూ సీఎం జగన్‌కు ఆహ్వానం

**● ఫిబ్రవరి 15 నుంచి 19 వరకు విశాఖ శారదా పీఠం వార్షికోత్సవాలు ● చండీయాగంతో ప్రారంభం కానున్న ఉత్సవాలు ● చివరి రోజున రాజశ్యామల యాగం ● నేడు క్యాంపు కార్యాలయంలో సీఎం జగన్‌ను కలిసిన స్వాత్మానందేంద్ర**



విశాఖపట్నంలోని చిన ముషిడివాడలో శ్రీ శారదా పీఠం వార్షికోత్సవాలు నిర్వహించనున్నారు. ఈ నెల 15 నుంచి 19వ తేదీ వరకు ఈ ఉత్సవాలు జరుపనున్నారు. ఫిబ్రవరి 15న చండీయాగంతో శారదా పీఠం వార్షికోత్సవాలు ప్రారంభం కానున్నాయి. చివరగా ఫిబ్రవరి 19న రాజశ్యామల యాగం నిర్వహించనున్నారు. కాగా, శారదా పీఠం వార్షికోత్సవాలకు రావాలంటూ ఏపీ సీఎం జగన్ ను ఆహ్వానించారు. ఇవాళ శారదా పీఠం ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర సరస్వతి తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయానికి విచ్చేశారు. సీఎం జగన్ కు శాలువా కప్పి సత్కరించి, తీర్థ ప్రసాదాలు అందించారు. అనంతరం శారదా పీఠం వార్షికోత్సవ ఆహ్వాన పత్రికను అందజేశారు. కాగా, సీఎం జగన్ వార్షికోత్సవాల చివరి రోజున విశాఖ శారదా పీఠానికి వచ్చి రాజశ్యామల యాగంలో పాల్గొంటారని తెలుస్తోంది .

## ఏపీలో 32754 టన్నుల ముడి ఇనుము ఉత్పత్తి

న్యూఢిల్లీ, సూర్య ప్రత్యేక ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్‌లో గడిచిన ఐదేళ్లలో 32754 టన్నుల ముడి ఇనుమును ఉత్పత్తి చేసినట్లు కేంద్ర ఉక్కు శాఖ సహాయ మంత్రి ఫగ్గన్ సింగ్ కులస్తే వెల్లడించారు. రాజ్యసభలో విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి రాతపూర్వకంగా బదులిస్తూ ఏపీలో 2018-19లో 6933 టన్నులు, 2019-20లో 6539 టన్నులు, 2020-21లో 5898 టన్నులు, 2021-22లో 7096 టన్నులు, 2022-23లో 6288 టన్నుల ముడి ఇనుము ఉత్పత్తి చేసినట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా ఐదేళ్లలో మొత్తం 5,71,093 టన్నుల ముడి ఇనుము ఉత్పత్తి జరిగినట్లు మంత్రి తెలిపారు. ముడి ఇనుము ఉత్పత్తిలో 2014లో నాల్గవ స్థానంలో ఉన్న ఇండియా 2018లో జపాన్‌ను అధిగమించి ప్రపంచంలోనే రెండవ స్థానానికి చేరిందని మంత్రి పేర్కొన్నారు. ఇండియా 2018లో 109.3 మెట్రిక్ టన్నుల ఉత్పత్తితో రెండవ స్థానానికి చేరుకోగా, జపాన్ 104.3 మెట్రిక్ టన్నులు ఉత్పత్తి చేసి 3వ స్థానానికి పడిపోయిందని తెలిపారు. ఇండియా ఐదేళ్లలో ఇనుము ఉత్తత్తిలో 55.7శాతం వృద్ధి సాధించిందని, 2013-14 లో 81.69 మెట్రిక్ టన్నులు ఉత్పత్తి చేయగా 2022-23 లో 127.20 మెట్రిక్ టన్నులు స్టీల్ ఉత్పత్తి చేసిందని తెలిపారు. గత 10 ఏళ్లుగా స్టీల్ ఉత్పత్తిలో ఇండియా 5శాతం సీఐజీఆర్ (కాంపౌండెడ్ యాన్యువల్ గ్రోత్ రేట్) సాధించిందని మంత్రి వెల్లడించారు.

స్టీల్ క్రమబద్ధీకరించిన రంగం కావడంతో ఈ రంగం అభివృద్ధికి ప్రభుత్వం ఫెసిలిటేటర్‌గా వ్యవహరిస్తుందని, జాతీయ స్టీల్ పాలసీ 2017 కింద ఆశించిన లక్ష్యాలు చేరుకోవడానికి పలు చర్యలు చేపడుతుందని మంత్రి తెలిపారు.

## తాడేపల్లిగూడెంలో 71.24 కోట్లతో అమృత్ పనులు

న్యూఢిల్లీ, సూర్య ప్రత్యేక ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్‌లోని తాడేపల్లిగూడెంలో కేంద్ర ప్రభుత్వ అమృత్ పథకం కింద 71.24కోట్లతో చేపట్టిన ప్రాజెక్టులు వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయని, రాష్ట్ర ప్రభుత్వం అందించిన సమాచారం మేరకు ఈ ఏడాది డిసెంబర్ నాటికి పనులు పూర్తి కావచ్చని కేంద్ర గృహనిర్మాణ పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి కౌశల్ కిశోర్ వెల్లడించారు. రాజ్యసభలో విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి రాతపూర్వకంగా జవాబిస్తూ పట్టణంలో పార్కులు అభివృద్ధికి నాలుగు ప్రాజెక్టులు, నీటి సరఫరాకు 3 ప్రాజెక్టులు, సీవేజ్, సెప్టేజ్ నిర్వహణకు 2 ప్రాజెక్టులు మంజూరు చేసినట్లు తెలిపారు. పార్కుల అభివృద్ధికి కేటాయించిన నాలుగు ప్రాజెక్టుల్లో మూడు ప్రాజెక్టులు పూర్తికాగా మరో ప్రాజెక్టుకు సంబంధించి కాంట్రాక్ట్ ఖరారైనట్లు తెలిపారు అలాగే నీటి సరఫరాకు సంబంధించిన మూడు ప్రాజెక్టుల్లో ఒక ప్రాజెక్టు పూర్తికాగా మిగిలిన రెండు ప్రాజెక్టులకు కాంట్రాక్ట్ ఖరారు చేసినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అందించిన సమాచారం మేరకు భూసేకరణలో జాప్యం, కోవిడ్ మహమ్మారి ప్రభావంతో ప్రాజెక్టు పనుల్లో జాప్యం జరిగిందని,

## తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోవడం తథ్యం



న్యూఢిల్లీ, సూర్య ప్రత్యేక ప్రతినిధి : రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ సందర్భంగా రాజ్యసభలో వైసీపీ సభ్యుడు విజయ సాయిరెడ్డి ప్రసంగిం చారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీపై విమర్శనాస్త్రాలు సంధించారు. నాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ను కాంగ్రెస్ పార్టీ ఇష్టానుసారం విభజించిందని మండిపడ్డారు. తెలంగాణ ఇచ్చాం... రాష్ట్రంలో తప్పకుండా అధికారంలోకి వస్తామని ఆశించిన కాంగ్రెస్ కు తెలంగాణ ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టారని విజయసాయి వ్యాఖ్యానించారు. తెలంగాణ ఇచ్చినప్పటికీ కాంగ్రెస్ కు భంగపాటు తప్పలేదని ఎద్దేవా చేశారు. పదేళ్ల పాటు నానా బాధలు పడిన కాంగ్రెస్ ఎట్టకేలకు అనేక అబద్ధాలు చెప్పి తెలంగాణలో అధికారంలోకి వచ్చిందని అన్నారు. అయితే, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కువకాలం నిలబడదని, ప్రభుత్వం కూలిపోవడం తథ్యమని విజయసాయిరెడ్డి స్పష్టం చేశారు.

# నవరత్నాల ద్వారా పేదరిక నిర్మూలనకు కృషి

**● ఆంధ్రప్రదేశ్ గవర్నర్ అబ్దుల్ నజీర్ ● విద్యా రంగంపై రూ. 73,417 కోట్లు ఖర్చు చేశామన్న గవర్నర్ ● ఏపీ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం**



వెలగపూడి, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీ అసెంబ్లీ సమావేశాలు సోమవారం ప్రారంభమయ్యాయి. సమావేశాలకు వచ్చిన గవర్నర్ అబ్దుల్ నజీర్ కు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి స్వాగతం పలికారు. ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగించారు. గవర్నర్ ప్రసంగం తర్వాత బీఏసీ సమావేశం జరిగింది. ఈ నెల 7న ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ ను ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ప్రవేశపెట్టనున్నారు. ఈ ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికం ఏప్రిల్ నుంచి జూన్ వరకు ఈ బడ్జెట్ కు అసెంబ్లీ ఆమోదం పొందనున్నారు. తమ ప్రభుత్వం ఇప్పటి వరకు నాలుగు బడ్జెట్ లను ప్రవేశ పెట్టిందని తన ప్రసంగంలో గవర్నర్ తెలిపారు. విజయవాడలో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని చెప్పారు. తమ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. నవరత్నాల ద్వారా పేదరిక నిర్మూలనకు కృషి చేస్తున్నామని చెప్పారు. దేశంలో ఎక్కడా లేని విధంగా విద్యా సంస్కరణలను చేశామని తెలిపారు. పేదల పిల్లలకు అంతర్జాతీయ స్థాయి విద్యను అందిస్తున్నామని చెప్పారు. విద్యా రంగంపై రూ. 73,417 కోట్లు ఖర్చు చేశామని అన్నారు. మనబడి నాడు - నేడు కార్యక్రమం ద్వారా పాఠశాలల రూపురేఖలు మార్చామని చెప్పారు. సమాజిక న్యాయం, సమానత్వం కోసం తమ ప్రభుత్వం పని చేస్తోందని తెలిపారు. 8, 9 తరగతుల విద్యార్థులకు 9,52,925 ట్యాబ్ లను పంపిణీ చేశామని గవర్నర్ తెలిపారు. 1 నుంచి 10వ తరగతి వరకు జగనన్న గోరు ముద్ద అమలు చేస్తున్నామని చెప్పారు. జగనన్న గోరు ముద్దకు ఇప్పటి వరకు 4,417 కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. విదేశాల్లో చదువుకునే విద్యార్థులకు విదేశీ విద్యా దీవెన పథకాన్ని అమలు చేస్తున్నామని చెప్పారు.

## నేటి నుంచి నాలుగు రోజుల పాటు నిజం గెలవాలి యాత్ర



నిజం గెలవాలి పేరుతో ప్రజల్లోకి వెళ్తున్న తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు అర్ధాంగి నారా భువనేశ్వరి రేపటి నుంచి మరోమారు యాత్రను ప్రారంభించనున్నారు. చంద్రబాబునాయుడు అరెస్ట్ సమయంలో మనస్తాపంతో చనిపోయిన కార్యకర్తల కుటుంబాలను పరామర్శిస్తారు. వారిని ఓదార్చి ఆర్థికసాయం అందిస్తారు. రేపటి నుంచి ఈ నెల 9వ తేదీ వరకు గుంటూరు, నరసరావుపేట, విజయవాడ పార్లమెంటు నియోజకవర్గాల్లో భువనేశ్వరి పర్యటిస్తారు. రేవు (6న) మంగళగిరి నియోజకవర్గంలో పర్యటిస్తారు. 7న తెనాలి, ప్రత్తిపాడు, చిలకలూరిపేట నియోజకవర్గాల్లో పర్యటన కొనసాగుతుంది. 8న తాటికొండ, 9న నందిగామ, జగ్గయ్యపేట నియోజకవర్గాల్లో భువనేశ్వరి పర్యటిస్తారు. పర్యటనకు సంబంధించి ఇప్పటికే ఏర్పాట్లు పూర్తయ్యాయి.

# గ్రామీణ అభివృద్ధి రంగంలో నాబార్డు కృషి అభినందనీయం

**● నాబార్డు స్టేట్ ఫోకస్ పేపర్ 2024-25 విడుదల ● బ్యాంకర్ల 2024-25 ఆర్థిక ఏడాది క్రెడిట్ ప్లాన్ కు దిక్సూచిగా ఫోకస్ పేపర్ ● 2024-25కు రాష్ట్ర రుణ ప్రణాళిక రూ..3.55లక్షల కోట్లుగా అంచనా ● రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రిగా కాకాణి గోవర్ధన రెడ్డి**



అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : గ్రామీణాభివృద్ధి రంగంలో నాబార్డు కృషి అభినందనీయమని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్,ఆహార శుద్ధి, సహకార శాఖ మంత్రి కాకాని గోవర్ధన రెడ్డి కొనియాడారు. సోమవారం నాబార్డు ఆధ్వర్యంలో వెలగపూడి రాష్ట్ర సచివాలయంలో నిర్వహించిన రాష్ట్ర పరపతి సెమినార్ లో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా 2024-25 ఆర్థిక సంవత్సరానికి నాబార్డు రూ. 3.55లక్షల కోట్ల అంచనాతో రూపొందించిన స్టేట్ ఫోకస్ పేపర్ 2024-25ను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి గోవర్ధన రెడ్డి మాట్లాడుతూ ఈఫోకస్ పేపర్ 2024-25 ఆర్థిక సంవత్సరానికి రాష్ట్రంలో బ్యాంకర్లు రూపొందించనున్న వార్షిక రుణ ప్రణాళిక(ఎసిపి)కు దిక్సూచిగా ఉండనుందని పేర్కొన్నారు. నాబార్డు గ్రామీణ సంక్షేమాన్ని పెంపొందించడంలో చురుకైన పాత్ర పోషించిస్తున్నందుకు అభినందిస్తూ వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న వివిధ సవాళ్ళను,వ్యవసాయ ఆదాయాలలో స్థిరమైన వృద్ధిని సాధించడానికి ప్రభుత్వం కార్పొరేట్ రంగం,ఆర్థిక సంస్థలు తగిన రోడ్‌మ్యాప్ తయారు చేయాలని సూచించారు. వ్యవసాయం, నీటిపారుదల, సామాజిక, గ్రామీణ కనెక్టివిటీ రంగాలలో మౌలిక సదుపాయాల కల్పనకు ఉద్దేశించిన రాష్ట్ర ప్రభుత్వానికి నాబార్డ్ మద్దతు ఇవ్వడం అభినంద నీయమన్నారు. ప్రభుత్వం యొక్క వివిధ ప్రాధాన్య కార్యక్రమా లను పరిగణలోకి తీసుకుని బ్యాంకర్లు 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వార్షిక రుణ ప్రణాళిక(క్రెడిట్ ప్లాన్)ను తయారు చేసేలా చూసుకోవాలని బ్యాంకర్లను కోరారు.రుణ వితరణ మరియు మౌలిక సదుపాయాల కల్పన ద్వారా సుస్థిర వ్యవసాయాన్ని సాధించాలని అన్నారు.రైతు ఉత్పత్తిదారుల సంఘాలు, వ్యవసాయ ఉత్పత్తుల వేల్యూ చైన్, విలువ జోడింపు మరియు కౌలు రైతులకి సిసిఆర్సి కార్డుదారులకి విరివిగా రుణ సదుపాయం కల్పించాలని మంత్రి గోవర్ధన రెడ్డి బ్యాంకర్లను కోరారు. కోవిడ్ మహమ్మారి కారణంగా ఏర్పడిన నిరాశాజనకమైన సమయాల్లోను రాష్ట్ర లక్ష్యాలను సాధించడంలో బ్యాంకర్లు చేసిన కృషిని వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన రెడ్డి అభినందించారు. అందరు బ్యాంకర్లు, డిపార్ట్మెంట్లు రుణ మద్దతుతో సుస్థిర వ్యవసాయం, మూలధన నిర్మాణాన్ని వేగవంతం చేయడం మరియు రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థ వృద్ధి రంగాలను పరిష్కరించడం వంటి లక్ష్యాలను చేరుకోవాలని మంత్రి సూచించారు. సమావేశంలో నాబార్డు చీఫ్ జనరల్ మేనేజర్ ఎంఆర్ గోపాల్ మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను రాష్ట్ర రుణ ప్రణాళిక రూ. 3.55లక్షల కోట్లుగా అంచనా వేయడ మైదనని తెలిపారు.వ్యవసాయానికి రూ. 2.04లక్షల కోట్లు, పంట రుణాలకు రూ. 1.36 లక్షల కోట్లుగా అంచనా వేయడమైనదని తెలిపారు. అంతేగాక రాష్ట్రాభివృద్ధిలో పరపతి కీలక పాత్ర పోషిస్తుంది అని తెలిపారు. ఈరుణ ప్రణాళిక రాష్ట్రంలో రుణాల వితరణకి, మౌలిక సదుపాయాల కల్పనకి బ్యాంకర్లు, రాష్ట్ర ప్రభుత్వానికి దోహదం చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.గ్రామీణ ఆర్థిక వ్యవస్థలోని వివిధ రంగాల్లో గుర్తించబడిన సామర్థ్యాన్ని వినియో గించుకోడానికి బడ్జెట్ మద్దతు ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ద్వారా భర్తీ చేయగల మౌలిక సదుపాయాల అంతరాలను స్టేట్ ఫోకస్ పేపర్ హైలైట్ చేస్తుందని కూడా ఆయన సూచించారు. ఈపత్రంలో గుర్తించిన రంగాలకి అవసరమైన ఋణం మరియు మౌలిక సదుపాయాలు కల్పించాలని లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్‌లు,స్టేట్ లెవెల్ బ్యాంకర్లు ప్రభుత్వాన్ని కోరారు.

## రాష్ట్రంలో కులగణన జరపాలన్న నిర్ణయం చరిత్రాత్మకం

విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో కులగణన చేపట్టడం వంటి పలు కీలక నిర్ణయాలు తీసుకోవడం చరిత్రాత్మక నిర్ణయం అని జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు దుంద్ర కుమారస్వామి కొనియాడారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం కుల గణన విషయంలో తీసుకున్న నిర్ణయం దేశానికి ఆదర్శమని అన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం తో సాధ్యమని ఈ నిర్ణయంతో నిరూపితమైందన్నారు. సోమవారం రాష్ట్ర ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లు రవిని కలిసి తెలంగాణ రాష్ట్రంలో కులగణన విషయంలో తీసుకున్న నిర్ణయానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీసీల పక్షపాతి కాంగ్రెస్ పార్టీ అని తెలిపారు. బడుగు బలహీన వర్గాలకు రాజకీయంగా పెద్దపీట వేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో కులగణన చేయడం అనె విప్లవాత్మక నిర్ణయం తీసుకున్నా సీఎం రేవంత్ రెడ్డి చరిత్రలో నిలిచిపోతాడని తెలిపారు.



## జాతి అస్తిత్వానికి చిరునామా భాష సాంస్కృతిక వారసత్వమే

- వారసత్వాన్ని సమున్నతంగా నిలబెట్టాలన్న సంకల్పం
- ఇక అధికార గీతంగా జయ జయహే తెలంగాణ
- రాచరిక పోకడలకు చెల్లుచీటీ
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టీకరణ

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: ఒక జాతి అస్తిత్వానికి చిరునామా ఆ జాతి యొక్క భాష, సాంస్కృతిక వారసత్వం అని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఆ వారసత్వాన్ని సమున్నతంగా నిలబెట్టాలన్న మంచి ఉద్దేశంతో జయ జయహే తెలంగాణ గీతాన్ని రాష్ట్ర అధికారిక గీతంగా నిర్ణయించినట్లు సోమవారం ఆయన ఒక ట్వీట్ ద్వారా పేర్కొన్నారు. సగటు తెలంగాణ ఆడబిడ్డ రూపురేఖలే తెలంగాణ తల్లి విగ్రహానికి ప్రతిరూపంగా, రాచరిక పోకడలు లేని చిహ్నమే రాష్ట్ర అధికారిక చిహ్నంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. వాహన రిజిస్ట్రేషన్లలో టీఎస్ బదులు ఉద్యమ సమయంలో ప్రజలు నిర్ణయించిన టి.జి అక్షరాలు ఉండాలని సంకల్పించామని చెప్పారు. ఈ విధంగా ఉండాలనేది నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్ష అన్నారు. ఆ ఆకాంక్షలను నెరవేరుస్తూ రాష్ట్ర క్యాబినెట్లో నిర్ణయం తీసుకున్నామని తెలియజేశారు.

# మళ్లీ నేనే వస్తున్నా..

## వెయ్యేళ్లు గుర్తుంచుకునేలా మూడోసారి పాలన

- ప్రతిపక్షంలో వారంతా ఉండాలని కోరుకుంటున్నా
- వికసిత్ భారత్‌తో దేశంలో ఆర్థిక అభివృద్ధి షురూ
- ప్రపంచంలో మూడో ఆర్థిక శక్తిగా ఎదగటంపైనే దృష్టి
- రానున్న రోజులలో విశ్వానికి నిర్దేశం చేసేలా భారత్
- ఆర్థిక వ్యవస్థలోనూ ఉన్నత స్థానానికి ఎదిగే ఆస్కారం
- మరోమారు మోడీదే ఘన విజయమని తేల్చి చెపుతున్న సర్వేలు



డిల్లీ: విపక్షాలు చాలాకాలం అటువైపే ఉండాలని సంకల్పం తీసుకున్నాయని, వారి కోరికను భగవంతుడు నెరవేరుస్తాడని భావిస్తున్నానని ప్రధాని మోదీ అన్నారు. దశాబ్దాల తరబడి అధికారంలో ఉన్నందున... అంతే సమయం ప్రతిపక్షంలో ఉండాలని వారు కోరుకుంటున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ సందర్భంగా మోదీ లోక్సభలో మాట్లాడారు. దేశ ప్రగతి ప్రస్థానాన్ని రాష్ట్రపతి వివరిస్తే.. దానిని కూడా ప్రతిపక్షాలు తప్పుబడుతున్నాయన్నారు. ఎన్నికల తర్వాత వారంతా ప్రేక్షకుల సీట్లకే పరిమితమవుతారని వ్యాఖ్యానించారు. ఎన్నికల్లో ఓటమి కోసమే వారు తీవ్రంగా కష్టపడుతున్నారని చురకలంటించారు. ప్రతిపక్ష కాంగ్రెస్పై ప్రధాని మోదీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మహిళలు, యువత, పేదలు, రైతులపైనే దేశాభివృద్ధి ఆధారపడి ఉంది. మైనారిటీల పేరిట ఎంతకాలం రాజకీయాలు చేస్తారు? ఎన్నికలను ఎలా ఎదుర్కోవాలో తెలియని స్థితిలో విపక్షాలు ఉన్నాయి. వారి తీరుపై దేశ ప్రజలు తీవ్ర నిరాశతో ఉన్నారు. దేశంలో ఒక మంచి విపక్షం ఉండాల్సిన అవసరం ఉంది. కానీ, ఆ పాత్రను పోషించడంలో కాంగ్రెస్ విఫలమైంది. వారసత్వమే కాంగ్రెస్ దుకాణం మూసివేతకు కారణమవుతోంది. దానికి మల్లికార్జున ఖర్గే, ఆజాద్ బాధితులయ్యారు అని విమర్శించారు. రక్షణశాఖ మంత్రి రాజ్నాథ్ సింగ్కు, హోం మంత్రి అమిత్షాకు సొంత పార్టీలేమీ లేవని వ్యాఖ్యానించారు.

### నెహ్రూ, ఇందిర ఒక్కటే..

భారతీయుల శక్తి సామర్థ్యాలపై కాంగ్రెస్కు ఎప్పుడూ నమ్మకం లేదని ప్రధాని ఆరోపించారు. ప్రధానిగా నెహ్రూ తన తొలి ప్రసంగంలోనే విదేశీయులతో పోలుస్తూ భారతీయులకు నైపుణ్యం లేదన్నారు. అప్పుడే ఆయన మన శక్తిపై విశ్వాసం వ్యక్తం చేయలేదు. నెమ్మదిగా, సోమరుల్లా పని చేస్తారని అన్నారు. ఇందిరాగాంధీ కూడా నెహ్రూ కంటే తక్కువేమీ కాదు. మనకి ఆత్మన్యూనత ఎక్కువని ఆమె చిన్నచూపు చూశారు. వారిద్దరికీ భారతీయుల శక్తిపై నమ్మకం ఉండేది కాదు. భాజపా అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో 11వ స్థానంలో ఉన్న దేశాన్ని, 5వ స్థానానికి తీసుకొచ్చాం. నేను మూడోసారి ప్రధాని అయ్యాక దేశాన్ని మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారుస్తా. మేం సాధించిన అభివృద్ధి సాధించాలంటే కాంగ్రెస్కు వందేళ్లు పడుతుంది. మూడో దఫాలో మేం వికసిత్ భారత్ లక్ష్యాల కోసం పని చేస్తాం అని మోదీ అన్నారు.

**400 సీట్లు తథ్యం:** వచ్చే ఎన్నికల్లో ఎన్డీయే కూటమికి 400 సీట్లు తథ్యమని మోదీ ధీమా వ్యక్తం చేశారు. కేవలం భాజపాకే 370కి పైగా సీట్లు వస్తాయన్నారు. మూడో విడత పాలనను వెయ్యేళ్ల పాటు గుర్తుంచుకునేలా పాలిస్తామన్నారు. ఇండియా కూటమి అలైన్మెంట్ దెబ్బతిందని ఎద్దేవా చేశారు.

అందులో ఒకరిపై ఒకరికి విశ్వాసం లేదన్నారు. అలాంటప్పుడు ఆయా పార్టీలను దేశ ప్రజలు ఎలా నమ్ముతారని ప్రశ్నించారు. దేశంలో యువతకు ఉపాధి అవకాశాలు భాజపా ప్రభుత్వం ఏర్పాటైన తర్వాతే ఎక్కువయ్యాయని గుర్తు చేశారు. ఎన్ని కూటములు కట్టినా బీజేపీని ఏం చేయలేరని అర్థమైంది. ఎంతమంది కలిసినా మోడీని ఎదురించలేదని తేలింది.

### మళ్లీమోడీనే ప్రధాని కావాలి

ఇక కొత్త ప్రధానిగా ఎవరిని చూడాలని అనుకుంటున్నారని ఆమధ్య ఇండియా టుడే సర్వేలో అడగ్గా.. మళ్లీ మోడీనే ప్రధానిగా చూడాలను కుంటున్నట్లు 48 శాతం మంది చెప్పారు. 11 శాతం మంది రాహుల్ను, 8 శాతం మమతా బెనర్జీని, 7 శాతం సోనియా గాంధీని, 6 శాతం మాయావతిని, 6 శాతం శరద్పవార్ను, 5 శాతం అర్వింద్ కేజ్రీవాల్ను, 3 శాతం కేసీఆర్ను ప్రధానిగా చూడాలనుకుంటున్నామని తెలిపారు. మోడీకి బలమైన ప్రత్యర్థి రాహుల్ గాంధీ అని 23 శాతం మంది చెప్పగా.. కేజ్రీవాల్ అని19 శాతం, మమత అని 11 శాతం మంది పేర్కొన్నారు. ఇక నితీశ్, సోనియా మోడీకి బలమైన ప్రత్యర్థి అని 8 శాతం మంది చెప్పారు. 136 పార్లమెంట్ నియోజకవర్గాల్లో 34 వేల మందిని ఇండియా టీవీ మాట్రిజ్‌ఈ సర్వే చేసింది. 34 వేల మందిలో 19,830 మంది మగవారు కాగా, 14,170 మంది ఆడవారు ఉన్నారు.

ఇండియా కూటమి వుంజుకున్నా అధికారం సాధించేనన్ని సీట్లు రావని తేలింది. ఇండియా టుడే సర్వే సైతం మరోసారి మోడీదే విజయం అని స్పష్టం చేసింది.

ఇప్పటికిప్పుడు పార్లమెంటరీ ఎన్నికలు జరిగితే, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని అధికార నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ 306 సీట్ల మెజారిటీతో అధికారాన్ని నిలువు కుంటుందని ఆమధ్య ఇండియా టుడే–సీఓటర్ మూడ్ ఆఫ్ ది నేషన్ పోల్ పేర్కొంది. ఇది వాస్తవ రూపం దాల్చబోతోందని మరిన్ని సర్వేలు తేల్చి చెవుతున్నాయి. అది కూడా ఇప్పటికిప్పుడు కాదు 2024లో జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో భారతీయ జనతాపార్టీ మెరుగైన సీట్లు సాధిస్తుందని, మిత్రపక్షల మద్దతుతో కచ్చితంగా తిరిగి అధికారంలోకి రావటంతో పాటు ప్రధాని మోడీ ముచ్చటగా మూడో పర్యాయం ప్రధానిగా బాధ్యతలు స్వీకరించనున్నారని తేలుతోంది.

దేశంలో ఐదు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు ముగిశాయి. కాగా ఇప్పుడు లోక్సభ ఎన్నికల సందడి మొదలైంది. ఇందు కోసం అన్ని రాజకీయ పార్టీలు తమ సన్నాహాల్లో నిమగ్నమయ్యాయి. లోక్సభ ఎన్నికలకు సన్నాహకంగా భాజపా తన బలాన్ని పెంచుకునే పనిలో పడింది. ప్రతి జిల్లాలో పార్టీ అధికారులను మోహరించింది. ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఆ పార్టీ బలంగా లేని ప్రాంతాలను టార్గెట్ చేస్తోంది. మోదీ హామీతో పార్టీ కార్యకర్తలు ఓటర్లను ఆకర్షించే పనిలో నిమగ్నమయ్యారు.

### మోడీని మళ్లీ గెలిపించుకుందాం క్యాంపెయిన్

మరోవైపు 2024 లోక్సభ ఎన్నికల కోసం బీజేపీ సరికొత్త క్యాంపెయిన్ను ప్రారంభించింది. మోడీని మళ్లీ గెలిపించుకుందాం పేరుతో ప్రజల్లోకి వెళ్లేందుకు సిద్ధమైంది. ఈ మేరకు ఒక స్పెషల్ వీడియోను రిలీజ్ చేసింది బీజేపీ. దాదావు 2 నిమిషాల 12 సెకన్ల నిడివి గల ఈ వీడియోలో, ప్రధాని మోదీ ప్రభుత్వం సాధించిన ప్రధాన విజయాలను హైలైట్ చేశారు. అలాగే వివిధ రంగాల్లో భారత్ సాధించిన ప్రగతని కళ్లకు కట్టినట్లు చూపించారు. మేము చేసేది నిజం.. కలలు కాదు. అందుకే మోడీని మళ్లీ ఎన్నుకుంటారు అంటూ సాగే ఈ వీడియోలో, ఉజ్వల, డీబీటీ, ప్రతి ఇంటికి కుళాయి నీరు, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన, మెట్రో స్టేషన్లు, ఖేలో ఇండియా, డిజిటల్ అండ్ యూపీఐ పేమెంట్స్, స్వయం ఉపాధి రంగాలు, బాలికల విద్య, చంద్రయాన్3, ఇస్రో విజయాలు, వివిధ దేశాలతో ద్వైపాక్షిక సంబంధాలు, ఒప్పందాలు, బ్లాక్ మనీ కట్టడి, ఆత్మనిర్భర్ భారత్, యువకులకు స్వయం ఉపాధి అవకాశాలు, జాతీయ రహదారుల నిర్మాణం.. ఇలా గత పదేళ్ల బీజేపీ ప్రభుత్వంలో భారత్ సాధించిన అభివృద్ధిని చూపించారు. ప్రస్తుతం ఈ వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్గా మారింది.

**వికసిత్ భారత్ లక్ష్యంగా:** వికసిక్ భారత్ లక్ష్య సాధనలో భాగంగా అన్ని రాష్ట్రాలకు కూడా వడ్డీ లేని రుణా లను అందించడం, ఇల్లు లేని పేదవారి కోసం అదనంగా రెండు కోట్ల ఇళ్లను నిర్మించాలనుకోవడం, పాఠశాల విద్యకు 73 వేల కోట్లు కేటాయింవు, దేశంలో గిరిజనుల అభివృద్ధి కోసమై 70% నిధుల పెంపు, అంగన్వాడి, ఆశా కార్యకర్తలకు, సహాయకులు అందరికీ ఆయ్మాన్ భారత్ కింద ఆరోగ్య భీమా కల్పించడం, దేశంలో మరిన్ని వైద్య కళాశాలలో ఏర్పాటు చేయాలనుకోవడం, అంతరిక్ష రంగానికి 2000 కోట్ల పెంపు ఇలాంటి అంశాలు గత బడ్జెట్లో కంటే కొత్తగా ఉన్నాయి.

### ప్రపంచ మూడో ఆర్థిక శక్తిగా

మరోవైపు దేశం ఆర్థిక శక్తిగా ఎదిగేందుకు గత నాలుగేళ్లలో మూలధన వ్యయ పెట్టుబడిని భారీగా పెంచడం ఆర్థిక వృద్ధి, ఉపాధి కల్పనపై అమిత ప్రభావాన్ని చూపిందని పేర్కొన్న కేంద్ర ఆర్థిక, కార్పొరేట్ వ్యవహారాల మంత్రి శ్రీమతి నిర్మలా సీతారామన్ - వచ్చే సంవత్సరానికి మూలధన వ్యయ పెట్టుబడిని 11.1 శాతం పెంపుతో రూ.11,11,111 కోట్లకు పెంచుతున్నట్లు ప్రకటించారు. ఇది జీడీపీలో 3.4 శాతంగా ఉంటుందని 2024-25 మధ్యంతర బడ్జెట్ ను పార్లమెంటులో ప్రవేశపెట్టి న సందర్భంగా ఆమె తెలిపారు. వృద్ధి వేగాన్ని మరింత బలోపేతం చేయడానికి, మూలధన వ్యయాలను పెంచడానికి ప్రభుత్వం రాష్ట్రాలకు యాభై సంవత్సరాల వడ్డీ లేని రుణాల కోసం బిఇ 2023-24 లో రూ .1.3 లక్షల కోట్లు కేటాయించింది. స్థూల ఆర్థిక స్థిరత్వం , భారతదేశ బాహ్య స్థితిలో మెరుగుదలలు, ముఖ్యంగా కరెంట్ అకౌంట్ లోటులో గణనీయమైన తగ్గుదల ఇంకా సౌకర్యవంతమైన విదేశీ మారక నిల్వల బఫర్ కారణంగా, మూలధన ప్రవాహాల పునరుద్ధరణ ఫలితంగా 2023-24 ఆర్థిక సంవత్సరంలో భారత రూపాయి లో స్థిరత్వం ఏర్పడింది. భారత్ లో ద్రవ్యోల్బణ ఒత్తిళ్లు ప్రధానంగా ప్రభుత్వ క్రియాశీల సరఫరా దిశగా చర్యల వల్ల తగ్గుముఖం పట్టాయని స్థూల ఆర్థిక ఫ్రేమ్ వర్క్ స్టేట్ మెంట్ 2024-25 పేర్కొంది.



### ప్రపంచంలో మొదటి మూడవ ప్రభావంత దేశం

2047 నాటికి భారత్ను అభివృద్ధి చెందిన దేశంగా చూడాలన్న ఆశయంతో కేంద్ర ప్రభుత్వం నూతన సంస్కరణలు, కొత్త ఒరవడితో పని చేస్తున్న విధానం ప్రజలకు మరింత చేరువై, వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏ అధికారంలో వస్తే ఈసారి దేశం మరింత పురోగతి సాధించడానికి, అదేవిధంగా ప్రపంచంలో మొదటి మూడవ ప్రభావంతమైన శక్తివంతమైన దేశంగా భారత్ రావడానికి కృషి చేస్తామని కేంద్ర ప్రభుత్వం బలంగా చెప్పడం కూడా మంచి పరిణామం.

ప్రజాస్వామ్యంలో ప్రభుత్వ పథకాల కంటే ప్రజా సంక్షేమానికే ఎక్కువ ప్రాధాన్యతనిచ్చి ప్రజల జీవితాలను మార్చే విధంగా విధానాలు, కార్యక్రమాలు తీసుకుంటే త్వరగా భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా మారడానికి ఉపయోగపడుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఆ దిశగా దేశంలోని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు పని చేస్తేనే భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మరి ప్రపంచ దేశాలకి మార్గదర్శిగా తయారవుతుంది.

## ముఖ్యమంత్రికి ప్రశంసల వెల్లువ

- కలిసొచ్చిన హైదరాబాద్ రిసార్ట్ పాలిటిక్స్
- బల పరీక్షలో నెగ్గిన అధికార పార్టీ
- రేవంత్ రెడ్డిని అభినందించిన రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, ఝార్ఖండ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంపై సోరేన్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: కొద్ది రోజులుగా జార్ఖండ్లో కొనసాగుతున్న రాజకీయ అనిశ్చితికి తెర పడింది. కొత్త ప్రభుత్వం తన బలాన్ని నిరూపించుకుంది. శాసనసభలో సోమవారం జరిగిన బల పరీక్షలో నెగ్గింది. ముఖ్యమంత్రి చంపై సోరెన్ ప్రభుత్వాన్ని పడగొట్టడానికి భారతీయ జనత పార్టీ చేసిన ప్రయత్నాలేవీ ఫలించలేదు. ఇటీవలే జార్ఖండ్ ముఖ్యమంత్రిగా చంపై సోరెన్ ప్రమాణ స్వీకారం చేసిన విషయం తెలిసిందే. ఆయనతో పాటు మిత్రపక్షం రాష్ట్రీయ జనతాదళ్కు చెందిన సత్యానంద్ భోక్తా, కాంగ్రెస్ సభ్యుడు ఆలంగిర్ ఆలం మరికొందరు మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. గవర్నర్ వారితో ప్రమాణ స్వీకారం చేయించారు. 81 అసెంబ్లీ స్థానాలు ఉన్న జార్ఖండ్ అసెంబ్లీలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి 41 మంది సభ్యుల బలం అవసరమౌతుంది. జేఎంఎం-30, కాంగ్రెస్-16, రాష్ట్రీయ జనతాళ్కు చెందిన ఒక సభ్యుడు.. అధికార కూటమికి మద్దతు ఇస్తోన్నారు. 47 మంది సభ్యుల బలంతో చంపై సోరెన్ ముఖ్యమంత్రిగా ఎన్నికయ్యారు. 25 సభ్యుల బలం ఉన్న భారతీయ జనతా పార్టీ ప్రతిపక్షంలో కొనసాగుతోంది. ఈ 47 మంది శాసనసభ్యులను విజయవంతంగా కాపాడుకోగలిగింది అధికార కూటమి. దీనికోసం హైదరాబాద్ కేంద్రబిందువుగా పాలిటిక్స్ను నడిపించింది.

జేఎంఎం సంకీర్ణ కూటమి, కాంగ్రెస్కు చెందిన సుమారు 40 మందికి పైగా ఎమ్మెల్యేలు నాలుగైదు రోజులుగా హైదరాబాద్ శివార్లల్లోని రిసార్టుల్లో గడిపారు. సోమవారం ఉదయం రాంచీకి తరలి వెళ్లారు. అసెంబ్లీలో బల నిరూపణలో పాల్గొన్నారు. ఈడీ కస్టడీలో ఉన్న మాజీ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ సైతం అసెంబ్లీ సమావేశాలకు హాజరయ్యారు. బల పరీక్ష సందర్భంగా ఓ సభ్యుడిగా తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ప్రభుత్వానికి అనుకూలంగా నిలిచారు. చంపై సోరెన్ ప్రభుత్వానికి మొత్తం 47 మంది సభ్యులు మద్దతు తెలిపారు. వారంతా అనుకూలంగా ఓటు వేశారు. 26 మంది ప్రతిపక్ష పార్టీల సభ్యులు వ్యతిరేకంగా నిలిచారు.

ఇందులో 25 మంది బీజేపీ సభ్యులు కాగా, ఒకరు ఆ పార్టీ మిత్రపక్షం ఆల్ జార్ఖండ్ స్టూడెంట్స్ యూనియన్కు చెందిన సభ్యుడు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ మరియు ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తో పాటు జార్ఖండ్ ముఖ్యమంత్రి కూడా రిసార్ట్ లో క్యాంపుకు సహకరించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డినీ అభినందించారు.

### భారత్ న్యాయ్ యాత్రలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి హైదరాబాద్: కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ భారత్ న్యాయ్ యాత్రలో సోమవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. జార్ఖండ్ రాజధాని రాంచీలో కొనసాగుతున్న న్యాయ్ యాత్రలో రాహుల్ గాంధీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న రెండు గ్యారంటీలు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్య శ్రీ పరిమితి ని రూ.5 లక్షల నుంచి రూ.15 లక్షలకు పెంచి అమలు చేస్తున్న తీరును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాహుల్ గాంధీకి వివరించారు. పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ నుంచి సోనియా గాంధీ పోటీ చేసేలా చూడాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. లోక్సభ ఎన్నికలకు సిద్ధమవుతున్న తీరును రాహుల్ గాంధీకి ముఖ్యమంత్రి వివరించారు.

### వెనుకబడిన ప్రాంతాల గ్రాంటు విడుదలకు సహకరించండి

#### నీతీఆయోగ్ వైస్ ఛైర్మన్ సుమన్ భేరీకి ముఖ్యమంత్రి వినతి

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి హైదరాబాద్: కేంద్ర ప్రభుత్వం నుంచి తెలంగాణకు రావల్సిన గ్రాంటు రూ.1800 కోట్లు వెంటనే విడుదలయ్యేలా సహకరించాలని నీతీఆయోగ్ వైస్ ఛైర్మన్ సుమన్ భేరీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. న్యూఢిల్లీలో నీతీఆయోగ్ వైస్ ఛైర్మన్ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం కలిశారు. హైదరాబాద్లో మూసీ నది రివర్ ఫ్రంట్ అభివృద్ధికి అవసరమైన నిధులు ఇప్పించాలని ముఖ్యమంత్రి కోరారు. ఇందుకు అవసరమైన ప్రపంచబ్యాంకు ఎయిడ్ విడుదలకు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో తాగు నీటి సరఫరాకు అవసరమైన నిధులతో పాటు రాష్ట్రంలో తమ ప్రభుత్వం వైద్య,ఆరోగ్య, విద్యా రంగాల్లో తీసుకురానున్న సంస్కరణలకు మద్దతు ఇవ్వాలని నీతీఆయోగ్ వైస్ ఛైర్మన్కు ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు.

### రక్షణ లేని ప్రభుత్వ బాలికల సంక్షేమ హాస్టల్స్

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: భువనగిరి ఎస్సీ హాస్టల్ లో 10వ తరగతి చదువుతున్న ఇద్దరు బాలికలు భవ్య, వైష్ణవి ఆత్మహత్య పై అనుమానాలకు దారి తిస్తున్న తీరు పై బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ శిల్పా రెడ్డి స్పందించారు. హాస్టల్ వార్డెన్ చెవుతున్న కారణాలు, విద్యార్థినుల తల్లితండ్రులు చెప్పే కారణాలు ఎక్కడ నమ్మశక్యంగా లేవు,విద్యార్థినుల వంటిపై ఉన్న గాయాలను చుస్తే అనుమానం కల్గడం, ఆ విద్యార్థినులది హత్యనా? ఆత్మహత్యనా? అనే అనుమానం కల్గుతుంది.

కాబట్టి వెంటనే జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో విచారణ జరిపించి, వాళ్ళ చావుకి కారణం అయిన వారి పట్ల కఠినంగా చర్యలు తీసుకొని విద్యార్థినుల కుటుంబాలకు న్యాయం జరిగేలా చూడాలి అని బీజేపీ రాష్ట్ర మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ శిల్పా రెడ్డి డిమాండ్ చేయడం జరిగింది. లేని పక్షంలో మృతి చెందిన విద్యార్థినుల కుటుంబాల తరవున న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తాం అని, ప్రభుత్వ బాలికల సంక్షేమ హాస్టల్స్ కి రక్షణ కల్పించలేని ప్రభుత్వాలు ఎందుకు అని ప్రశ్నించడం జరిగింది.

### బిరుదు రాజమల్లు మృతి పట్ల సీఎం రేవంత్ రెడ్డి సంతాపం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, సీనియర్ నాయకుడు బిరుదు రాజమల్లు మృతి పట్ల ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. పీఏసీఎస్ ఛైర్మన్ గా రాజకీయాల్లోకి అడుగు పెట్టిన రాజమల్లు 1994లో పెద్దపల్లి ఎమ్మెల్యేగా గెలిచి తన ప్రాంత ప్రజలకు అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ లో చేరిన రాజమల్లు పార్టీ గెలువునకు తన సహకారం అందించారని అన్నారు. ఆయన మృతి పార్టీకి తీరని లోటని అన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు.

# సంపాదకీయం

editpage@suryaa.com

స్త్రీల జననేంద్రియ అవయవాలను, ముఖ్యంగా స్త్రీ జననేంద్రియ ప్రదేశంలోని క్లిటారిస్(స్త్రీ గుహ్యాంకురం)ను మత విశ్వాసాల మాటున బలవంతంగా తీసి వేయడమనే దురాచారం నేటి నాగరిక సమాజంలో కూడా ఆచరణలో ఉండడం అత్యంత విచారకరం. ఈ దురాచారాన్ని 'ఫీమేల్ జెనిటల్ మ్యుటిలేషన్,యఫ్‌జియం లేదా స్త్రీ సున్తీ' అని పిలుస్తారు. స్త్రీ జననేంద్రియ ప్రదేశంలో ఉండే చిన్న అవయవాన్ని స్త్రీ గుహ్యాంకురము (క్లిటోరిస్) ఉంటారు. ముస్లిమ్ మతంలోని బొహ్రా వర్గంలోని 6 – 7 ఏండ్ల బాలికల మర్మాంగం వద్ద ఉన్న క్లిటారిస్‌ను పాక్షికంగా లేదా పూర్తిగా తొలగించడం లేదా గాయపరచడం అనబడే క్రూరమైన సామాజిక ఆచారం నేటికీ పాటించుట జరుగుతున్నది. ఈ ఆచారం వెనుక స్త్రీలలో లైంగిక వాంఛలను తగ్గించడమనే ప్రధాన ఉద్దేశ్యం కూడా ఉంటుంది. ఆరు, ఏడేండ్ల బాలికల క్లిటారిస్ కట్టింగ్ చేయడమనే దురాచారానికి వ్యతిరేకంగా ప్రతియేటా 06 ఫిబ్రవరిన 'అంతర్జాతీయ స్త్రీ జననేంద్రియ అవయవ వైకల్య లేదా కట్టింగ్ వ్యతిరేక దినం (ఇంటర్నేషనల్ డే ఆఫ్ జీరో టాలరెన్స్ ఫర్ ఫీమేల్ జెనిటల్ మ్యుటిలేషన్)' పాటించుట ఆనవాయితీగా వస్తున్నది. బాలికల ఈ లింగ వివక్ష ఆచారం భారత్‌లో అధికంగా కనిపిస్తున్నది. ముస్లిమ్ మతాచారం ప్రకారం పురుషులు కూడా పురుష జననేంద్రియ అవయవ వైకల్యం లేదా పురుష సున్తీ అనబడే విధానంలో పురుషాంగం చివరన ఉన్న చర్మాన్ని బలవంతంగా తొలగిస్తారు. దీనితో కూడా వ్యక్తుల్లో కొన్ని దుష్ఫలితాలు వచ్చే ప్రమాదం ఉంటుంది.

## మూఢ విశ్వాసం అత్యంత ప్రమాదకరం...!

ప్రపంచవ్యాప్తంగా 30కి పైగా దేశాల్లో 200 మిలియన్ల బాలికల క్లిటారిస్ తీసి వేయడం(యఫ్‌జియం) అనబడే దురాచారంతో బాలికలు/మహిళలు పలు అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలియజేస్తున్నది. స్త్రీ జననాంగ కట్టింగ్ లేదా యఫ్‌యంజీ అనబడే ఆచారం మానవ హక్కుల ఉల్లంఘన కిందికి వస్తుందని, దీనితో బాలికల/మహిళల పట్ల వివక్షతో చిన్నచూపు చూసినట్ల అవుతుందని తెలుసుకోవాలి. ఆఫ్రికా, అరబ్, ఆసియా, పశ్చిమ యూరప్, లాటిన్ అమెరికా దేశాల్లో పాటించే యఫ్‌జియం ఆచారాన్ని 'ఖఫ్జ్ లేదా ఖఫ్జ్' అనే పేరుతో పిలుస్తారు. ఇలాంటి అనాగరిక పురాతన సాంప్రదాయంతో బాలికలు మానసిక వ్యధను, ఆనారోగ్యాన్ని అనుభవించడమే కాకుండా కొన్ని సందర్భాలలో మరణాలు కూడా సంభవిస్తున్నాయి. భారత్‌లోని బొహ్రా ముస్లిమ్ సమాజంలో 75 శాతం బాలికలు/మహిళలకు యఫ్‌యంజీ జరిగిందని అంచనా వేశారు. సూడాన్, ఈజిప్ట్, నైజీరియా లాంటి దేశాల్లో కూడా ఈ మూఢాచారం ఎక్కువగా కనిపిస్తోంది. సూడాన్‌లోని 15 – 49 ఏండ్ల మహిళల్లో 87 శాతం యఫ్‌జీయం దురాచారానికి లోనైనారని తెలుస్తోంది. క్లిటారిస్‌ను తొలగించడంతో పాటు యోని మార్గాన్ని ఇరుకు చేసే విధానం కూడా మతం ముసుగులో చేయడం జరుగుతోంది.

మతాచార నెపంతో అభాగ్య బాలికల్లో తీవ్ర నొప్పి, అతి రక్తస్రావం, జ్వరం, భయం, జననేంద్రియ కణజాల వాపు, టెటనస్ లాంటి అంటువ్యాధులు, పుండ్లు ఏర్పడడం, షాక్‌లు మాత్రమే కాకుండా మరణం కూడా సంభవించవచ్చు. యఫ్‌జీయంతో దీర్ఘకాలికంగా యోని సమస్యలు, రుతుస్రావ ఇబ్బందులు, లైంగిక సమస్యలు, మానసిక సమస్యలు, ప్రసవ సమయంలో అధిక శిశు మరణాలు, మూత్రపిండ సమస్యలు కూడా ఎదురవుతాయి. నేటి ఆధునిక సమాజంలో మత విశ్వాలు ముదిరి రుతుస్రావ మహిళను 'అపరిశుభ్ర' శరీరంగా కూడా భావించడం అమానవీయమే కాదు ఆక్షేపణీయం కూడా. 6 – 7 ఏండ్ల బాలికలను బాధించే యఫ్‌జియం ఆచారాన్ని నిషేధించాలనే, అది మానవ హక్కుల ఉల్లంఘన కిందికి వస్తుందని, పోక్సో చట్టం పరిధిలోకి వస్తుందని ప్రజా ప్రయోజన వ్యాజ్యం కూడా సుప్రీమ్ కోర్టుకు చేరింది. ఇలాంటి అనాగరిక, మొరటు, క్రూరమైన బాలికల ఆరోగ్య సమస్యను సత్వరమే నిషేధించాలని శాస్త్రీయ దృక్పథం కలిగిన విద్యావంతులు, పౌర సమాజం కోరుకుంటున్నది. ఇలాంటి భయానక నేరపూరిత సాంప్రదాయం చిన్నారులను భయకంపితం చేయడమే కాకుండా ఎదిగిన కొద్ది అనారోగ్య కారణాలకు దారి తీస్తుందని వైద్యులు సూచిస్తున్నారు.

సాంప్రదాయవాదులు, మూఢ విశ్వాసాలను గుడ్డిగా నమ్మే సమాజాలలో ఈ దురాచారాన్ని నిషేధించుట కొంత కష్టమే. కాని సుదీర్ఘ అవగాహనతో స్త్రీ జననేంద్రియ కట్టింగ్ బాధల నుండి బాలికలను రక్షించే ప్రయత్నాలలో భాగంగా తల్లితండ్రులును చైతన్యవంతులుగా చేయవచ్చు. యఫ్‌జియం నిషేధ చట్టం చేయడం, దానిని గట్టిగా అమలు పరచడం జరగాలి. ప్రభుత్వాల నిరంకుశ సాంప్రదాయాలు యఫ్‌జియంని అమలు చేసే ప్రయత్నాలు చేస్తాయి. ఇలాంటి ఛాందస భావాలు ఉన్న దేశాల్లో నిషేధించడం వీలు కాకపోయినా, సభ్యసమాజం పెద్ద సవాళుగానే తీసుకొని తగ్గించే కృషి నిరాటంకంగా చేయాల్సి ఉంటుంది. యఫ్‌జియం పట్ల శూన్య సహనంతో నిషేధించడానికి, ఈ దురాచారం పట్ల ప్రజల్లో అవగాహన కల్పించడానికి 2018లో ప్రజ్ఞేష్ సింగ్ దర్శక నిర్మాతగా 40 నిమిషాల నిడివిగల లఘు చిత్రం 'షినాక్థ్' కూడా తీయడం జరిగింది. మహిళల ఆరోగ్యం, భద్రత, శరీరక సమగ్రత, హింస నుండి స్వేచ్ఛ, అమానవీయ పద్ధతి, స్వేచ్ఛ హక్కును హరించడం, మైనర్ బాలికలను ఇలాంటి శిక్షల నుండి రక్షించడం, లింగ సమానత్వం, మహిళా విద్య, ఆర్థిక స్వేచ్ఛ, యఫ్‌జియం దుష్పరిణామాల అనగాహన, సమ న్యాయం లాంటి చర్యలను ఐరాసలో పాటు ప్రభుత్వాలు కూడా సత్వరమే తీసుకొని యఫ్‌జియం దురాచారాన్ని నిర్మూలించే ప్రయత్నాలు గట్టిగా చేయాలి.

స్త్రీ సున్తీ లేని సమాజాన్ని స్థాపించడంలో జీరో టాలరెన్స్ ప్రదర్శిద్దాం. బాలికలను స్వేచ్ఛగా ఎదగనిద్దాం. మూఢవిశ్వాసాలకు మంగళం పాడదాం.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H.
NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society
Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# వైనాట్ 175 జగన్‌వ్యూహాలు ఫలించేనా?

- కప్పం కూడా మాదే నన్న జగన్
- మంగళగిరి, హిందుపురం, టెక్కలిపైనా ప్రత్యేక దృష్టి
- ఇప్పటికే అభ్యర్థుల విషయంపై పూర్తయిన తర్జన భర్జనలు
- పెద్ద ఎత్తున అభ్యర్థుల చేర్పులు మార్పులు
- అయితే కొలిక్కిరాని బుజ్జగింపులు



బి.వెంకటరమణ
94407 40015

ఆంధ్రప్రదేశ్‌లో మరో 2 నెలల్లో ఇటు అసెంబ్లీకీ, అటు లోక్‌సభకీ ఎన్నికలు జరగబోతున్నాయి. వైనాట్ 175 అంటున్న జగన్ ఆ దిశగా పెద్ద కసరత్తే చేస్తున్నారు. రెండోసారి ముఖ్యమంత్రి పీఠంపై కన్నేసిన వైఎస్ జగన్మోహన్ రెడ్డి వైనాట్ 175 అంటూ ప్రధాన ప్రతిపక్షం తెలుగుదేశానికి ఒక్కటంటే ఒక్కసీటు రాకుండా చేసి ఆ పార్టీని భూస్థాపితం చేయాలని కంకణం కట్టుకున్నారు. అందులో భాగంగా తెలుగుదేశం కంచుకోట సీట్లు, ముఖ్యనేతలు బరిలో దిగే నియోజకవర్గాలపై ప్రత్యేక దృష్టి సారించారు. పార్టీలోని కీలక నేతలకు అక్కడి బాధ్యతలు అప్పగించి నిరంతరం సమీక్షిస్తున్నారు. ఈ సీట్లలో పాగా వేసేందుకు సామ, దాన ,దండోపాయలన్నీ వినియోగిస్తున్నారు.ఈ సందర్భంగా.. అధికార వైసీపీ.. సిద్ధం పేరుతో భారీ సభలు నిర్వహిస్తోంది. ఇప్పటికే భీమిలీ, ఏలూరులో సభలను విజయవంతంగా ముగించింది. ఈ రెండు సభలకూ భారీగా జన సమీకరణ చెయ్యడం ద్వారా.. తమ సభలకు భారీ సంఖ్యలో జనం వస్తున్నారనే సంకేతాలను పంపింది. ఐతే.. ఇలా వస్తున్న వారంతా వైసీపీకే ఓటు వేస్తారా? లేక సరదాగా సీఎంని చూద్దామని వస్తున్నారా? అన్నది ఎన్నికల ఫలితాల నాడు తెలుస్తుంది.

ఏపీలో అభివృద్ధి లేదు. రోడ్లు బాలేవు. కొత్త పరిశ్రమలు రావట్లేదు. ఉద్యోగాల కల్పన లేదు. రాజధాని నిర్మాణం లేదు. పోలవరం అటకెక్కింది. విపరీతమైన అప్పులు.. ఇలా ఏపీ ప్రభుత్వ పాలన ఏడ్చినట్లు ఉందని విపక్షాలు వరసపెట్టి ఉతికారేస్తున్నాయి. అయినప్పటికీ సీఎం జగన్ మోహన్ రెడ్డి మాత్రం.. ఏకంగా 175/175 సీట్లూ వైసీపీకే రావాలి అని బలంగా కోరుతున్నారు. వచ్చి తీరాల్సిందే అని డిమాండ్ చేస్తున్నారు కూడా. ఆయన ఎందుకు ఇంతలా కోరుతున్నారు? సాధారణంగా ఏ పార్టీ అయినా అన్ని సీట్లూ తమకే దక్కాలనీ, అసలు ప్రతిపక్షం అన్నదే ఉండకూడదు అని కోరుకోవు. అది ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధం కూడా. కానీ సీఎం జగన్ మాత్రం ఈ సూత్రాన్ని పట్టించుకోకుండా.. తాము సరైన పాలన అందించాం కాబట్టి.. మొత్తం సీట్లు తమకే దక్కాలి అంటు న్నారు. ఆయనలోని ఈ పట్టుదల ప్రతిపక్షాలను ఆశ్చర్యపరుస్తోంది. సీఎం జగన్ తన సిద్ధం సభల్లో వ్యూహాత్మకంగా ప్రసంగాలు చేస్తున్నారు. తాను ఈ ఐదేళ్లలో ఈ అభివృద్ధిని చేశాను అని ఎక్కడా చెప్పట్లేదు. రాజధాని గురించి ప్రస్తావించట్లేదు. రోడ్లు వేశామని కూడా చెప్పట్లేదు. పోలవరం గురించి మాట్లాడట్లేదు. ఆయన చెబుతున్నదల్లా.. నిరు పేదలకు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గురించి మాత్రమే. ఆ పథకాల లబ్ధి పొందిన వారు తమ పార్టీకి ఓటు వెయ్యాలని కోరుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లోని, అన్ని ఇళ్లలోనూ పథకాల ప్రయోజనాలు పొందినవారు ఉన్నారని జగన్ బలంగా నమ్ముతున్నారు. అందువల్లే అన్నిచోట్లా వైసీపీయే గెలవాలని ఆయన కోరుతున్నారు. ఓ అంచనా ప్రకారం.. ప్రభుత్వ పథకాలను పొందుతున్న వారు ఏపీలో 40 శాతం మంది దాకా ఉన్నారు. వీరిలో నిరుపేదలే ఎక్కువ. కొంతమంది మధ్య తరగతి వారు కూడా పథకాల లబ్ధిని పొందుతున్నారు. నెక్ట్స్ టీడీపీ–జనసేన ప్రభుత్వం వస్తే, ఈ పథకాలు మొత్తం రద్దవుతాయనీ, అప్పుడు ప్రజలకు ఆ ప్రభుత్వం చెప్పిన పథకాలు కూడా ఇప్పటిలా లబ్దిదారులకు చేరవు అనీ, పథకాల డబ్బును అక్రమార్కులు కొట్టేస్తారని జగన్ అంటున్నారు. అందువల్ల ఇప్పుడు లబ్ది పొందుతున్నవారు తమ పార్టీకే ఓటు వేస్తారని జగన్ లెక్కలు వేసుకుంటున్నారు. రాజకీయ విశ్లేషకుల ప్రకారం.. ప్రస్తుతం ఏపీలో ధనికులు, మధ్య తరగతి వారు.. వైసీపీకి వ్యతిరేకంగా ఉన్నారు. పేదవారు, మైనార్టీలూ, బీసీల్లో చాలా మంది వైసీపీకి అనుకూలంగా ఉన్నారు. అందువల్ల ఎన్నికల్లో 50–50 పరిస్థితి ఉంది అంటున్నారు. ఐతే.. ధనవంతుల్లో చాలా మంది పోలింగ్ రోజున ఓటు వెయ్యరనీ.. అలాగే నగరాల్లోని వారు కూడా ఓట్లు సరిగా వెయ్యరనీ.. ఈ కారణంగా టీడీపీ–జనసేనకు కొంత సమస్య రావచ్చని అంటున్నారు. వైసీపీ నుంచి లబ్ది పొందుతున్న వారు.. నెక్ట్ వైసీపీ గెలవకపోతే, తమకు లబ్ది రాదు అని భావిస్తే మాత్రం.. భారీ ఎత్తున వైసీపీకి ఓటు వేసే అవకాశాలు ఉంటాయని విశ్లేషిస్తున్నారు. జగన్ చాలా నియోజకవర్గాల్లో ఇంఛార్జులను మార్చేస్తున్నారు. కొన్ని నియోజకవర్గాల్లో అక్కడి వారిని ఇక్కడికీ, ఇక్కడి వారిని అక్కడికీ మార్చుతున్నారు. ఇలా మార్చేస్తే ప్రజలు ఓట్లు వేసేస్తారా అనేది ప్రతిపక్షాల ప్రశ్న. ఐతే.. జగన్ ఆలోచన మరోలా ఉంది. అభ్యర్థులు ఎవరు అనే దాని కంటే.. తనను చూసే ఓటు వేస్తారని జగన్ బలంగా నమ్ముతున్నారు. అందుకే.. సిద్ధం సభల్లో కూడా తాను మాత్రమే సర్వం అనే సిగ్నల్ ఇస్తున్నారు. తనపై నమ్మకం ఉంచమంటున్నారు. తాను చేసిన, అమలు చేసిన పథకాలను చూసి ఓటు వెయ్యమంటున్నారు. తద్వారా ఈ ఎన్నికలు జగన్ సెంట్రిక్‌గా జరిగేలా చెయ్యాలనుకుంటున్నారు. ప్రజలు కూడా ఇదే ఆలోచిస్తే, 175/175 ఎందుకు రావన్నది ఆయన ప్రశ్నగా కనిపిస్తోంది. మొత్తంగా ప్రజలు ఏం ఆలోచిస్తున్నారు, వారు ఎవర్ని గెలిపించాలనుకుంటున్నారు అనేది మనం ఓ నిర్ణయానికి వచ్చేయడం సరికాదు కాబట్టి.. ఈ సమాధానాన్ని ఫలితాలకే వదిలేద్దాం. మరోవైపు సర్వేల్లో నెగిటివ్ వచ్చిందంటూ ఎమ్మెల్యేలు, ఎంపీల సీట్లు గల్లంతు చేస్తున్నారు. టికెట్ దక్కని సిట్టింగులు పార్టీని వదిలేస్తున్నా పట్టించుకోకుండా.. ఆయ సెగ్మెంట్లకు కొత్త ఇన్చార్జిలను ప్రకటిస్తున్నారు. ఆ క్రమంలో టీడీపీకి కంచుకోట లాంటి సీట్లు, ఆ పార్టీ ముఖ్యనేతలు పోటీ చేసే నియోజకవర్గాలపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తున్నారు.

ప్రధాన ప్రతిపక్షం తెలుగుదేశానికి ఒక్కటంటే ఒక్కసీటు రాకుండా చేసి ఆ పార్టీని భూస్థాపితం చేయాలని కంకణం కట్టుకున్నారు. అందులో భాగంగా తెలుగుదేశం కంచుకోట లాంటి సీట్లు, ముఖ్య నేతలు బరిలో దిగే నియోజకవర్గాలపై ప్రత్యేక దృష్టి సారించారు. వైసీపీలోని కీలక నేతలకు అక్కడి బాధ్యతలు అప్పగించి నిరంతరం సమీక్షిస్తున్నారు. ఈ సీట్లలో పాగా వేసేందుకు సామ, దాన, దండోపాయలన్నీ వినియోగించడానికి రెడీ అవుతున్నారు

మిగిలిన నియోజకవర్గాల సంగతి ఎలా ఉన్నా... ముఖ్యంగా మూడు సీట్లపై సీఎం జగన్ ఎక్కువ ఫోకస్ పెట్టినట్టు ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ అక్కడ తెలుగుదేశం విజయాన్ని అడ్డుకోవాలని తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. తెలుగుదేశం అధినేత చంద్రబాబు పోటీ చేసే కుప్పంతోపాటు ఆయన కుమారుడు లోకేశ్ బరిలో ఉండే మంగళగిరి, బావమరిది బాలకృష్ణ నియోజకవర్గం హిందూపురం, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెంనాయుడు సెగ్మెంట్ టెక్కలిపై స్పెషల్ ఫోకస్ పెట్టారంటున్నారు.

అందుకే ఆ నాలుగు నియోజకవర్గాల బాధ్యతలను వైసీపీలోని ఇద్దరి కీలక నేతలకు అప్పగించారు. ఈ మూడు నియోజకవర్గాల బాధ్యతలను పార్టీలోని ఇద్దరి కీలక నేతలకు అప్పగించారు. ముఖ్యంగా చంద్రబాబు పోటీ చేయనున్న కుప్పానికి ఆయన చిరకాల రాజకీయ ప్రత్యర్థి అయిన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కి బాధ్యతలు అప్పగించారు. వైకాపా అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి సొంత నియోజకవర్గం కన్నా కుప్పంపైనే పెద్దిరెడ్డి ఎక్కువ దృష్టి సారించారు. అటు టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్న పోటీకి నిలచేటెక్కలి సెగ్మెంట్లపై కూడా స్పెషల్ ఫోకస్ పెడుతున్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం నేతలను కనీసం నామినేషన్లు వేయనీయకుండా అడ్డుకున్నారు. వరుసగా ఏడుసార్లు కుప్పం నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందిన చంద్రబాబు నియోజకవర్గంలో మున్సిపాలిటీలు సహా పంచాయతీలు, జెడ్పీటీసీలను వైసీపీ పెద్దసంఖ్యలో కైవసం చేసుకుంది. చంద్రబాబును ఆయన సొంత నియోజకవర్గంలోనే అడుగు పెట్టనివ్వకుండా అడ్డుకునే ప్రయత్నం చేశారంటే.. వైసీపీ ఈసీటుపై ఎంత ముందస్తుగా దృష్టిసారించిందో అర్థం చేసుకోవచ్చు.. దాంతో ఎప్పుడూ లేనంతంగా చంద్రబాబు సైతం పదేపదే కుప్పంలో పర్యటించి శ్రేణులకు భరోసా ఇవ్వాల్సి వస్తోంది.

అలాగే తెలుగుదేశం జాతీయ కార్యదర్శి నారా లోకేశ్ పోటీ చేయనున్న మంగళగిరిలో మరోసారి పాగా వేయాలని సీఎం జగన్ పట్టుదలతో కనిపిస్తున్నారు. ఈ నియోజకవర్గంలో గెలుపోటములను డిసైడ్ చేసే చేనేత కార్మికులను ప్రసన్నం చేసుకునేందుకు ఏడాది ముందు నుంచే ప్రయత్నాలు ప్రారంభించారు. ఆ సామాజికవర్గంలో ఉన్న కీలక నేత గంజి చిరంజీవిని తెలుగుదేశం పార్టీ నుంచి వైసీపీలో చేర్చుకున్నారు. అక్కడ సిట్టింగ్ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డిని కాదని గంజి చిరంజీవికి నియోజకవర్గ బాధ్యతలు అప్పగించారు. పార్టీలో నెంబర్ 2గా ఉన్న విజయసాయిరెడ్డికి మంగళగిరిలో గెలుపు బాధ్యతలు అప్పగించారు. లోకేశ్ రాష్ట్రవ్యాప్తంగా పర్యటించాల్సి ఉండటంతో వైసీపీ లీడర్లు అక్కడ పనులు మెల్లగా చక్కబెడుతున్నారని తెలిసింది. ఈ విషయాన్ని గ్రహించిన లోకేశ్ తక్షమే అప్రమత్తయ్యారు. నియోజకవర్గ వ్యాప్తంగా విస్తృతంగా పర్యటిస్తున్నారు.

అనంతపురం జిల్లాలో తెలుగుదేశం కంచుకోట హిందూపురం బద్దలు కొట్టే బాధ్యతలు కూడా పెద్దిరెడ్డికే అప్పగించారంట.. అందుకే పెద్దిరెడ్డి బెంగళూరు నుంచి దీపికారెడ్డిని హిందూపురం ఇన్‌చార్జ్‌గా తీసుకొచ్చారు. ఆమె గెలుపు బాధ్యతలను భుజానికెత్తుకున్న ఆ జిల్లా ఇన్‌చార్జ్ మంత్రిరేయింబవళ్లు అక్కడే మకాం వేస్తున్నారు. హిందూపురం నియోజకవర్గ వ్యాప్తంగా వాల్మీకి, బోయ సామాజిక వర్గానికి చెందిన ఓటర్లు అధిక సంఖ్యలో ఉన్నారు. దీంతో ఆ సామాజిక వర్గానికి చెందిన బళ్లారి మాజీ ఎంపీ శాంతమ్మను ఇక్కడకు తీసుకొచ్చారు. నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటిస్తూ అసమ్మతివర్గాన్ని ఏకతాటిపైకి తెచ్చే ప్రయత్నాలు చేస్తున్నారు.

నందమూరి కుటుంబానికి అనుకూలంగా ఉన్న ఈ నియోజకవర్గంలో ఈసారి మహిళా కార్డు ప్రయోగించి.. ఓట్లు కొల్లగొట్టడానికి పెద్దిరెడ్డి పావులు కదుపుతున్నారు. ఇప్పటికే నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న అన్ని మండలాల్లో మంత్రి పెద్దిరెడ్డి స్వయంగా పర్యటించారు. పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటూ వచ్చిన వైసీపీ సీనియర్ నేత నవీన్ నిశ్చల్‌ను కార్యక్రమాల్లో పాలుపంచుకునే విధంగా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కృషి చేశారు. తెలుగుదేశంలోని అసమ్మతి వర్గాన్ని సైతం ఆయన చేరదీస్తున్నట్లు తెలిసింది. మరి వైసీపీ ప్రయత్నాలు ఎంతవరకు వర్కౌట్ అవుతయ్యో చూడాలి.

# కళాకారులారా! ప్రజాస్వామిక వాదులారా! పారాహుషార్!!!

- అవార్డుల పేర్లు మార్చినా ఒనగురేది శూన్యం
- ప్రజల ఆకాంక్షల నుంచి దృష్టిని మరల్చే ప్రయత్నం
- ప్రజా యుద్ధ నౌక గా కీర్తింపబడే గద్దర్ స్థాయి తగ్గేలా సర్కారు నిర్ణయం
- పోరాట వారసత్వాన్ని సొంతం చేసుకునే యత్నమే
- ప్రజాస్వామ్య పునరుద్ధరణ"ఓట్ల గారడీ" లో అంశం

సిహెచ్ రమణాచారి
998986039

రాష్ట్ర ప్రభుత్వం సినీరంగంలో ఇచ్చే "నంది అవార్డు" పేరును "గద్దర్ అవార్డు"గా పేరు మార్చినంత మాత్రాన తెలంగాణ కవులు, కళాకారులు,ప్రజలకు ఒనగూరేది శూన్యం. ప్రజల ఆకాంక్షల అమలుకు క్రుషి చేయకుండా, ద్రుష్టి మర్లించి రాజకీయ లబ్ధి పొందేందుకు చేసే ప్రయత్నమే తప్ప వేరొకటి కాదు. పేరు మార్పుతో అవార్డు ప్రకటన గద్దర్ స్థాయిని తగ్గిస్తుంది. పండిత పామరులను పరవశింపజేసే శక్తిగల, ప్రజా యుద్ధ నౌకగా కీర్తింపబడే గద్దర్ మీద గౌరవం ఉంటే ప్రత్యేకంగా ఒక అవార్డు ఏర్పాటు చేయాలి. దానిని జానపద కవులు– కళాకారులకు ఇచ్చి సత్కరిస్తే గొప్పగా ఉం డేది.అవార్డులు, రివార్డుల కోసం ఏ ప్రజా కళాకారుడు ఏనాడూ గోచి కట్టి, గొంగడేసి, గజ్జెకట్టి ఆడలేదు, పాడలేదు. పీడిత ప్రజల విముక్తి కోసమే గద్దర్ శ్రమించారు. బాధలు పడ్డారు. నిర్భంధాలను, కేసులను ఎదుర్కొన్నారు. జైళ్లకు వెళ్ళారు. కవులు కళాకారులు తెలంగాణ విముక్తి కోసం, వనరులు పరిరక్షణ కోసం, స్వీయ గౌరవం కోసమే పాటుపడ్డారు ,ప్రాణాలు పోగొట్టుకున్నారు. పాలక వర్గాలు ప్రజల ఆకాంక్షలను సొమ్ము చేసుకోవడం ఆనవాయితీగా వస్తున్నదే... ముఖ్యంగా తెలంగాణాలో ఈ వినియోగం పరాకాష్టకు చేరింది. సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన, విలీనం, విద్రోహం అంశాలపై చర్చ జరుగుతోంది. నిజాం వ్యతిరేక సాయుధ పోరాటంతో ఎలాంటి సంబంధంలేని పలు రాజకీయ పార్టీలు పోటీపడి వివిధ పేర్లతో పలు కార్యక్రమాలు నిర్వహించడం చూశాం. పోరాట వారసత్వాన్ని సొంతం చేసుకునే ప్రయత్నాలను గమనించాం. ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ పెట్టిన కొత్తలో "ఇంద్రవెల్లి అమరుల స్థూపం"ను దర్శించి నక్సలైట్లే దేశభక్తులన్నాడు. ఆతర్వాత తీవ్ర నిర్భంధం పెంచి బూటకపు ఎన్ కౌంటర్లు చేయించాడు. మామను దింపి గద్దెనెక్కిన చంద్రబాబు ఆంధ్రప్రదేశ్ అంతటా రక్తపుటేరులు పారించాడు. అసెంబ్లీలో "తెలంగాణ" అనే పదం వాడొద్దనీ, వెనుకబడిన ప్రాంతం అనాలని "హుకుం జారీ" చేశాడు. గద్దర్ పై కాల్పులు జరిపింది.., బెల్లి లలితను హత్య చేయించింది.., పౌరహక్కుల నేతలను పొట్టన పెట్టుకున్నది చంద్రబాబు ప్రభుత్వమే. "ఆటా–పాటా– మాట బంద్" చేసి అప్రకటిత ఎమర్జెన్సీ అమలు చేసింది, ప్రపంచ బ్యాంకు సి.ఇ.ఓ. గా కీర్తింపబడింది చంద్రబాబే కదా! ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన క్రమంలో పౌరహక్కుల సంఘం సభలకు అతిథిగా హాజరైన కె.సి.ఆర్. అవసరమైతే పౌర




హక్కుల సంఘానికి అధ్యక్షుడు అవడానికే తాను ఇష్టపడతానని గాంభీర్యం ప్రదర్శించాడు. రాష్ట్ర ముఖ్యమంత్రి అయిన తర్వాత కేసీఆర్. పౌర ప్రజాస్వామిక వాదులపై అక్రమ కేసులు, శ్రుతి–సాగర్ వంటి ఎన్ కౌంటర్లు పరిపాటిగా మారాయి.

పాలకులు ఇప్పుడు కొత్త వేషాలలో వస్తున్నారు.తెలంగాణా ప్రజల త్యాగాలను సొంతం చేసుకునేందుకు ఉవ్విళ్లూరుతున్నారు. విప్లవాన్ని, ప్రజాస్వామిక తెలంగాణను కలలుగని, అక్రమ కేసులు ఎదు–ర్కోలేక రాజీమార్గం పట్టిన వాడు గద్దర్. ప్రధానంగా తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ సాగించిన దుర్మార్గ పాలనా చరిత్రను అనేక వేదికలపై విడమరిచి వివరించాడు, తూర్పారబట్టాడు .పౌర ప్రజాస్వామిక హక్కుల కోసం రాజకీయ పార్టీల వెంట నడిచాడు. రాష్ట్రంలో నిరంకుశ పాలన పోవాలని మాత్రమే, ప్రతిపక్ష కాంగ్రెస్ కు మద్దతు పలికాడు. ఈ బలహీనతను ఆసరాగా చేసుకుని, పౌర ప్రజాస్వామిక వాదులు మద్దతుతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగలిగింది. ప్రజాస్వామ్య పునరుద్ధరణ"ఓట్ల గారడీ"లో అంశం మాత్రమే. ఉద్యమ కారులపై బనాయించిన కేసులు ఎత్తివేయలేదు. ఎన్ కౌంటర్లు ఉండవని ప్రకటించలేదు. ప్రభుత్వ భూములలో వేసుకున్న పేదల గుడిసెల పైకి బుల్డోజర్లు పంపి కూల్చివేయడం కొనసాగుతోంది. పెద్దలు చేసిన అక్రమ నిర్మాణాల జోలికి పోయే నాధుడే లేదు. పారిశ్రామిక కాలుష్యం నివారించడానికి "ఫార్మాసిటీ రద్దు చేస్తామని చెప్పి, ఫార్మా విలేజ్ "నిర్మాణం చేస్తామని ప్రకటించడం ఎవరి కోసం ? తెలుగుదేశం పాలనలో, తర్వాత మూతపడిన ప్రభుత్వ రంగ పరిశ్రమలు తెరిపించే ప్రయత్నాలు కానరావడం లేదు. కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ ఊసులేదు. రాజకీయ రాబందుల, కబంద హస్తాల నుండి ఆక్రమణలకు గురైన ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకోగలరా?ఇలాంటి ఎన్నో సమస్యలు ప్రభుత్వానికి సవాలుగా ఉన్నాయి. తెల్లాపూర్ లో గద్దర్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తే నిన్నటి వరకు అడ్డుకున్నారు. తెల్లాపూర్ ప్రజలు ధర్నాలు, నిరసన దీక్షలు, నిరసన ర్యాలీలు చేసిన తర్వాత ప్రభుత్వం స్థలం కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.వివాద పరిష్కారానికి, విగ్రహం ఏర్పాటు ఆటంకాలను తొలగించాలని కోరేందుకు సి.ఎం. ను కలిసేందుకు చెన్నారెడ్డి, జె.బి.రాజు లతో కలిసివెళితే తమను ఆహకలవకుండానే వెళ్ళిపోయాడని సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి స్వయంగా ప్రొఫెసర్ కేశవరావు జాదవ్ సంస్మరణ సభలో వక్కాణించారు. ఆ తర్వాత గద్దర్ జయంతిని ప్రభుత్వమే నిర్వహించడం జరుగుతుందని ప్రకటించారు .ఇప్పుడు మరో ముందడుగు వేసి సినీ పరిశ్రమలో (నిజానికి ఇది పరిశ్రమ కాదు) నటులకు ఇచ్చే నంది అవార్డుల పేరును గద్దర్ అవార్డుగా మార్పు చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ పరిణామాలను ప్రజలు అంత తేలికగా మరచిపోతారా?ఎన్నికల సమయంలో ఇలాంటి "గారడీ, గజకర–గోకర్ణ టక్కుటమార విద్యలు" ప్రదర్శించడం రాజకీయ పార్టీలకు ఆనవాయితీగా మారింది. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి, భాగస్వామ్యం లేనివారు అధికార పదవులను దక్కించుకోవడానికి, నిలబెట్టుకోవడానికి ఆడే "పాచికల ఆటలాంటి"వని ప్రజలు గుర్తెరగాలి. ప్రధానంగా తెలంగాణ ప్రజల "భావోద్వేగాలతో ఆటలాడుతూ" అధికార అందలాలు దక్కించుకోవడం పరిపాటిగా మారింది. ప్రజల మౌలిక సమస్యల పరిష్కారానికి చొరవ చూపకుండా, తాత్సారం చేసేందుకు, ప్రజలను ఏమార్చి విప్లవాభిమానులను ఓట్లుగా మలుచుకునేందుకు వేసిన ఎత్తుగడే "గద్దర్ అవార్డు" ప్రకటన. "ప్రజాస్వామిక తెలంగాణ సాధనతోనే తెలంగాణ ప్రజల సమస్యలన్నింటికీ పరిష్కారం ఉందని" నినదించిన, పోరాడిన, ఉద్యమకారులు,ప్రజలు ఎవరూ అంత తేలికగా "పాలకుల మాయాజాలానికి" మోసపోరు. ఆరు దశాబ్దాల సుదీర్ఘ ఉద్యమంలో రాజకీయ లబ్ధి కోసం పార్టీలు పెట్టె ప్రలోభాలు ఎన్నింటినో చూసిన ప్రజలు , ప్రజాస్వామిక వాదులు జాగురూకులై గమనిస్తారని మర్చిపోవద్దు సుమా! కవులు, కళాకారులారా.., తస్మాత్ జాగ్రత్త!

# లాల్ కృష్ణ అద్వాణీ కి భారతరత్న పురస్కారం సముచితమే

ఎట్టకేలకు రాజకీయ కురువృద్ధుడు, బీజేపీ పార్టీ అగ్రనేత లాల్ కృష్ణ అద్వాణీ ( 96) కి కేంద్ర ప్రభుత్వం దేశ అత్యున్నత పౌర పురస్కాం మైన భారతరత్న ను ప్రకటించడం ఎంతైనా అభినందనీయమైన విషయం. అదేవిధంగా 14 ఏళ్ల వయ–స్సులో కార్యకర్తగా ఆర్ఎస్ఎస్ లో చేరిన రోజు నుంచి భరతమాతకు నిస్వార్థంగా సేవ చేయడమే లక్ష్యంగా ఒక అలుపెరుగని పోరు సల్పిన మహా నాయకుడు, అంచెలంచెల దేశభక్తి భావం మెండుగా గల విశిష్ట రాజకీయ నాయకుడు,ఉక్కు సంకల్పం లో ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ వంటి దృఢ దీక్షపరుడు, తాను నమ్ముకున్న ఆశయాలు, సిద్ధాంతాల మాత్రం రాజీ పడని ఓ అరుదైన రాజకీయ నేత, సుదీర్ఘ కాలంగా బీజేపీ పార్టీలో అత్యంత సీనియర్ నేతగా చెలామణి అవుతున్న అవుతున్న దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన పురస్కారంగా పరిగణింపబడే భారతరత్న వంటి మహోన్నతమైన, అన్ని అవార్డులలోకెల్లా కలికితు రాయి వంటి గొప్ప అవార్డు లాల్ కృష్ణ అద్వాణీ గారికి వరించడం అనేది ముమ్మాటికీ సముచితమే, న్యాయమైన చర్యే. పైగా ఇది యావత్ భారతదేశ ప్రజానీకం గర్వపడే ప్రత్యేక సందర్భం కూడా ఇదే అనడంలో ఎలాంటి సందేహానికి తావులేదు. రాజకీయ ఉద్దండుడు, తన సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఏనాడ అవినీతి మకిలిని అంటించు కొని ఓ నిజమైన, నిఖార్సైన ప్రజాస్వామ్యవాది,ఒక గొప్ప మానవతా వాది, రోజు రోజుకు తన ప్రభ ను కోల్పోతున్న హిందూ బంధువులను ఏకతాటి పై తీసుకువచ్చి వారందరికీ కూడా పూర్వ వైభవం తీసుకురావడం అనేది నిజంగా నభూతో న భవిష్యత్ అని నిస్సందేహంగా చెప్పవచ్చు. ఏమైన ఈ శుభ సమయాన ప్రజాస్వామ్యనికే జాతీయవాద విలువలను కూర్చిన గొప్ప నాయకుడు లాల్ కృష్ణ అద్వాణీ గారు తనకు వరించిన ఈ భారతరత్న వంటి విశిష్ట పురస్కారం గురించి ప్రస్తావిస్తూ ఇది నాకెంతో ఆనందాన్ని కలిగించే విషయమని, ఇందుకు కారణమైన మన ప్రదాని నరేంద్ర మోదీజీ గారికి, మన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గారికి, కృతజ్ఞతలు అని తెలియజేయడం లాల్ కృష్ణ అద్వాణీ గారి సంస్కారానికి, చేసిన మేలు మరచిపోలేని ఆయన మహోన్నత వ్యక్తిత్వానికి ఓ ప్రబల నిదర్శనం

– బుగ్గన మధుసూదనరెడ్డి,
9000369660

బిజినెస్

## ఏథర్ ఫ్యామిలీ స్కూటర్ రిజ్టా

దేశంలోని ప్రముఖ ఎలక్ట్రిక్ స్కూటర్ తయారీదారులలో ఏథర్ ఎనర్జీ, గత కొన్ని వారాలుగా దాని రాబోయే ఫ్యామిలీ స్కూటర్ రిజ్టా గురించి అందరినీ ఊరిస్తోంది. ఇటీవలి సోషల్ మీడియా పోస్ట్లో, తరుణ్ మెహతా, రిజ్టా సీటును ఈ సెగ్మెంట్ లోని రెండు ప్రముఖ స్కూటర్లతో పోల్చిన రెండు చిత్రాలను పంచుకున్నారు. వాటిని పోల్చి చూసినప్పుడు రిజ్టా సీటు, చాలా పెద్దదిగా ఉంది, ఇది ఫ్యామిలీ స్కూటర్ సెగ్మెంట్లో రిజ్టా అతిపెద్ద సీటును కలిగి ఉంటుందని సూచిస్తోంది.సోషల్ మీడియాలో చాలా మంది దృష్టిని ఆకర్షించిన తన ఇటీవలి ట్వీట్లలో, అథర్ సీఈఓ తరుణ్ మెహతా, రిజ్టా సీటు పరిమాణం యొక్క ఈ ఆసక్తికరమైన పోలికను పంచుకున్నారు. తరుణ్ ఇలా ట్వీట్ చేశారు, ఏథర్ ఎనర్జీ ని ఇష్టపడే వారు చాలా మంది ఉన్నారు, కానీ మా నుండి పెద్ద స్కూటర్ను కోరుకున్నారు. కాబట్టి మేము మా ఫ్యామిలీ స్కూటర్ని డిజైన్ చేస్తున్నప్పుడు, మేము ఈ అంశంపై దృష్టి సారించాము. నేను పెద్దది అంటే ఏమిటో మీ అందరికీ స్నీక్ పీక్ ఇవ్వాలనుకుంటున్నాను. మార్కెట్లో ఇదే అతిపెద్ద సీటు!



మా కమ్యూనిటీ డే 2024 రియల్ త్వరలో ప్రారంభించబడుతోంది! . తరుణ్, తమ పోటీ బ్రాండ్ల గురించి ప్రస్తావించనప్పటికీ, రెండు సీట్లు ఓలా ఎస్1 శ్రేణి మరియు హోండా యాక్టివా, వాటి విభాగాలను ఆధిపత్యం చేస్తున్నాయని కనుగొనబడింది. రిజ్టా యొక్క సీటు చాలా పెద్దదిగా మరియు మరింత విశాలమైనదిగా కనిపించింది, రిజ్టా బాగా ఎక్కువ స్థలాన్ని అందిస్తుంది మరియు రైడర్ మరియు పిలియన్ ఇద్దరికీ సౌకర్యవంతమైన రైడింగ్ అనుభవాన్ని అందిస్తుంది.

## నష్టాల్లో దేశీయ స్టాక్ మార్కెట్లు

### సెన్సెక్స్ 354 పాయింట్లు, నిఫ్టీ 82 పాయింట్లు చొప్పున నష్టం



ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాల్లో ముగిశాయి. ఉదయం లాభాల్లో ప్రారంభమైన సూచీలు.. ఆఖర్లో అమ్మకాల ఒత్తిడితో ఆరంభ లాభాలను కోల్పోయాయి. రిలయన్స్, ఎయిర్టెల్ షేర్లలో అమ్మకాల ఒత్తిడి సూచీలను వెనక్కి లాగాయి. సెన్సెక్స్ 350కి పైగా పాయింట్లు కోల్పోగా.. నిఫ్టీ 21,800 స్థాయిని కోల్పోయింది.

ఉదయం 72,269.12 (క్రితం ముగింపు 72,085.63) వద్ద లాభాల్లో ప్రారంభమైన సెన్సెక్స్.. రోజంతా ఒడుదొడుకులు ఎదుర్కొంది. ఇంట్రాడేలో 71,602.14 – 72,385.93 పాయింట్ల మధ్య కదలాడింది. చివరికి 354.21 పాయింట్ల నష్టంతో 71,731.42 వద్ద ముగిసింది. నిఫ్టీ 82.10 పాయింట్ల లాభంతో 21,771.70 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 83.06గా ఉంది.సెన్సెక్స్లో బజాజ్ ఫైనాన్స్, భారతీ ఎయిర్టెల్, బజాజ్ ఫిన్సర్వ్, మారుతీ సుజుకీ, హెచ్సీఎల్ టెక్నాలజీ షేర్లు నష్టాల్లో ముగిశాయి. టాటా మోటార్స్, సన్ఫార్మా, మహీంద్రా అండ్ మహీంద్రా, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, టాటా స్టీల్ షేర్లు లాభాల్లో ముగిశాయి. ఆసియా మార్కెట్లు చాలావరకు నష్టాల్లోనే ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 77.09 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. ఔన్సు బంగారం ధర 209 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

**ఎల్ఐసీ తొలిసారి :** ప్రభుత్వరంగ జీవిత బీమా సంస్థ ఎల్ఐసీ కొత్త మైలురాయిని చేరుకుంది. పబ్లిక్ ఇష్యూ తర్వాత కంపెనీ షేరు తొలిసారి రూ.1000 మార్కును అందుకుంది. ఓ దశలో 8.8 శాతం లాభంతో రూ.1,028 కొత్త గరిష్ఠాన్ని అందుకుంది. చివరికి ఎన్ఎస్ఈలో 5.32 శాతం లాభంతో రూ.995.75 వద్ద ముగిసింది. లిస్టింగ్కు వచ్చిన తర్వాత తొలిసారి ఎల్ఐసీ.. జనవరి 23న ఐపీఓ ధరను దాటింది. మరోవైపు పేటీఎం షేర్లలో అమ్మకాల ఒత్తిడి కొనసాగింది. కంపెనీ షేరు విలువ 10 శాతం మేర కోల్పోయి రూ.438.50 వద్ద ముగిసింది.

## హెచ్డిఎఫ్సి స్కైకి లక్ష వినియోగదారులు

ముంబై: ప్రముఖ పెట్టుబడుల సర్వీస్ ప్రొవైడర్ హెచ్డిఎఫ్సి సెక్యూరిటీస్ ఫ్లాట్ ప్రైసింగ్ ఈక్విటీ బ్రోకింగ్ యాప్ జనవరి 2024లో 1 లక్షకు పైగా వినియోగ దారులని చేర్చుకుంటున్నట్లు ప్రకటించి ంది. సెప్టెంబర్ 2023లో ప్రారంభించ బడిన ఫ్లాట్ ప్రైస్ బ్రోకింగ్ యాప్ ప్రస్తుతం దాని ప్లాట్ఫారమ్లో మొత్తం 3 లక్షల మంది వినియోగదారులని కలిగి ఉంది. హెచ్డిఎఫ్సి స్కై ఈక్విటీ, ఎంఎఫ్ గ్లోబల్ ఇన్వెస్టింగ్ మరియు మరిన్ని వాటికి ఇది ఒక పెట్టుబడి అవసరాలకి ఒక–స్టాప్–షాప్ ప్లాట్ఫాం. గత 4 సంవత్సరాలుగా భారత మార్కెట్లు రెం డు అంకెల లాభాన్ని పొందాయి అని సూచించాయి. చాలా ఆస్తి తరగతులు ఈక్విటీల వంటి వాటిని అందించడంలో గొప్పగా చెప్పుకోలేవు. మధ్యంతర బడ్జెట్ నామమాత్రపు జిడిపి వృద్ధి రేటును 10.5% మరియు సంవత్స రానికి 25కి 5.1% ఆర్థిక లోటుగా నిర్ణయించింది. ఇది విస్తృత వృద్ధి వృద్ధికి మంచి సూచన. రిటైల్, హెచ్ఎన్ఐలు లేదా ఎఫ్ఐలు కావచ్చు

## తాజ్ జివికే మూడవ త్రైమాసిక ఫలితాలు

హైదరాబాద్, తాజ్ జివికే హోటల్స్ అండ్ రిసార్ట్స్ లిమిటెడ్ డిసెంబర్ 31, 2023తో ముగిసిన మూడవ త్రైమాసిక ఫలితాలను నివేదించింది. తాజ్ జివికేహోటల్స్ రిసార్ట్స్ లిమిటెడ్ ఛైర్మన్ డా. జివికె రెడ్డి మాట్లాడుతూ, స్థిరమైన డిమాండ్తో నడిచే ఆల్–టైమ్ హై క్యూ3 పనితీరును కంపెనీ నివేదించింది. మేము నిర్వహించే మార్కెట్లలో నాయకత్వాన్ని కొనసాగిం చాలనే మా వ్యూహానికి అనుగుణంగా, ఈ ఆర్థిక సంవత్సరంలో తాజ్ డెక్కన్లో అతిథి గదులు మరియు రోజంతా డైనర్ యొక్క విస్తృతమైన పునర్నిర్మాణం ఇప్పుడు పూర్తయింది. గ్రీన్వుడ్స్ ప్యాలెస్లు రిసార్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ తాజ్ శాంటాక్రూజ్ను నిర్వహిస్తున్నజవి కంపెనీ, 23–24 ఆర్థిక వత్సరం తృతీత ఏడాదిలో రూ 30.21 కోట్ల 160 కోట్ల ఆదాయాన్ని నివేదించింది.

## టయోటా హ్యాకథాన్ రోడ్ సేఫ్టీ సెన్స్



బెంగుళూరు : రహదారి భద్రతను పటిష్టం చేస్తూ, 'రోడ్ సేఫ్టీ మాసం (18 జనవరి – 17 ఫిబ్రవరి 2024), టయోటా కిర్లోస్కర్ మోటార్ ఈరఃదా ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో నిర్వహించిన 24 గంటల టయోటా హ్యాకథాన్ విజయవంతమైన ముగింపుని ప్రకటించింది. మరియు నిర్వహణ, బెంగళూరు. 24 గంటల–హ్యాకథాన్ వేదిక కార్యక్రమం ముఖ్యఅతిథులు – బాలకృష్ణ, ఎమ్మెల్యే మగాడి ఛైర్మన్ కర్ణాటక రోడ్ డెవలప్మెంట్ లిమిటెడ్, కర్ణాటక ప్రభుత్వం, శరత్ బచే గౌడ, ఛైర్మన్ కర్ణాటక స్టేట్ ఎలక్ట్రానిక్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ కర్ణాటక ప్రభుత్వం, గౌరవ అతిథి వురుషోత్తం, రవాణా మరియు డైరెక్టర్ – రోడ్ సేఫ్టీ సెల్, రవాణా శాఖ, కర్ణాటక ప్రభుత్వం, ప్రత్యేక ఆహ్వానితుడు – బ్రిజేష్ అగర్వాల్, వైస్ ప్రెసిడెంట్– కన్సెరో గ్లోబల్ అసిస్టెంట్ చీఫ్ ట్రాఫిక్ వార్డెన్తో పాటు టయోటా కిర్లోస్కర్ మోటార్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ – సుదీప్ ., దాల్వి, చీఫ్ కమ్యూనికేషన్ ఆఫీసర్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ మరియు డైరెక్టర్, మరియు ఇతర ముఖ్య ప్రముఖులు పాల్గొన్నారు.

## రూపకర్తలు, ఆవిష్కర్తల డెఫ్ సాట్ 2024

ప్రపంచం సాంకేతికత, భద్రత మరియు భౌగోళిక రాజకీయాల యొక్క డైనమిక్ ఖండనను గమనిస్తున్నందున, రక్షణ మరియు అంతరిక్షంలో కీలకమైన భారతదేశం, ఎస్ఐఏ–ఇండియా నిర్వహించే డెఫ్ సాట్ 2024 రెండవ ఎడిషన్కు సిద్ధమవుతోంది. ఆధునిక మరియు భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న రంగం కోసం రోడ్మ్యాప్ను రూపొందించడానికి అంకితం చేయబడిన ఈ సమావేశం, భారతదేశ ఆకాంక్షలు మరియు ప్రయోజనాలను కాపాడుతూ ప్రధానమంత్రి మరియు రక్షణ మంత్రిత్వ శాఖ నిర్దేశించిన దూరదృష్టి లక్ష్యాలకు అనుగుణంగా ఉంటుంది. న్యూఢిల్లీలోని మానేక్షా సెంటర్లో ఫిబ్రవరి 7 నుండి 9వ తేదీ వరకు 2024 ఫిబ్రవరి 2024 వరకు జరగనుంది, డెఫ్ సాట్ 2024 దాదాపు 500 మంది దూరదృష్టి గలవారు, ఆలోచనా నాయకులు మరియు వాటాదారులను సమావేశపరుస్తుంది, ఇది ప్రభుత్వ సంస్థలు, సాయుధ దళాలు, విధాన రూపకర్తలు, అంతరిక్ష పరిశ్రమ నాయకులు, ఆవిష్కర్తలు మరియు దౌత్యవేత్తలు. నుండి అసమానమైన నైపుణ్యాన్ని పెంపొందిస్తుంది. ఈవెంట్ లో హెచ్.ఇ. లెఫ్టినెంట్ జనరల్ గుర్మీత్ సింగ్, ఉత్తరాఖండ్ గవర్నర్; జనరల్ అనిల్ చౌహాన్, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్;




డాక్టర్ సమీర్ కామత్, డిఆర్డిఓ ఛైర్మన్; డాక్టర్ అజయ్ కుమార్, రక్షణ మంత్రిత్వ శాఖ మాజీ కార్యదర్శి, పద్మశ్రీ డాక్టర్ శైలేష్ నాయక్, ఎన్ఐఏఎస్ డైరెక్టర్; లెఫ్టినెంట్ జనరల్ వి ఖండారే, ఎంఓడి ప్రిన్సిపల్ అడ్వైజర్,

## ఎంజి మోటార్ ఇండియా వందేళ్ల వేడుకల ఆఫర్

ఎంజి మోటార్ ఇండియా తన శతాబ్ది సంవత్సరాన్ని జరుపుకుంది, కార్ల కొనుగోలుదారులను ఆహ్లాద ఎరుస్తుంది మరియు దాని 2024 శ్రేణి మోడల్లకు ఆశ్చర్యపోయే ధరలను పరిచయం చేసింది . కంపెనీ ఎంజి కామెట్ ఈవి , ఎంజి హెక్టర్ మరియు ఎంజి గ్లోస్టర్ కోసం ఆశ్చర్యపోయే ధరలతో పాటు ఎంజి జెడ్ఎస్ ఈవి కొత్త ట్రిమ్ను పరిచయం చేసింది . ఎలక్ట్రిక్ మొబిలిటీని పెంపొందించడానికి ఒక ముఖ్యమైన అడుగు వేస్తూ, జెడ్వి ఈవి 'ఎగ్జిక్యూటివ్' కంపెనీ యొక్క ఈవి ) పోర్ట్ఫోలియో ను మరింత అందుబాటులోకి తీసుకురావడానికి పరిచయం చేయబడింది . విశాలమైన జెడ్ఎస్ ఈవి ఎగ్జిక్యూటివ్ రూ 18.98 లక్షల ఆశ్చర్యపో యే ధరలో అందుబాటులో ఉంది ఎంజి హెక్టర్ పెట్రోల్ వేరియంట్ ఆశ్చర్యపోయే ధర రూ 14.94 లక్షల వద్ద ప్రారంభమవుతుంది మరియు డీజిల్ వేరియంట్ రూ 17.50 లక్షల నుండి ప్రారంభ మవుతుంది ఎంజిలో, మా కార్యకలాపాలలో కస్టమర్ను కేంద్రంగా ఉంచడానికి మేము కట్టుబడి ఉన్నాము. మా శతాబ్ది ఉత్సవాలకు కొనసాగింపు గా, అందరికీ రివార్డింగ్ యాజమాన్య అనుభవాన్ని అందించడానికి 2024ని ఫాస్ట్ ఫార్వర్డ్ సంవత్స రంగా పరిచయం చేయడానికి మేము సంతోషిస్తున్నాము. పెరిగిన స్థానికీకరణ, దీర్ఘకాలిక



సరుకు రవాణా ఒప్పందాలు, క్రమబద్ధీకరించిన లాజిస్టిక్స్, సరఫరా గొలుసు మెరుగుదల మరియు దీర్ఘకాలిక కీలక వస్తువుల ధరల హేతుబద్ధీకరణ కారణంగా ఇది సాధ్యమైంది, అని ఎంజి మోటార్ ఇండియా డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ గౌరవ్ గుప్తా అన్నారు .

## భామాకలాపం 2 నుంచి స్వప్న సుందరి పాట విడుదల

హైదరాబాద్: వైజాగ్ సి.ఎం.ఆర్ షాపింగ్ మాల్లో ప్రముఖ హీరోయిన్ సీరత్ కపూర్ సందడి చేసింది. భామాకలాపం 2 నుంచి స్వప్న సుందరి.. అనే పాటను ఆమె విడుదల చేశారు. అందరిలో ఆసక్తిని పెంచిన భామాకలాపం 2 సినిమా ఫిబ్రవరి 16న రిలీజ్ అవుతుంది. ఈ సందర్భంగా వైజాగ్ సి.ఎం.ఆర్ షాపింగ్ మాల్లో జరిగిన ఈవెంట్లో సీరత్ కపూర్ పాల్గొని పాటను విడుదల చేయటం అందరి దృష్టిని ఆకర్షించింది. పాట విషయానికి వస్తే సినిమాకు సంబంధించిన విషయాన్ని ఈ పాట ద్వారా వివరించే ప్రయత్నం చేశారు. పొగలు కమ్మినట్లుగా క్లబ్లో ఉండే ప్రత్యేకమైన వాతావరణంలో పాటను చిత్రీకరించారు. సంబంధించిన మరో కోణాన్ని ఆవిష్కరించే ఈ పాట ప్రేక్షకులకు భామాకలాపం 2 చిత్రం ఓ ఆకట్టుకునే సినిమా అనుభవాన్ని అందిస్తుందనే భావనను కలిగించింది.

చీకటిగా ఉంటూ పొగ కమ్మేసినట్లుండే వాతావరణంలో.. క్లబ్లో ప్రత్యేకమైన సెట్టింగులో స్వప్న సుందరి.. పాటను చిత్రీకరించారు. మరీ ముఖ్యంగా సీరత్ కపూర్ డాన్సింగ్ టాలెంట్ ఈ పాట ఆవిష్కరించటమే కాకుండా భామాకలాపం 2 విడుదలకు సంబంధించిన వేదికగా నిలిచింది. క్లబ్లోని చీకటి, ఏదో తెలియని రహస్యం ఉన్న పరిస్థితులు అక్కడున్నాయని చెబుతూ సీరత్ కపూర్ నటనలో కొత్తదనాన్ని పరిచయం చేసింది. దీంతో భామాకలాపం 2 మూవీని చూడటానికి ప్రేక్షకుల్లో మరింత ఆసక్తి పెరిగింది.



గాయి. కామెడీ, సస్పెన్స్ కలయికతో ప్రియమణి, సీరత్ కపూర్ అద్భుతమైన పెర్ఫామెన్స్తో చక్కటి సినిమాటిక్ ఎక్స్పీరియెన్స్ను భామాకలాపం 2తో కచ్చితంగా పొందుతామనే భావన ఆడియెన్స్లో కలిగిందనటంలో సందేహం లేదు. అభిమానులు స్వప్నసుందరి లాంచ్ అనే హ్యాష్ ట్యాగ్ను సోషల్ మీడియాలో షేర్ చేస్తూ పాటపై తమ అభిప్రాయాలను వెలిబుచ్చుతున్నారు. అలాగే భామాకలాపం 2పై కూడా చర్చకు ఇతరులను ఆహ్వానిస్తున్నారు.

## తనిష్క్ 'ది మన్మథుడు ఎడిట్' లైన్

దేశంలోని అత్యంత ఫ్యాషనబుల్ జ్యువెలరీ బ్రాండ్లలో ఒకటైన తనిష్క్ ద్వారా మియా, మీ ప్రియమైన వ్యక్తిని జరుపుకోవడానికి మరియు దాని ప్రత్యేకమైన వాలెంటైన్స్ డే కలెక్షన్ – 'ది క్యుపిడ్ ఎడిట్'ని ప్రారంభించడం ద్వారా మీ లోతైన భావోద్వేగాలను వ్యక్తపరచడానికి మిమ్మల్ని ఆహ్వానిస్తోంది.

తనిష్క్ యొక్క కచేరీలచే మియాకు తాజా జోడింపు, 'ది మన్మథుడు ఎడిట్', ప్రేమ ఈజ్ ఇన్ ది ఎయిర్ అనే సీజన్లోని పదబంధం నుండి ప్రేరణ పొందింది. సేకరణలోని సున్నితమైన ముక్కలు ఆకాశంలో ఎగురుతూ మరియు మేఘాల మధ్య తేలుతున్న తేలికపాటి అనుభూతిని సంగ్రహిస్తాయి, వాటిని ప్రేమ తెచ్చే ఆనందం మరియు బరువులేనితనానికి పరిపూర్ణ స్వరూపులుగా చేస్తాయి. సేకరణ యొక్క ప్రధాన భాగంలో మంత్రముగ్ధులను చేసే రెక్కలుగల హృదయాలు మరియు సున్నితమైన సీతాకోకచిలుకలు ఉన్నాయి, ఇవి ప్రేమ యొక్క మాయాజాలంతో కూడిన అల్లాడు అనుభూతిని సూచిస్తాయి. అద్భుతమైన సేకరణలో మాగ్నెటిక్ పెండెంట్లతో సహా మాడ్యులర్ ముక్కలు కూడా ఉన్నాయి, అవి అప్రయత్నంగా రెండు విభిన్న ఆభరణాలుగా మారుతాయి. సంక్లిష్టమైన డిజైన్లలో అయస్కాంతాలు మరియు లింక్ల ఉపయోగం బహుముఖ ప్రజ్ఞను జోడిస్తుంది, ధరించినవారు వారి ప్రత్యేక శైలిని వ్యక్తీకరించడానికి అనుమతిస్తుంది.

ది మన్మథుడు ఎడిట్లోని కొన్ని భాగాలు ప్రముఖంగా సున్నితమైన రోడోలైట్ రత్నాన్ని కలిగి ఉన్నాయి, ఇది దాని లోతైన ఎరుపు మరియు గులాబీ రంగుకు ప్రసిద్ధి చెందింది, ఇది అభిరుచి మరియు ప్రేమను సూచిస్తుంది.

## కష్టాల మధ్య శ్రమతో జనవరి వేతనాల పేమెంట్

రుణాలు, వాటి వడ్డీ వాయిదాల చెల్లింపులతో ఆర్థిక సమస్యల్లో చిక్కుకున్న ప్రముఖ ఎడ్ టెక్ స్టార్టప్ బైజూస్ తమ ఉద్యోగులకు జనవరి వేతనాలను చెల్లించింది. తాము ఎంతో శ్రమకోర్చి వేతనాలు చెల్లించామని బైజూస్ సీఈఓ బైజూ రవీంద్రన్ స్వయంగా తెలిపారు. కంపెనీ ఇన్వెస్టర్లు సృష్టించిన కృత్రిమ కొర్త ప్లే ఆల్స్యాన్ని పేర్కొన్నారు.సోమవారం కల్లా వేతనాలు అందుతాయని మీకు సమాచారం ఉందని నాకు తెలుసు. మీలో చాలా మంది నా పరిస్థితిని అర్థం చేసుకుని మరికొంత కాలం వెయిట్ చేస్తామని లేఖ రాశారు. కానీ సోమవారం దాక వెయిట్ చేయనక్కరలేదు. కొన్ని నెలలుగా మీ వేతనాలు చెల్లించడానికి నేను పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నా.. చట్టబద్ధ అర్హత పొందిన వేతనం మీకు అందించేందుకు ఈసారి మరింత పోరాడాల్సి వచ్చింది. ప్రతి ఒక్కరూ ఊహించని నిర్ణయాలతో త్యాగాలు చేశారే గానీ.. సంస్థను ఎవరూ వీడలేదు. మనపై మనకు ఉన్న నమ్మకమే దీనికి కారణం. ఆత్మగౌరవం ఉంటే అన్నీ ఉన్నట్లే అని ఉద్యోగులకు రాసిన లేఖలో పేర్కొన్నారు. ప్రతి నెలా సిబ్బంది వేతనాల చెల్లింపునకు బైజూస్ సుమారు రూ.70 కోట్లు




ఖర్చు చేస్తున్నది. ఉద్యోగుల జనవరి వేతనాలను యాజమాన్యం ఆలస్యంగా చెల్లిస్తుందని ఇటీవల మీడియా కథనాలు వచ్చాయి. ఇక రవీంద్రన్ను బైజూస్ సీఈఓగా తొలగించేందుకు ఇన్వెస్టర్లంతా ఏకమయ్యారంటూ వచ్చిన వార్తలపై స్పందించిన యాజమాన్యం.. ఇన్వెస్టర్లకు ఆ హక్కు లేదని స్పష్టం చేసింది.

## బడ్జెట్ 2024 కు రేంటింగ్ బాగా ఇవ్వాలి

నేను మధ్యంతర బడ్జెట్ కు 10/10 రేటింగ్ ఇస్తాను. ఈ బడ్జెట్ వృద్ధి, సంక్షేమం మరియు ఆర్థిక నియంత్రణపై దృష్టి పెడుతుంది అన్నారు ఆశిష్కుమార్ చౌహాన్, ఎండి సీఈఓ , ఎన్ఎస్ఈ అదే సమయంలో విధానాలు మరియు పన్నులపై కొనసాగింపును నిర్ధారిస్తుంది. కఠినమైన మరియు మృదువైన మౌలిక సదుపాయాలపై అధిక వ్యయం చేయడం మరియు తత్ఫలితంగా ఉద్యోగ కల్పనను సులభతరం చేయడం ద్వారా సామర్థ్యాన్ని పెంపొందించడంపై దృష్టి కేంద్రీకరించబడింది. అదే సమయంలో, ఈ బడ్జెట్ పేదలు, రైతులు, మహిళలు మరియు యువతకు తగినంతగా ప్రాధాన్యతని అందిస్తుంది, ఇది మొత్తం ఆర్థిక వృద్ధికి మంచి సూచన, తద్వారా అనిశ్చిత ప్రపంచంలో మనల్ని మంచి స్థితిలో ఉంచుతుంది. 5.8% వద్ద, ఆర్థిక సంవత్సరం 23–24 కోసం సవరించిన ద్రవ్య లోటు బడ్జెట్ అంచనా నుండి 10



మెరుగుదల చూపింది. ఆర్థిక సంవత్సరం24–25కి ఆర్థిక లోటు 5.1%కి తగ్గడంతో,ఆర్థిక సంవత్సరం 25–26 నాటికి అంచనాలను మెరుగుపరచడం మరియు సబ్ –4.5% లక్ష్యానికి కట్టుబడి ఉండటంతో, ఆర్థిక ఏకీకరణ కేంద్రంగా కొనసాగుతోంది.

కాపెక్స్ ఖర్చు 16.9% పెరిగి రికార్డు స్థాయిలో రూ. 11.11 లక్షల కోట్లకు చేరుకుంది, ఇది జిడిపి లో 3.4%ని సూచిస్తుంది–రోడ్లు, రవాణా మరియు రైల్వేలపై బలమైన దృష్టితో 26 సంవత్సరాలలో అత్యధికం. ఇది గత ఐదేళ్ల కాలంలో 27% కార్గ్ ని సూచిస్తుంది. ఖర్చుల నాణ్యత కూడా మెరుగుపడింది, ఇప్పుడు మొత్తం వ్యయంలో 23.3% మూలధన వ్యయం వుంది. 30 సంవత్సరాలలో ఇది అత్యధికం. విద్యుత్, ఆరోగ్యం, గృహనిర్మాణం, వంటగ్యాస్ మరియు ఆర్థిక చేరికలపై కవరేజీతో పేదలు మరియు నిరుపేదలకు సామాజిక భద్రతా ఫ్రేమ్వర్క్ నేడు అమలులో ఉంది. మొత్తంమీద, వృద్ధి, వివేకం మరియు పారదర్శకతపై నిరంతర దృష్టితో మార్కెట్లకు ఇది సానుకూల బడ్జెట్.

## రియల్ ఎస్టేట్ రంగంలో ఏఐ ప్రాపర్టీ లాంచ్ చేసిన ల్యాండీడ్

భారతదేశపు ప్రముఖ ప్రాపర్టీ టెక్ స్టార్టప్ అయినటువంటి ల్యాండీడ్.. ప్రాపర్టీ టెక్నాలజీ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చేందుకు సిద్ధమైంది. అందులో భాగంగా ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ప్రాపర్టీ ఎనలైజర్ ఫీచర్ను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించింది. ప్రస్తుతం బీటా వెర్షన్ లో ఉంది ఈ ఫీచర్. రాబోయే రోజుల్లో ఈ ఏఐ ప్రాపర్టీ ఎనలైజర్ ఫీచర్.. భారతీయ రియల్ ఎస్టేట్ మార్కెట్ను, మరియు ప్రాపర్టీ టైటిల్స్ను సరికొత్తగా వునర్నిర్వచించటానికి సిద్ధం గా ఉందనడంలో ఎలాంటి సందేహం లేదు.ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ప్రాపర్టీ ఎనలైజర్.. ప్రాపర్టీ యొక్క పూర్తి పూర్వాపరాలను మొత్తం అందిస్తుంది. అంటే ప్రాపర్టీ ఉన్న దగ్గరనుంచి.. మొదటి ఓనర్ ఎవరు, రీసెంట్ గా ఎవరు కొనుగోలు చేశారు, మధ్యలో జరిగిన లావాదేవలు అన్నింటికి సమగ్రంగా అందిస్తుం ది. ఇది స్పష్టమైన మరియు సంక్షిప్త శీర్షిక ప్రవాహాన్ని సమర్ధవంతంగా అందిస్తుంది. దీనిద్వారా ఆస్తి గురించి కొనుగోలు దారునికి స్పష్టమైన అవగాహన వస్తుంది. భారతీయ ఆస్తి పత్రాలకు సంబంధించి చట్టబద్ధమైన అంశాలన్నింటిని మేళవించి, దానికి సంబంధించిన వ్యవహారాలను క్షుణ్ణంగా అందించేగా ఈ ఏఐ ప్రాపర్టీ ఎనలైజర్ ప్రాజెక్టుని రూపొందించారు.

ఈ సరికొత్త ప్రాపర్టీ ఎనలైజర్ ఫీచర్ ల్యాండీడ్ ద్వారా మధ్యవర్తులు, భూస్వాములు మరియు భూ యజమానులు ప్రాపర్టీకి సంబంధించిన అన్ని వివరాలను కూలంకుషంగా తెలుసుకునే అవకాశం ఏర్పడుతుంది. అంతేకాకుండా ల్యాండీడ్ ద్వారా వినియోగదారులు కేవలం నిముషాల వ్యవధిలోనే ఈసీ సర్టిఫికెట్లు, 7/12 రికార్డులు, హక్కుల రికార్డులు సహా లాంటి వాటిని ఎలాంటి ఇబ్బందులు లేకుండా పొందవచ్చు. కొత్తగా ప్రవేశపెట్టిన ఈ ఏఐ ఎనలైజర్ ఇప్పుడున్న సౌకర్యాలను మరింత సులభతరం చేస్తుంది. డాక్యుమెంట్ విశ్లేషణను ఆటోమేటిక్ గా చేస్తుంది. అంతేకాకుండా అందులో ఉన్న వివరాలు, తప్పొప్పులు, చేసుకోవాల్సిన మార్పులను కూడా సూచిస్తుంది. ఈ అద్భుతమైన ఫీచర్ వినియోగదారులకు చాలా కష్టమైన ఆస్తి పత్రాలను కూడా సులభంగా పొందేలా చేస్తుంది. అన్నింటికి మించి సమయాన్ని చాలా బాగా ఆదా చేస్తుంది. ఈ సందర్భంగా ల్యాండీడ్ వ్యవస్థాపకులు మరియు సీఈఓ సంజయ్ మండవ మాట్లాడుతూ... భారతదేశపు మొట్టమొదటి ఏఐ ప్రాపర్టీ ఎనలైజర్ ల్యాండీడ్ ను పరిచయం చేయడం పట్ల మాకు చాలా ఆనందంగా ఉంది. ఇది రియల్ ఎస్టేట్ లో సరికొత్త ఆవిష్కరణలకు శ్రీకారం చుడుతుంది. రియల్ ఎస్టేట్ రంగానికి సరికొత్త సాంకేతిక హంగులు అద్దాలనే మా నిబద్ధతకు ఇది నిదర్శనం. దీనిద్వారా వినియోగదారులకు రియల్ ఎస్టేట్ కు సంబంధించిన తాజా సమాచారం అందుతుంది. తద్వారా సరైన సమయంలో సరైన నిర్ణయాలు తీసుకోవడానికి మరియు రియల్ ఎస్టేట్ మార్కెట్ ఎంతో కాన్ఫిడెన్స్ గా అర్థం చేసుకోవడానికి అవకాశం ఏర్పడుతుంది అని అన్నారు ఆయన..


**A.P. CAPITAL REGION DEVELOPMENT AUTHORITY**
Lenin Centre, Governorpet, Vijayawada - 520 002 (A.P.)
NIT No. MAU61-ADMN0IS(APWS)/1/2022-IS/2nd call Dt: 29/01/2024
**GeM TENDER NOTICE (Second call)**
**Name of Work:** Engaging an agency towards maintenance for Happy Nest Website and related services ( **https://happynest.live/** ) for the period of 1 year though Custom bid services in GeM. The bid can be downloaded on GeM portal from **06.02.2024 to 20.02.2024 up to 14.00 Hrs.** Bid End date: **20.02.2024 up to 14.00 Hrs**, Bid opening date: **20.02.2024 @14.30 Hrs.** For further details please refer to **https://gem.gov.in** and **https://crda.ap.gov.in** Sd/- COMMISSIONER, APCRDA, Vijayawada.



DBS

**సేఫ్ డిపాజిట్ లాకర్ - బ్రేక్ ఓపెన్ నోటీసు**

**శ్రీ BC మునిరామ్ (S/O మిస్టర్ విజయరాఘవులు) & శ్రీమతి B లక్ష్మి వాణి** R/o. D. No 5-1058, అరగుండ రోడ్, సంతపేట్, చిత్తూరు - 517004 ఆంధ్రప్రదేశ్ ఆంధ్రప్రదేశ్ ("**లాకర్ హైరర్**") డిబిఎస్ బ్యాంక్ ఇండియా లిమిటెడ్ **ఒంగోలు** బ్రాంచ్లో ("**బ్యాంక్**") **26-మార్చి-2014**లో సేఫ్ డిపాజిట్ లాకర్ నెం. **115** ("**లాకర్**") ని వినియోగిస్తున్నారని సాధారణ ప్రజల సమాచారం కోసం తెలియజేయబడింది. పేర్కొన్న లాకర్ యొక్క అద్దెను లాకర్ హైరర్ మూడు (3) సంవత్సరాల పాటు వరుసగా చెల్లించలేదు మరియు అద్దె బకాయిలు తిరిగి పొందేందుకు, బ్యాంక్ లాకర్ హైరర్కు అనేక రిమైండర్ లేఖలను పంపింది, అయితే ఇప్పటి వరకు లాకర్ హైరర్ నుండి ఎటువంటి స్పందన లేదు.

సేఫ్ డిపాజిట్ లాకర్పై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సవరించిన మార్గదర్శకాల ప్రకారం, బ్యాంక్ పేర్కొన్న లాకర్ను బ్రేక్ ఓపెన్ చేసే ప్రక్రియను ప్రారంభిస్తోంది. పేర్కొన్న లాకర్లోని కంటెంట్లలో ఎవరైనా ఏదైనా క్లెయిమ్ కలిగి ఉంటే, దయచేసి క్లెయిమ్ యొక్క చెల్లుబాటు అయిన రుజువుతో పాటు ఈ నోటీసు తేదీ నుండి ముప్పై (30) రోజులలోపు మా **ఒంగోలు** శాఖను సంప్రదించండి. ఒకవేళ, బ్యాంక్ ఎవరి నుండి అయినా లేదా లాకర్ హైరర్ నుండి అద్దెకు సంబంధించిన బకాయిలను పొందనట్లయితే, ఆ లాకర్ బ్రేక్ ఓపెన్తో బ్యాంక్ కొనసాగుతుంది. లాకర్ హైరర్లకు లేదా బ్రేక్ ఓపెన్ చేయడానికి మరియు పేర్కొన్న లాకర్లోని కంటెంట్లకు బ్యాంక్ బాధ్యత వహించదు.

డిబిఎస్ బ్యాంక్ ఇండియా లిమిటెడ్ కోసం,
అధికారిక సంతకము



DBS

**సేఫ్ డిపాజిట్ లాకర్ - బ్రేక్ ఓపెన్ నోటీసు**

DBS బ్యాంక్ ఇండియా లిమిటెడ్ శాఖలో ("**బ్యాంక్**") క్రింద పేర్కొన్న కస్టమర్లు ("**లాకర్ హైరర్**") సేఫ్ డిపాజిట్ లాకర్లను ("**లాకర్**") అద్దెకు తీసుకున్నారని సాధారణ ప్రజల సమాచారం కోసం తెలియజేయబడింది. లాకర్ 7 సంవత్సరాల పాటు ఆపరేట్ చేయకుండా ఉంది, అలాగే 3 సంవత్సరాలకు పైగా అద్దెను లాకర్ హైరర్ చెల్లించలేదు.

అద్దె బకాయిలు రికవరీ చేయడానికి, మరియు పేర్కొన్న లాకర్ ఆపరేట్ చేయకపోవడానికి గల కారణాన్ని తనిఖీ చేయడానికి, బ్యాంక్ లాకర్ హైరర్కు అనేక రిమైండర్ లేఖలను పంపింది, అయితే ఇప్పటి వరకు లాకర్ హైరర్ నుండి ఎటువంటి స్పందన లేదు.

| శాఖ | లాకర్ అద్దెదారు పేరు | లాకర్ హైరర్ చిరునామా | లాకర్ నంబర్ | లాకర్ అద్దె తేదీ |
|---|---|---|---|---|
| గుంటూరు | శ్రీ ఆతుకూరి ఆంజనేయులు | పోస్టల్ కాలనీ, గుంటూరు - 522601 ఆంధ్రప్రదేశ్ | 9 | 1-అక్టోబర్-1987 |
| ఒంగోలు | శ్రీమతి P విజయ లక్ష్మి & శ్రీ P S రత్నం | ఫ్లాట్ నెం. 103, మహాలక్ష్మి టవర్స్ లాయర్ పెట్, ఒంగోల్ - 523001 ఆంధ్రప్రదేశ్ | 53 | 1-జనవరి-2013 |
| కాకినాడ | శ్రీ కొమ్మన శ్రీనివాసరావు | డీ.నెం.1-128, కరణంగారి స్ట్రీట్, సంపరా - 533344 వయా జి.మామిడాడ, కాకినాడ జిల్లా | 15 | 20-మార్చి-2006 |

సేఫ్ డిపాజిట్ లాకర్పై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సవరించిన మార్గదర్శకాల ప్రకారం, బ్యాంక్ పేర్కొన్న లాకర్ను బ్రేక్ ఓపెన్ చేసే ప్రక్రియను ప్రారంభిస్తోంది. పేర్కొన్న లాకర్లోని కంటెంట్లలో ఎవరైనా ఏదైనా క్లెయిమ్ కలిగి ఉంటే, దయచేసి క్లెయిమ్ యొక్క చెల్లుబాటు అయిన రుజువుతో పాటు ఈ నోటీసు తేదీ నుండి ముప్పై (30) రోజులలోపు మా శాఖను సంప్రదించండి. ఒకవేళ, బ్యాంక్ ఎవరి నుండి అయినా లేదా లాకర్ హైరర్ నుండి అద్దెకు సంబంధించిన బకాయిలను పొందనట్లయితే, ఆ లాకర్ బ్రేక్ ఓపెన్తో బ్యాంక్ కొనసాగుతుంది. లాకర్ హైరర్లకు లేదా బ్రేక్ ఓపెన్ చేయడానికి మరియు పేర్కొన్న లాకర్లోని కంటెంట్లకు బ్యాంక్ బాధ్యత వహించదు.

డిబిఎస్ బ్యాంక్ ఇండియా లిమిటెడ్ కోసం,
అధికారిక సంతకము

# ప్లాస్టిక్ రహిత మేడారం జాతరకు ప్రజలు సహకరించాలి

**తెలంగాణ రాష్ట్ర డిజిపి రవికుమార్ గుప్త**

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ప్రపంచ పర్యావరణ సంస్థ ఆధ్వర్యంలో రూపొందించిన సేవ్ మేడారం క్లీన్ మేడారం క్లీన్ మేడారం సే నోటు ప్లాస్టిక్ గోడపత్రికలను ప్రపంచ పర్యావరణ సంస్థ గ్లోబల్ చైర్మన్ డాక్టర్ హరి ఇప్పనపల్లి గారు తెలంగాణ రాష్ట్ర డిజిపి రవి గుప్తా గారు సంస్థ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ సిహెచ్ భద్ర కోనేటి నిఖిల్ సాయి సంస్థ ప్రతినిధి రామలింగారెడ్డి సంయుక్తంగా విడుదల చేశారు ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర డీజీపీ ప్రధాన డిజిపి మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణ సంస్థ గత 12 సంవత్సరాలుగా చేస్తున్న కృషిని అభినందించారు . ఈ సందర్భంగా గ్లోబల్ చైర్మన్ డాక్టర్ హర పల్లి మాట్లాడుతూ ముందు పెల్లి అడుగులేని విధంగా మేడారం జాతరలో పసువు కుంకుమలు మొదలుకొని అమ్మవార్లకు సమర్పించే బెల్లం వరకు పూర్తిగా విష రసాయనాలు వాడుతూ మేడారంలో జీవవైద్యం పూర్తిగా దెబ్బతీస్తున్నారు జంపన్న వాగులో పూర్తిగా సభ్యులను డిటర్జెంట్లు షాంవులను విరివిరిగా వాడుతూ మేడారం భూమి స్థారవంతాన్ని దెబ్బతీస్తున్నారు ఇప్పటికైనా మేడారం భక్తులు వనదేవతల్ని కాపాడుకోవడానికి ప్రపంచ పర్యావరణ సంస్థతో కలిసి రావాలని అందుకోసం అమెరికా నుంచి బయలుదేరి వచ్చానని ఈ సందర్భంగా హరి పేర్కొన్నారు.





## పోటీ పరీక్షల్లో అవకతవకలకు పాల్పడితే..

# రూ.కోటి జరిమానా

- ప్రశ్నాపత్రాల లీకేజీల కారణంగా పలు పోటీ పరీక్షలు వాయిదాతో నిర్ణయం
- అక్రమార్కులను అడ్డుకునేందుకు మోడీ సర్కారు సిద్ధం
- లోక్‌సభలో బిల్లు ప్రవేశ పెట్టిన కేంద్రం

దిల్లీ: పోటీ పరీక్షల్లో అవకతవకల)కు పాల్పడేవారిపై కేంద్రం కొరడా ఝుళిపించనుంది. అక్రమార్కులను అడ్డుకునేందుకు వీలుగా పబ్లిక్ ఎగ్జామినేషన్స్(ప్రివెన్షన్ ఆఫ్ అన్ఫెయిర్ మీన్స్) బిల్లును సోమవారం లోక్సభ లో ప్రవేశపెట్టింది. దీనికింద నేరం నిరూపణ అయితే, గరిష్ఠంగా పదేళ్ల జైలు శిక్ష, రూ. కోటి వరకు జరిమానా విధించనుంది. కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ ఈ బిల్లును ప్రవేశపెట్టారు. ఈ బిల్లు వ్యవస్థీకృఎత ముఠాలు, మాఫియాపై ఉక్కుపాదం మోపనుంది. వారితో చేతులు కలిపిన ప్రభుత్వ అధికారులను కూడా శిక్షించనున్నారు. రాజస్థాన్, హరియాణా, గుజరాత్, బిహార్ వంటి రాష్ట్రాల్లో ప్రశ్నాపత్రాల లీకేజీల కారణంగా పలు పోటీ పరీక్షలు వాయిదా పడిన నేపథ్యంలో కేంద్రం ఈ చట్టాన్ని తీసుకువచ్చింది. కంప్యూటరైజ్డ్ పరీక్షల ప్రక్రియను మరింత సురక్షితంగా మార్చే దిశగా సిఫార్సుల నిమిత్తం ఉన్నతస్థాయి జాతీయ సాంకేతిక కమిటీని ఇందులో ప్రతిపాదించారు. పబ్లిక్ ఎగ్జామినేషన్ సిస్టమ్లో పారదర్శకత, విశ్వసనీయతను తీసుకువచ్చే లక్ష్యంతో కేంద్రం ఈ బిల్లును తీసుకువచ్చింది. అలాగే నిజాయతీతో చేసే ప్రయత్నాలకు తగిన ప్రతిఫలం లభిస్తుందని, తమ భవిష్యత్తు సురక్షితంగా ఉంటుందని యువతకు భరోసా ఇవ్వడమే దీని ఉద్దేశం. ఈ బిల్లు లక్ష్యం విద్యార్థులు కాదని స్పష్టం చేసింది. జనవరి 31న పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల ప్రారంభం సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము చేసిన ప్రసంగంలో ఈ బిల్లు గురించి ప్రస్తావించారు. పరీక్షల్లో అవకతవకల విషయంలో యువత ఆందోళన ప్రభుత్వానికి తెలుసని, ఈ సమస్యపై కఠినంగా వ్యవహరించేందుకు ఒక కొత్త చట్టాన్ని రూపొందించాలని నిర్ణయించిందని వెల్లడించారు.

# హెచ్-4 వీసాదారులకు బైడెన్ గుడ్ న్యూస్

- వర్క్ ఆథరైజేషన్ బిల్లు ఆమోదానికి గ్రీన్ సిగ్నల్!
- జీవిత భాగస్వాములకు ఇకపై వీసాలకు అవకాశం
- 21 ఏళ్లలోపు వయసున్న వారి పిల్లలు ఉద్యోగం చేసుకోవడానికి వీలు



వాషింగ్టన్: అమెరికాలో హెచ్-4 వీసా కలిగిన వారికి ఊరటనిచ్చే కీలక బిల్లును త్వరలో సెనెట్ ఆమోదించనుంది. దీంతో సుమారు లక్ష మందికి లబ్ధి చేకూరనుంది. ఆదివారం అమెరికన్ సెనెట్లో రిపబ్లికన్లు, డెమొక్రాట్ల మధ్య జరిగిన సుదీర్ఘ చర్చల్లో జాతీయ భద్రతా ఒప్పందానికి ఆమోదం తెలిపేందుకు ఇరు వర్గాలు అంగీకరించాయి. హెచ్-1బీ వీసాదారుల జీవిత భాగస్వాములు, 21 ఏళ్లలోపు వయసున్న వారి పిల్లలు ఉద్యోగం చేసుకోవడానికి వీలుగా హెచ్-4 వీసాలు జారీ చేస్తుంటారు. హెచ్-4 వీసాదారులు అమెరికాలో ఉద్యోగం చేయాలంటే తప్పనిసరిగా ఎంప్లాయిమెంట్ ఆథరైజేషన్ డాక్యుమెంట్ , ఐ-765 కోసం దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఈ దరఖాస్తు ప్రక్రియ పూర్తయి ఆథరైజేషన్ వస్తేనే వారు ఉద్యోగం చేసేందుకు అవకాశం లభిస్తుంది. అయితే ఇది పూర్తవడానికి ఏడాది సమయం పడుతుంది. దీనివల్ల హెచ్-4 వీసాదారులు ఉద్యోగావకాశాలు కోల్పోవాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలో ప్రస్తుతమున్న నిబంధనలు మార్చి హెచ్-4 వీసాదారులకు ఆటోమేటిక్గా వర్క్ ఆథరైజేషన్ కల్పించేలా రూపొందించిన బిల్లుకు ఆమోదం తెలపనున్నట్లు వైట్హౌట్ ఒక ప్రకటనలో తెలిపింది. కొత్తగా తీసుకొస్తున్న బిల్లు మన దేశాన్ని బలోపేతం చేయడంతోపాటు సరిహద్దులను సురక్షితం చేస్తుంది. చట్టబద్ధంగా వలసలకు అవకాశం కల్పిస్తుంది అని బైడెన్ తెలిపారు. ఈ విధానం కింద ఏటా 18 వేల మందికి ఉపాధి ఆధారిత గ్రీన్ కార్డ్లను జారీ చేస్తారు. ఐదేళ్లలో సుమారు 1,58,000 మందికి లబ్ధి కలుగుతుంది. అలాగే, ఏడాదికి 25,000 మంది కె-1, కె-2, కె-3 వలసేతర వీసా (పర్యటకం, వైద్యం, వ్యాపారం వంటి తాత్కాలిక పనుల నిమిత్తం జారీ చేస్తారు) ఉన్నవారితోపాటు, లక్ష మంది హెచ్-4 వీసాదారులకు తమ జీవిత భాగస్వామి పనిచేసే ప్రాంతంలో ఉద్యోగం చేసే అవకాశం లభిస్తుంది అని వైట్హౌస్ వెల్లడించింది. హెచ్-4 వీసా కలిగిన వారు ఉద్యోగాలు చేసుకొనే అవకాశాన్ని కల్పిస్తూ.. 2015లో ఒబామా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీంతో శాస్త్ర సాంకేతిక రంగాల్లో నైపుణ్యం కలిగి ఉద్యోగం కోసం అమెరికా వెళ్లిన వారికి ఆర్థికంగా కొంత ఊరట లభించింది. ఈ వీసాలు పొందిన వారిలో ఎక్కువగా భారతీయ మహిళలే ఉన్నారు. ట్రంప్ అధికారంలోకి వచ్చిన తర్వాత వీటిపై ఆంక్షలు విధించారు. దీంతో వివిధ రంగాల్లో నిపుణులైన భారతీయులు ఉద్యోగావకాశాలు కోల్పోయారు. ఇప్పుడు ఈ ఆంక్షలు ఎత్తివేసేందుకు బైడెన్ ప్రభుత్వం సిద్ధమవుతోంది.



# ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే ప్రయత్నం

- చండీగడ్ మేయర్ ఎన్నికలపై సుప్రీం..
- ఎన్నికల అధికారి అవినీతికి పాల్పడినట్లున్నారు
- బ్యాలట్ పత్రాలను నాశనం చేసేందుకు యత్నించారు
- సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ ఆగ్రహం

చండీగడ్ : చండీగడ్ మేయర్ ఎన్నికలపై సుప్రీం కోర్టులో ఫిబ్రవరి 5 సోమవారం విచారణ ప్రారంభమైంది. ఈ కేసులో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ విస్మయం వ్యక్తం చేశారు. ప్రాథమిక విచారణ ప్రకారం ఎన్నికల అధికారి అనిల్ మసీహ్ అవినీతికి పాల్పడినట్లు కనిపిస్తోందని మౌఖింగా అన్నారు. ఎన్నికల నిర్వహణ సమయంలో ఉన్న సీసీటీవి వీడియోలను జస్టిస్ డీవై చంద్రచూడ్ వీక్షించి ఆశ్చర్యపోయారు. బ్యాలట్ పత్రాలను నాశనం చేసేందుకు ఎన్నికల అధికారి ప్రయత్నించినట్లు స్పష్టంగా కనిపిస్తోందని మండిపడ్డారు. తప్పు చేస్తున్న భయం ఆ వ్యక్తి ముఖంలో కనపడుతోందని చెప్పారు. ఎన్నికల నిర్వహణ ఇలాగేనే చేసేది అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల అధికారి అనిల్ మసీహ్ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేశారని.. ప్రజాస్వామ్యం ఖూనీ చేసేందుకు ప్రయత్నించారని అభిప్రాయపడ్డారు. ఆ ఎన్నికల అధికారిపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టాలని ఆయన ఆదేశించారు. చండీగడ్ మేయర్ ఎన్నికల్లో మొత్తం 36 ఓట్లు పోల్ అవగా.. కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీకి 20 ఓట్లు, బిజేపీకి 16 ఓట్లు దక్కాయి. కానీ ఆమ్ ఆద్మీ పార్టీకి దక్కిన 20 ఓట్లలో 8 ఓట్లు చెల్లుబాటు కావని ఎన్నికల అధికారి నిర్ణయిస్తూ.. బీజేపీ విజయం సాధించిందని ప్రకటించారు. దీంతో ఆమ్ ఆద్మీ పార్టీ.. ఎన్నికల అధికారి అవినీతికి పాల్పడ్డారని పంజాబ్ హర్యాణా హై కోర్టును ఆశ్రయించారు. ఎన్నికల ఫలితాలపై స్టే ఇవ్వాలని కోరారు. కానీ హైకోర్టు అందుకు నిరాకరించడంతో ఆమ్ ఆద్మీ పార్టీ సుప్రీం కోర్టు ఆశ్రయించింది. సుప్రీం కోర్టు ఈ కేసుని ఫిబ్రవరి 12కు వాయిదా వేసింది.

# అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ రాక ఎప్పుడో?

- న్యాయం కోసం ఉద్యోగుల తహతహ
- హైకోర్టుకు వెళ్లలేక సతమతం
- ముఖ్యమంత్రి గారూ - అటెన్షన్ ప్లీజ్
- సీఎం రేవంత్‌రెడ్డి, విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దృష్టికి తెచ్చిన తెలంగాణ టీచింగ్ ఇంజనీర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఏ. కృష్ణారావు





తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్ :తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య రాష్ట్రంలో అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ లేకపోవడం కారణ అనే చర్చ సర్వత్ర జరుగుతోంది. దీనివల్ల మారుమూల ప్రాంతంలో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు న్యాయ సాయం కోసం హైకోర్టు తలుపులు త ట్టాల్సి వస్తుంది. ఫలితంగా ఉద్యోగులు అనేక ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుంది. దీనికి ప్రత్యామ్నాయంగా అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ ఏర్పాటు చేయాలని డిమాండ్ సర్వత్ర కొన్ని సంవత్సరాలుగా ఈ వ్యవహారంపై ప్రభుత్వం నుంచి స్పష్టం రాకపోవడం విడ్డూరంగా ఉంది. ఈ మేరకు తెలంగాణ టీచింగ్ ఇంజనీర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఏ కృఎష్ణారావు రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయంలో మరియు ముఖ్య కార్యదర్శి కార్యాలయం లో సోమవారం వినతిపత్రం సమర్పించారు.

అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వంలో ఉద్యోగులు ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నారని, గత ప్రభుత్వానికి అనుకూలంగా ఉన్న ఉద్యోగ సంఘ నాయకులు సర్వీస్ నిబంధనలకు వ్యతిరేకంగా తమకు అనుకూలంగా వున్న ఉద్యోగులకు ట్రాన్స్ఫర్లు , ప్రమోషన్లు వచ్చేలా చేసుకున్నారని పేర్కొన్నారు. తమకు అనుకూలంగా లేని ఉద్యోగులను వేధింవులకు గురి చేశారన్నారు. అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ ఏర్పాటయితే అన్యాయానికి గురైన ఉద్యోగులు న్యాయ పోరాటానికి సులువుగా ఉంటుందన్నారు. అలాగే రాష్ట్రంలో సాంకేతిక విద్య గత పది సంవత్సరాలలో రాష్ట్రంలో లేకపోవడం నిర్లక్ష్యానికి గురైందని తెలిపారు. రాష్ట్రంలో సాంకేతిక విద్యా మండలి ఏర్పాటు చేసి అందులో సాంకేతిక విద్యకు సంబంధించిన విద్యావేత్తలను నియమిస్తే సాంకేతిక విద్యను అభివృఎద్ధి పథంలో నడిపించగలరని తెలిపారు.

ఇందుకు సంబంధించిన వినతి పత్రాన్ని కూడా రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయంలో, విద్యాశాఖ ప్రధాన కార్యదర్శి కార్యాలయం లో సమర్పించారని అధ్యక్షుడు కృఎష్ణారావు తెలిపారు.

# రాజకీయ ప్రచారాల్లో పిల్లలు వద్దు

- 18 ఏళ్లలోపు చిన్నారులు పాల్గొనడంపై ఈసీ సీరియస్
- అన్ని రాజకీయ పార్టీలకు భారత ఎన్నికల సంఘం హెచ్చరిక



న్యూఢిల్లీ.... అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో 18 ఏళ్లలోవు చిన్నారులు పాల్గొనడాన్ని సీరియస్గా తీసుకున్న భారత ఎన్నికల సంఘం అన్ని రాజకీయ పార్టీలను హెచ్చరించింది. తమ ప్రచారాల్లో భాగంగా పిల్లలను ఉపయోగించుకోవడం మానుకోవాలని ఎన్నికల సంఘం అన్ని రాజకీయ పార్టీలకు సూచించింది. త్వరలోనే లోకసభ ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్న ఆయా రాజకీయ పార్టీలు ప్రచార కార్యక్రమాలు శరవేగంగా నిర్వహిస్తాయి. తమ పార్టీ గుర్తును ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కొందరు నాయకులు పిల్లలని ప్రచారంలో చేర్చుకుంటున్నారు. 18 ఏళ్ళ లోవు పిల్లలతో ఎన్నికల ప్రచారం చేయిస్తూ లబ్ది పొందుతున్నారు. దీంతో పిల్లల ఆలోచన విధానాల్లో మార్పులు వస్తున్నాయని ఆందోళన వ్యక్తమవుతోంది. బంగారు భవిష్యత్తున్న చిన్నారులు రాజకీయ సునామీలో కొట్టుకోకుండా అడ్డుకట్ట వేయాల్సిన పరిస్థితి. చిన్న నాటి నుండి వారిలో లేనిపోని నెగటివ్ ఎనర్జీని సృఎష్టించడంపై పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఎన్నికల సంఘం సీరియస్ అయింది. 2024 పార్లమెంట్ ఎన్నికల వేళ ప్రధాన పార్టీలైన బీజేపీ, కాంగ్రెస్ దూకుడు పెంచాయి. అధికారమే లక్ష్యంగా ముందుకెళుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రచార కార్యక్రమాలకు సన్నద్ధం అవుతున్నాయి. ఈ నేపథ్యంలోనే భారత ఎన్నికల సంఘం తాజాగా నిర్ణయం తీసుకుంది. తమ ఎన్నికల ప్రచారాల్లో భాగంగా పిల్లలను వాడుకోవడం మానుకోవాలని ఎన్నికల సంఘం అన్ని రాజకీయ పార్టీలకు సూచించింది.

# కేంద్ర బడ్జెట్‌లో బీసీలకు అన్యాయం

- వందలాది మందితో దద్దరిల్లిన జంతర్ మంతర్
- అన్నీ పార్టీలు బి.సి.లకు 50 శాతం సీట్లు కేటాయించాలి.
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య



న్యూఢిల్లీ, బ్యూరో ప్రతినిధి: మొత్తం కేంద్ర బడ్జెట్ 47 కోట్ల 65లక్షల 768 కోట్లు బడ్జెటులో బీసీల సంక్షేమానికి బిక్షం ఇచ్చినట్లుగా కేవలం 2150 కోట్లు బడ్జెటు మాత్రమే కేటాయించి బీసీలకు అన్యాయం చేశారని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్. కృఎష్ణయ్య విమర్శించారు. జాతీయ బి.సి సంక్షేమ సంఘం అధ్వర్యంలో ఢిల్లీలోని పార్లమెంట్ వద్ద భారీ ప్రదర్శన జరిపారు. ప్రదర్శనకు గుజ్జ కృఎష్ణ, గవ్వల భరత్ కుమార్, ఆళ్ళ రామకృఎష్ణ ఆధ్వర్యంలో జరిగింది. ఈ మహా కేంద్ర బడ్జెట్ లో బీసీలకు కేటాయించిన మొత్తం చూస్తే దేశంలో 75 కోట్ల మంది బీసీలకు పంచితే చాక్లెట్లు- బిస్కెట్లు కూడా రావని అన్నారు. బీసీల విద్యా, ఉద్యోగ, ఆర్థికాభివృఎద్ధి, ఎలాంటి స్కీములు కేటాయింవులు లేవు. కేంద్రీయ విద్యా సంస్థలలో లక్షలాది బీసీలు చదువుకుంటున్నారు. కానీ వారికి ఫీజు రియంబర్స్మెంట్ లేదు స్కాలర్ షిప్ లేదు, హాస్టళ్ళు లేవు. ఐఐటీ/ఐఐఎం లో వేలాది మంది బీసీలు చదువుకుంటున్నారు. ఐఐటి/ఐఐఎం లో ఒక్కొక్కరు ఒక లక్షా 80 వేల ఫీజు, ఒక లక్షా మెయింటనెన్సు చార్జీలు కట్టలేక అత్యంత వెనుకబడిన కులాల వారు. సీట్లు వచ్చిన చదువు మానుకుంటున్నారు..కేంద్ర స్థాయిలో స్కాలర్ షిప్ ఫీజుల రియంబర్స్మెంట్ స్కీములు హాస్టళ్ళు లేవు. గురుకుల పాఠశాలలు లేవు. వీటిని నిర్వహిస్తున్న రాష్ట్రాలకు మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వడం లేదు. కులవృఎత్తులకు స్వయంగా ఉపాధి పథకాలకు, జాతీయ బిసి కార్పొరేషన్ ద్వారా ఎలాంటి సబ్సిడీ రుణాలు ఇవ్వడం లేదు. ఆర్థికంగా ఈ కులాల అభివృఎద్ధికి ఎలాంటి స్కీములు లేవు. జాతీయ బిసి కార్పొరేషన్కు బడ్జెట్ కేటాయించకుండా నిర్వీర్యం చేశారని విమర్శించారు.

పార్లమెంట్ ఎన్నికలలో బీసీలకు అన్నీ పార్టీలు 50 శాతం సీట్లు కేటాయించాలి.

రాబోయే పార్లమెంటు ఎన్నికలలో బీసీలకు అన్నీ పార్టీలు 50 శాతం సీట్లు ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ. బిజెపి పార్టీ, బిఆర్ఎస్ పార్టీ మరియు అన్నీ పార్టీల అధ్యక్షులను కోరారు. పోయిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు బీసీలకు చాలా తక్కువ సీట్లు ఇచ్చారు. అధికార పార్టీ ప్రతిపక్ష పార్టీల మధ్య హోరాహోరీ పోరు యున్నందున గెలువు గుర్రాలు ఆర్థిక బలం అంటూ బీసీ అభ్యర్థులకు అన్యాయం చేశారు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ, బిఆర్ఎస్ పార్టీలలో బలంగా యున్నవి. బిజెపి అధికారంలో యుంది. బి.సి.లకు ఇవ్వడానికి ఎవరు సాకులు అవసరం లేదు. ఈ మూడు పార్టీలు బి.సి.లకు ఇస్తే గెలిపించుకుంటామన్నారు. జనగణనలో కులగణన చేయడానికి కేంద్రంపై ఒత్తిడి పెంచడానికి అన్ని రాజకీయ ప్రతిపక్ష పార్టీలు వచ్చే పార్లమెంటు సమావేశంలో ఐకమత్యంతో ఒక్కటే కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలి అలాగే ఆర్డినెన్స్ ప్యాక్టరీ రైల్వే, ఎల్.ఐ.సి. బి.హెచ్.ఈ.ఎల్, బి.డి.ఎల్. బ్యాంకింగ్, రక్షణ సంస్థలు తదితర ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేయరాదని అన్ని ప్రతిపక్ష రాజకీయ పార్టీలు పార్లమెంటులో ఏకమై కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి పెంచాలని కోరారు. పై రెండు ప్రధాన డిమాండ్ల సాధనకై పార్లమెంటులో ఉన్న 34 రాజకీయ పార్టీలు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచడానికి జులై నెలలో జరిగే పార్లమెంటులో విస్తృఎతంగా చర్చించా లని, ప్రభుత్వం దిగిరాకపోతే పార్లమెంటు సమావేశాలు బహిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

కుల గణన అవసరం కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వాలకు రాజ్యాంగం కల్పించిన సదుపాయాల కోసం అవసరం. కుల గణనతో ఒక్కొక్క కులం జనాభాతో పాటు సాంఘీక, ఆర్థిక, రాజకీయ వివరాలు సేకరించి వారి కులాలకు జనాభా ప్రకారం రిజర్వేషన్లు లబిస్తాయి. కేంద్ర ప్రభుత్వం జన గణనలో కులగణన చేపట్టడానికి అంగీకరించకుండా బీసీ వ్యతిరేక చర్యలకు పాల్పడుతుంది. బిజెపి పార్టీలో ఉన్న బీసీ నాయకు లందరూ కేంద్ర ప్రభుత్వం ఒత్తిడి పెంచాలని కోరారు. రాజ్యాంగబద్ధమైన కమిషన్ సిఫార్సులకు విలువలేదా ? అమలు చేయరా ? అని ప్రశ్నించారు..ఈ మహా ధర్నాలో మురళి, ముత్యం వెంకన్న గౌడ్, కిరణ్, బ్రహ్మేందర్, సునీత, యుగేందర్, కృఎష్ణమాచారి, నారాయణ, అశోక్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పూలే విగ్రహం ఏర్పాటు డిమాండ్‌ను ప్రభుత్వం గౌరవించాలి

**మాజీ స్పీకర్ మధుసూదనా చారి**

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బీసీ హక్కుల సాధనకై ఉద్యమించడానికి ఏర్పడిన యూనైటెడ్ వూలే ఫ్రంట్ కన్వీనర్ గా గట్టు రామచందర్ రావు నియమితుల య్యారు. సోమవారం నాడు ఫ్రంట్ అడ్ హాక్ కమిటీని ఎన్నకుంది. ఫ్రంట్ కు జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, ఎంపీ ఆర్ కృఎష్ణయ్య, మాజీ స్పీకర్, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదన చారి, కాసాని జ్ఞానేశ్వర్ వ్యవహరించనున్నారు. ఈ సందర్భంగా సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మధుసూదన చారి మాట్లాడుతూ జ్యోతిరావు వూలే గొప్ప సంఘసంస్కర్త అని కొనియాడారు. అసమానతలు, దుర్మార్గాలు ఉన్న సమాజాన్ని మార్చాలని, ఆయా జాతులు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలన్న ఆలోచనతో సంస్కరణలకు వూనుకున్నారని వివరించారు. జ్ఞానమే సకల సమస్యలకు పరిష్కారమని గ్రహించిన వూలే ఆ దిశగా పనిచేశారని చెప్పారు. విద్య కోసం తన భార్య సావిత్రి వూలేతో కలిసి ఎంతో కృఎషి చేశారన్నారు. వూలే విగ్రహాన్ని అసెంబ్లీలో ఏర్పాటు చేయాలన్న డిమాండ్ ను ప్రభుత్వం గౌరవించి ఆచరించాలని సూచించారు. చట్టసభల్లో ఉన్నవారికి నిత్యం ఆరాధ్యుడైన వూలే విగ్రహాన్ని అసెంబ్లీలో ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. సమాజం నుంచి మంచి డిమాండ్ వస్తే పాలకులు స్వీకరించాలని, కానీ ఈనాడు ఆ పరిస్థితి లేదు కాబట్టి పోరాటబాట పట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. గట్టు రామచందర్ రావు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు బీసీల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉన్నాయని, బలహీనవర్గాలను రాజకీయంగా అణచివేస్తున్నారని మండిపడ్డారు.

సీఎం సొంత సామాజిక వర్గానికి తప్ప ఎవరికీ పరిపాలన సాధ్యంకాదని సీఎం ప్రకటించడం దారుణమన్నారు. సన్న చిన్నకారు రైతులకు రైతుబంధు ఇవ్వడం లేదని పేర్కొన్నారు. బీసీలు ఐక్యపోరాటాలకు సిద్ధంకాకపోతే సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా తమకుతాము అణగదొక్కుకున్నట్లవుతుందని స్పష్టం చేశారు. బీసీ హక్కుల సాధన ఉద్యమంలో భాగంగా మొదటిగా అసెంబ్లీ ఆవరణలో మహాత్మా జ్యోతిరావు వూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలన్న డిమాండ్ పై కార్యక్రమాలు చేపడుతున్నామని వివరించారు.

ఈ అంశాన్నికి అన్ని రాజకీయ పార్టీలు మద్ధతివ్వాలని,



తమతో కలిసిరావాలని పిలువునిచ్చారు. ఫ్రంట్ కో-కన్వీనర్ గా తాడూరి శ్రీనివాస్, కాసాని వీరేశ్ ముదిరాజ్, ఆర్జేసీ కృఎష్ణ, రాజారాం యాదవ్, బొల్ల శివశంకర్, కోలా శ్రీనివాస్, ముప్పు భిక్షపతి, రాచమల్ల బాలకృఎష్ణ, రాగిపెల్లి రవీంద్ర చారి, ఆర్వీ మహేందర్ రావు, ప్రచాక కార్యదర్శిగా ఆలకుంట హరి, విద్యార్థి విభాగం కన్వీనర్ గా ఎల్చాల దత్తాత్రేయ, కోకన్వీనర్ గా అశోక్ యాదవ్, బొడ్డుపల్లి లింగం, మహిళా కన్వీనర్లుగా గీతా గౌడ్, బాలమణెమ్మ, బొమ్మ ప్రవళిక నియమితులయ్యారు.

# సర్కారు స్నేహ హస్తం

- మజ్లిస్‌తో పొత్తు కోసం కాంగ్రెస్ తహతహ
- ఎంబీటీ, ఎంఐఎం పార్టీలతో దోబూచాట
- ఇంకా వేచి చూసే ధోరణిలోనే పాలక పక్షం
- ఇప్పటికే గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన ఏఐసీసీ

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అయితే, ఎంఐఎంతో కుదరకుంటే ఎంబీటీతో పొత్తు పెట్టుకునే అవకాశాలు ఉన్నాయి. ఎంబీటీతో 2012 నుంచి పొత్తు చర్చలు సాగుతున్నా ఇంకా ఓ కొలిక్కి రాలేదు. ఎంఐఎంతో పొత్తు కోసమే ఎంబీటీతో దోస్తీని కాంగ్రెస్ పెండింగ్లో పెట్టిందని చెబుతున్నారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ స్వల్ప మెజార్టీతో అధికారాన్ని దక్కించుకుంది. ఒక్క సీపీఐ ఎమ్మెల్యే మద్దతు కాంగ్రెస్కు ఉన్నది. అందుకే ప్రభుత్వం ఏర్పాటు చేసిన రోజుల వ్యవధిలోనే కాంగ్రెస్ సర్కారు కూలిపోతుందని చాలా మంది నేతలు బహిరంగంగా కామెంట్లు చేశారు. ఈ నేపథ్యంలోనే ఎంఐఎంతో సన్నిహితంగా మెలగడానికి ప్రయత్నాలు చేసింది. ఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఒవైసీ సోదరుడు, చాంద్రయాణగుట్ట ఎమ్మెల్యే అక్బరుద్దీన్తో సీఎం రేవంత్ రెడ్డి భేటీ కూడా అయ్యారు. ప్రొటెం స్పీకర్గా అక్బరుద్దీన్ను ఎంచుకున్నారు. ఆ తర్వాత ఎంఐఎంతో సత్సంబంధాల కోసం కాంగ్రెస్ ప్రయత్నాలు చేసింది. కానీ, ఎంఐఎం అందుకు అంగీకరించలేదు. ఈ ప్రయత్నాలు ఇంకా జరుగుతున్నాయని అర్థం అవుతున్నది. అందుకే కాంగ్రెస్ పార్టీ ఎంబీటీతో దోస్తీకి బీజం పడటం లేదు. ఎంఐఎంతో దోస్తీ, పేచీపై కాంగ్రెస్లోనే రెండు వైఖరులు ఉన్నాయి. కాంగ్రెస్ అధిష్టానం ఎంఐఎంతో దోస్తీ అక్కర్లేదని ఎంబీటీతో స్నేహం చేసి అసదుద్దీన్ను హైదరాబాద్ ఎంపీ స్థానంలోనే ఓడించాలని అనుకుంటున్నది. ఇందుకోసం ఎంబీటీతో చర్చలు మొదలు పెట్టింది. ఈ కూటమి అభ్యర్థిగా ఎంబీటీ చీఫ్ అంజదుల్లా ఖాన్ నిలబడాలనీ ప్రతిపాదించింది. 2012 నుంచి ఎంబీటీతో కాంగ్రెస్ చర్చలు జరువుతున్నది. కానీ, ఇది వరకు డీల్ ఫైనల్ కాలేదు. దీంతో ఈ కూటమి సెట్ అవుతుందా? అటకెక్కుతుందా? అనేది సస్పెన్సానే ఉన్నది. ముఖ్యంగా కాంగ్రెస్తో ఎంఐఎం వైఖరి ఆధారంగా ఈ కూటమి లెక్క తేలనుంది. ఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఒవైసీ హైదరాబాద్ ఎంపీ. 59 శాతం ఓటు షేర్తో అసదుద్దీన్ ఘనంగా గెలిచారు.

## చరిత్ర సష్టించిన రచిన్ రవీంద్ర..



సొంతగడ్డపై సౌతాఫ్రికాతో జరుగుతున్న తొలి టెస్టో న్యూజిలాండ్ పట్టు బిగించింది. యువ ప్లేయర్ రచిన్ రవీంద్ర(366 బంతుల్లో 26 ఫోర్లు, 3 సిక్సులతో 240) డబుల్ సెంచరీతో చెలరేగడంతో న్యూజిలాండ్గ తొలి ఇన్నింగ్స్లో144 ఓవర్లలో 511 పరుగుల భారీ స్కోర్ చేసింది. రచిన్ రవీంద్రతో పాటు కేన్ విలియమ్సన్(289 బంతుల్లో 16 ఫోర్లతో 118) సెంచరీతో రాణించాడు. కెరీర్లో తొలి సెంచరీని డబుల్ సెంచరీగా మార్చిన రచిన్ రవీంద్ర సరికొత్త రికార్డు సష్టించాడు. 25 ఏళ్ల తర్వాత ఈ ఘనతను అందుకున్న న్యూజిలాండ్గ క్రికెటర్గా చరిత్రికెక్కాడు. 1999లో మాథ్యూ సింక్లెయిర్ 214 పరుగులు చేసి తన తొలి శతకాన్ని డబుల్ సెంచరీగా మార్చాడు. ఇక న్యూజిలాండ్గ తరఫున టెస్టో అత్యధిక వ్యక్తిగత స్కోర్ నమోదు చేసిన ప్లేయర్గానూ రచిన్ రవీంద్ర గుర్తింపు పొందాడు.

# ఇంగ్లాండ్‌పై... భారత్ విజయం

### రెండో స్థానంలోకి టీమిండియా!





ఐసీసీ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్షిప్ 2023-25 పాయింట్స్ టేబుల్లో టీమిండియా దుమ్మురేపింది. ఐదు టెస్ట సిరీస్లో భాగంగా ఇంగ్లండ్తో వైజాగ్ వేదికగా జరిగిన రెండో మ్యాచ్లో టీమిండియా 106 పరుగుల తేడాతో గెలుపొందింది. ఈ విజయంతో హైదరాబాద్ పరాజయానికి ప్రతీకారం తీర్చు కోవడంతో పాటు ఐదు మ్యాచ్ల సిరీస్లో 1-1తో సమంగా నిలిచింది. ఈ విజయంతో డబ్ల్యూటీసీ 2023-25 పాయింట్స్ టేబుల్లో టీమిండియా రెండో స్థానంలో నిలిచింది. హైదరాబాద్ టెస్ట్ పరాజయంతో రెండో స్థానం నుంచి ఐదో స్థానానికి పడిపోయిన భారత్.. వైజాగ్ టెస్ట్ గెలువుతో ఐదు నుంచి రెండో స్థానానికి దూసుకెళ్లింది. ప్రస్తుతం భారత్ 52.77 విజయాల శాతంతో ఆసీస్ తర్వాత రెండో స్థానంలో కొనసాగుతోంది. టాప్-5లో ఉన్న జట్లకు అగ్రస్థానంలో ఉన్న ఆసీస్కు ఐదు శాతం మ్రామే తేడా ఉంది. ఆ స్ట్రేలియా 55 విజయాల శాతంతో అగ్రస్థానంలో ఉండగా.. భారత్ (52.77), సౌతాఫ్రికా(50), న్యూజి లాండ్గ(50), బంగ్లాదేశ్(50) విన్నింగ్ పర్సంటేజీతో టాప్-5లో కొనసాగుతున్నాయి. పాకిస్థాన్(36.66), వెస్టిండీస్(33.33), ఇంగ్లండ్గ(25), శ్రీలంక(0) చివరి నాలుగు స్థానాల్లో ఉన్నాయి. అగ్రస్థానంలో ఉన్న ఆసీస్ ఇప్పటి వరకు 10 మ్యాచ్లు ఆడి 6 గెలవడంతో పాటు మూడింటిలో ఓడింది. ఒక మ్యాచ్ ఫలితం తేలలేదు. భారత్ ఇప్పటి వరకు 6 మ్యాచ్లు ఆడి మూడు గెలిచి, 2 ఓడింది. ఒక మ్యాచ్లో ఫలితం తేలలేదు.

వైజాగ్ టెస్టో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ తొలి ఇన్నింగ్స్లో 396 పరుగులకు ఆలౌటైంది. యశస్వి జైస్వాల్ (209) ఒక్కడే డబుల్ సెంచరీతో రాణించాడు. అనంతరం ఇంగ్లండ్గ తొలి ఇన్నింగ్స్లో 253 పరుగులకు కుప్పకూలింది. జస్ప్రీత్ బుమ్రా(6/45) 6 వికెట్లతో ఇంగ్లండ్గ పతనాన్ని శాసించాడు. దాంతో భారత్కు 143 పరుగుల ఆధిక్యం లభించింది.రెండో ఇన్నింగ్స్లో భారత్ 255 పరుగులకు ఆలౌ టైంది. శుభ్మన్ గిల్(104) ఒక్కడే సెంచరీ సాధించగా.. అక్షర్ పటేల్(45) కీలక ఇన్నింగ్స్ ఆడాడు. దాంతో ఇంగ్లండ్గ ముందు 399 పరుగుల భారీ లక్ష్యం నమోదమవ్వగా.. ఆ జట్టు రెండో ఇన్నింగ్స్లో 69.2 ఓవర్లలో 292 పరుగులకు ఆలౌటై ఓటమిపాలైంది. జాక్ క్రాలీ(132 బంతుల్లో 8 ఫో ర్లు, సిక్స్తో 73) ఒక్కడే హాఫ్ సెంచరీ నమోదు చేయగా.. బెన్ ఫోక్స్(69 బంతుల్లో 4 ఫోర్లు సిక్స్తో 36), టామ్ హార్ట్లీ(47 బంతుల్లో 5 ఫోర్లు, సిక్స్తో 36) కీలక ఇన్నింగ్స్ ఆడారు. భార త బౌలర్లలో రవిచంద్రన్ అశ్విన్(3/72), జస్ప్రీత్ బుమ్రా (3/46) మూడేసి వికెట్లు తీయగా.. ముఖేష్ కుమార్, కుల్దీప్ యాదవ్, అక్షర్ పటేల్ తలో వికెట్ పడగొట్టారు.



## హ్యాపీ బర్త్‌డే రొనాల్డో

### అసాధారణ రికార్డులు అతడి సొంతం

ఫుట్బాల్ గురించి మాట్లాడాల్సిన సందర్భం వస్తే సగటు వ్యక్తి కచ్చితంగా క్రిస్టియానో రొనాల్డో గురించి మాట్లాడాల్సిందే. అద్భుతమైన గోల్స్ సాధిస్తూ ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందాడు. ఫుట్బాల్ ఆదరణ లేని దేశాల్లో అయినా సరే.. రొనాల్డోకు ప్రత్యేక గుర్తింపు ఉంటుంది. గత రెండు దశాబ్దాలుగా ఆటలో ఆధిపత్యం చెలాయిస్తున్న రొనాల్డో ఇవాళ 39వ పుట్టినరోజును జరుపుకుంటున్నాడు. క్రిస్టియానో రొనాల్డో సాధించిన రికార్డులు అసాధారణం. రియల్ మాడ్రిడ్కు వెళ్లినప్పుడు రొనాల్డో ప్రయాణం అత్యున్నత స్థాయికి చేరింది.

ప్రత్యర్థి జట్లపై కనికరం లేకుండా గోల్స్ వర్షం కురిపించాడు. 140 మ్యాచ్లోనే 150 లీగ్ గోల్స్ను సాధించి స్పానిష్ లీగ్లో రికార్డు సష్టించాడు. అంతేగాక 451 గోల్స్తో ఆల్టైమ్ లీడింగ్ స్కోరర్గా నిలిచాడు. 2011-12 నుంచి 2017-18 వరకు నాలుగు సార్లు ఛాంపియన్గా మాడ్రిడ్గ నిలవడంలో అతడిది ప్రధాన పాత్ర . అంతర్జాతీయ ఫుట్బాల్లోనూ పోర్చుగల్ తరఫున క్రిస్టియానో రొనాల్డో ఆల్టైమ్ లీడింగ్ స్కోరర్. 2003లో అరంగ్రేటం చేసిన అతడు 200 గేమ్స్లో 123 గోల్స్ కొట్టాడు. అలీ డేయ్ 109 గోల్స్ రికార్డును అధిగమించాడు. అంతేగాక పోర్చుగల్ తరఫున 200 మ్యాచ్లు ఆడిన ఆటగాడిగా రికార్డు సష్టించాడు.

## తెలంగాణ నుంచి పోటీ చేయండి

- రెండు గ్యారంటీలు అమలు చేస్తున్నాం
- మరో రెండు గ్యారంటీలు అమలు చేయనున్నాం
- పార్లమెంట్ ఎన్నికలకు సిద్ధంగా ఉన్నాం
- సీపీపీ చైర్మన్ సోనియా గాంధీకి వివరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- ముఖ్యమంత్రి వెంట ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: న్యూ ఢిల్లీ: రాను న్న లోక్సభ ఎన్నికల్లో తెలంగాణ నుంచి పోటీ చేయాలని కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఛైర్పర్సన్ సోనియా గాంధీకి ముఖ్యమంత్రి, పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ నుంచి పోటీ చేయాలని కోరుతూ ఇప్పటికే పీసీసీ తీర్మానించిన విషయాన్ని ఆయన సోనియా గాంధీ దృ ష్టికి తీసు కెళ్లారు. తెలంగాణ ఇచ్చిన తల్లిగా రాష్ట్ర ప్రజ లు గుర్తిస్తున్నందున రాష్ట్రం నుంచి పోటీ చేయాలని కోరుతున్నట్లు చెప్పారు. స్పందించిన సోనియా గాంధీ సరైన సమయంలో నిర్ణయం తీసుకుంటానని తెలిపారు. న్యూఢిల్లీలోని సోనియా గాంధీ అధికారిక నివాసం 10, జన్పథ్లో ఆమెను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం సాయంత్రం కలిశారు. ముఖ్యమంత్రి వెంట ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర రెవెన్యూ, సమాచార, ప్రసార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న హామీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోనియాగాంధీకి తెలియజేశారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు హామీల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.15 లక్షలకు పెంచడాన్ని అమలు చేస్తున్నామని వివరించారు. బస్సుల్లో ఇప్పటికే 14 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణం చేశారని ఆయన తెలిపారు. రూ.500కే గ్యాస్ సిలెండర్ అందజేత, 200 యూనిట్ల వరకు విద్యుత్ ఉచిత సరఫరా అమలుకు నిర్ణయం తీసుకున్నామని సోనియా గాంధీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలియజేశారు. బీసీ కుల గణన చేపట్టాలని నిర్ణయించామని, ఇందుకు సంబంధించి సన్నాహాలు చేస్తున్నామని సోనియా గాంధీకి సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. రానున్న లోక్సభ ఎన్నికల్లో రాష్ట్రంలో అత్యధిక స్థానాలు సాధించేందుకు వీలుగా ప్రయత్నిస్తున్నామని, ఇందుకు సంబంధించి ఇప్పటికే అన్ని రకాలుగా సన్నాహాలు పూర్తి చేసినట్లు సోనియాగాంధీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న రెండు గ్యారంటీలు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్య శ్రీ పరిమితి ని రూ.5 లక్షల నుంచి రూ.15 లక్షలకు పెంచి అమలు చేస్తున్న తీరును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాహుల్ గాంధీకి వివరించారు.

## మీటింగ్ పెట్టాల్సింది మేడిగడ్డ దగ్గరే

- నల్లగొండలో కాదంటూ టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు గోపిశెట్టి నిరంజన్ ఎద్దేవా
- బిఆర్ఎస్‌పై మండిపాటు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి హైదరాబాద్: బారాస నదీ జలాల పై మీటింగ్ పెట్టవలసినది మేడి గడ్డ వద్ద, నల్గొండ లో కాదు అని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ సీనియర్ ఉపాధ్యక్షుడు గోపిశెట్టి నిరంజన్ అన్నారు. ఇప్పుడు ప్రజల దృష్టి అంతా మేడి గడ్డ బ్యారేజీ కుంగు బాటు పైననే, అక్కడ జరిగిన నష్టం పైననే అని పేర్కొన్నారు. ప్రజల దృష్టిని మరల్చడానికి బారాస కుటిల యత్నాలలో బాగమే నల్గొండ సభ అంటూ ఆయన నేడిక్కడ ఎద్దేవా చేశారు. నిన్న సిఎం రేవంత్ రెడ్డి మరియు నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీశైలం మరియు నాగార్జున సాగర్ ప్రాజెక్టు ల నిర్వాహణను కృష్ణ జలాల బోర్డు కు అప్పగించే ప్రసక్తే లేదని సుస్పష్టంగా చెప్పినసూ రాద్ధాంతం చేయడం వారి దుర్బుద్ధికి నిదర్శనం బారాస ముందు మేడి గడ్డ బ్యారేజీ వద్ద బహిరంగసభ ఏర్పాటు చేసి, అపర భగీరతుడు కేసీఆర్ నిర్మించిన కాళేశ్వరము ఎందుకు బూడిద పాలవుతుందో ప్రజలకు వివరించాలి అని నిరంజన్ పేర్కొన్నారు.

### బటన్ నొక్కుడు కాదు

# నీ బొక్కుడు సంగతేంటి

- సైకో జగన్‌తో ప్రతి కుటుంబానికి 8లక్షల నష్టం
- టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు



అనకాపల్లి జిల్లా మాడుగుల నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : బటన్ నొక్కుడు కాదు, నీ బొక్కుడు సంగతేంటి ? జగన్ అని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు సూటిగా ప్రశ్నించారు. ప్రజలపై భారం వేసిన గజదొంగ జగన్మోహన్రెడ్డి అని మండిపడ్డారు. ఇప్పటి వరకు బటన్ నొక్కి జనంపై ఎంత భారం వేశారో ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని అన్నారు. బటన్ నొక్కుతున్నానని గొప్పలు చెప్పుకొంటున్న జగన్, కరెంట్ ఛార్జీలు పెంచి రూ. 64 వేల కోట్ల భారం మోపాడని, జగన్ బటన్ నొక్కితేనే ఆర్టీసీ ఛార్జీలు పెరిగాయని, జగన్ బటన్ పుణ్యం వల్లే చెత్తపన్ను వచ్చిందని చంద్రబాబు మండిపడ్డారు.

**రాష్ట్రం గెలవాలి :** ఈ ఎన్నికలు రాష్ట్ర భవిష్యత్ కోసమేనని, ఈ ఎన్నికల్లో రాష్ట్రం గెలవాలి, ప్రజలు గెలవాలని చంద్రబాబు అన్నారు. ఇలాంటి సైకో సీఎంను తన జీవితంలో చూడలేదని, సైకో పాలన అంతం చేస్తే తప్ప మనకు భవిష్యత్ లేదని చెప్పారు. జగన్ బటన్ నొక్కుడుతో ప్రజలకు ఎంతో కష్టం వచ్చింది, ఒక్కో కుటుంబం రూ. 8 లక్షలు నష్టపోయిందని తెలిపారు. జగన్ జాబ్ క్యాలెండర్కు ఎందుకు బటన్ నొక్కలేదు? మద్య నిషేధానికి ఎందుకు బటన్ నొక్కలేదు ? సీపీఎస్ రద్దుకు ఎందుకు బటన్ నొక్కలేదు ? అని ప్రశ్నించిన చంద్రబాబు, జాబు రావాలంటే బాబు రావాల్సిందేనని అన్నారు. జగన్ది ఉత్తుత్తి బటన్ అని జనం గమనించాలని కోరారు.

**జగన్ ఇంటికి వెళ్లడం ఖాయం :** వారంలో సీపీఎస్ రద్దు చేస్తానన్నాడు, ఎన్ని వారాలైంది ? రోడ్ల బాగు కోసం బటన్ ఎందుకు నొక్కలేదు ? రైతుల ఆత్మహత్యలు ఆపేందుకు బటన్ ఎందుకు నొక్కలేదు, డీఎస్సీ కోసం ఇన్నాళ్లూ ఎందుకు బటన్ నొక్కలేదు ? అని చంద్రబాబు దుయ్యబట్టారు. మైనింగ్ బటన్ నొక్కి భూగర్భ సంపద దోచేశాడు, ఇసుక బటన్ నొక్కి తాడేపల్లికి సంపద తరలించాడు, జగన్ బటన్ డ్రామాలు అందరికీ తెలిసిపోయాయి, రేపు ప్రజలంతా ఒకే బటన్ నొక్కుతారు, ప్రజలు నొక్కే బటన్తో జగన్ ఇంటికి వెళ్లడం ఖాయం అని అన్నారు. ధనదాహంతో జగన్ ఉత్తరాంధ్రను ఊడ్చేశాడు, రుషికొండను అనకొండలా మింగేసి రూ.500 కోట్లతో ప్యాలెస్ కట్టుకున్నారు, సాక్షి పేపర్కు మాత్రం రూ.1000 కోట్లు కట్టబెట్టి, సలహాదారుల పేరిట వందల కోట్లు దోచిపెట్టారని, ఒక్క సజ్జలకే రూ.150 కోట్లు దోచి పెట్టారని చంద్రబాబు మండిపడ్డారు.

**విశాఖలో రూ.40వేల కోట్ల దోపిడీ :** విశాఖపట్నం పెట్టుబడులకు స్వర్గధామం అన్న చంద్రబాబు, విశాఖలో రూ.40వేల కోట్ల దోపిడీ జరిగిందని, తాను విశాఖకు తెచ్చిన కంపెనీలను జగన్ తరిమేశారని తెలిపారు. లూలూ కంపెనీని తరిమికొట్టి ఆ భూమి మింగేశారని వెల్లడించారు. విశాఖ ఉక్కుపై జగన్ ఒక్క మాట కూడా మాట్లాడరని, దోచుకోవడమే తప్ప జగన్కు ఉత్త రాంధ్రపై ప్రేమలేదని అన్నారు. గంజాయి అమ్ముతూ ఏపీ పోలీసులు హైదరాబాద్లో దొరికిపోయారు, విశాఖను జగన్ గంజాయి కేంద్రంగా, నేర రాజధానిగా మార్చాడు.. అలాంటి వ్యక్తి మనకు అవసరమా? అని చంద్రబాబు ప్రశ్నించారు.

**ఫ్యాన్ రెక్కలు విరిచేయాలి :** ఎంపీ కుటుంబ సభ్యులను కూడా కిడ్నాప్ చేసి డబ్బు అడిగారు, తహసీల్దార్ రమణయ్యను ఇంట్లోకి వచ్చి చంపేసి చక్కగా విమానంలో వెళ్లిపోయారు, అసలు ఈ రాష్ట్రంలో శాంతిభద్రతలు ఉన్నాయా? అని ప్రశ్నించారు. పులివెందుల రౌడీలు విశాఖను కబ్జా చేస్తున్నారని, జగన్ బంధువు అనిల్రెడ్డి విశాఖలో కబ్జాలకు పాల్పడడంతో జగన్రెడ్డి మా ప్రాంతానికి రావొద్దని విశాఖ జనం అంటున్నారని చంద్రబాబు తెలిపారు. ఐదేళ్లు రాజధాని లేకుండా చేసి జగన్ చరిత్రహీనుడిగా మిగిలిపోయారని, వైఎస్సార్సీపీ ఫ్యాన్ మూడు రెక్కలు విరిచేసి, మొండి ఫ్యాన్ను జగన్కు రిటర్న్ గిఫ్టా ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఉత్తరాంధ్రలో విజయసాయి, సుబ్బారెడ్డి, పెద్దిరెడ్డి పెత్తనమేంటి? అని చంద్రబాబు ప్రశ్నించారు. తాను కూడా జగన్మోహన్రెడ్డి బాధితుడినేనన్న చంద్రబాబు, అయ్యన్నపాత్రుడిపై రేప్ కేసు, ఎస్సీ నేత అనితపై అట్రాసిటీ కేసు, ఎందరో టీడీపీ నేతలపై తప్పుడు కేసులు పెట్టారని మండిపడ్డారు.

**ఇంట్లో ఎంతమంది ఉన్నా రూ.1500 :** తెలుగుదేశం అధికారంలోకి వస్తే జరిగే ప్రయోజనాలను చంద్రబాబునాయుడు వెల్లడించారు. ఆడబిడ్డ నిధి కింద నెలకు రూ.1500 ఇస్తామన్న చంద్రబాబు, 19 నుంచి 59 ఏళ్ల వయస్సు మహిళలకు నెలకు రూ.1500 అందిస్తామని చెప్పారు. ఇంట్లో ఎంతమంది ఆడబిడ్డలు ఉంటే అందరికీ రూ.1500 చొప్పున ఇస్తాం, ఆడబిడ్డలను చదివిస్తే ఇంట్లోని అందరికీ రూ.15 వేలు చొప్పున ఇస్తాం, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తామని స్పష్టం చేశారు.

## ఏపీ ప్రజలు కాంగ్రెస్‌ను ఎన్నటికీ క్షమించరు



న్యూఢిల్లీ, సూర్య ప్రధాన ప్రతినిధి : స్వార్థ రాజకీయ ప్రయోజనాల సాధన కోసం పార్లమెంటరీ సంప్రదాయాలను సైతం తుంగలో తొక్కి హేతుబద్ధత లేకుండా అశాస్త్రీయంగా ఆంధ్రప్రదేశ్ విభజనకు పాల్పడిన కాంగ్రెస్ పార్టీని రాష్ట్ర ప్రజలు ఏనాటికీ క్షమించబోరని వైఎస్సార్సీపి సభ్యులు వి. విజయసాయి రెడ్డి విమర్శించారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై సోమవారం రాజ్యసభలో జరిగిన చర్చలో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్కు ప్రత్యేక హోదా పొందలేకపోవడానికి కారణం ముమ్మాటికీ కాంగ్రెస్ పార్టీ చేసిన ఘోర తప్పిదమే కారణం అన్నారు. ప్రత్యేక హోదా అంశాన్ని విభజన బిల్లులో పొందుపరచి పార్లమెంట్ ఆమోదం పొందినట్లయితే ఆంధ్రప్రదేశ్కు హోదా చట్టబద్ధంగా లభించి ఉండేదన్నారు. ప్రత్యేక హోదా అంశాన్ని ప్రణాళికా సంఘానికి పంపించడం వలనే హోదా అంశం చట్టబద్ధతను కోల్పోయిందని విజయసాయి రెడ్డి కాంగ్రెస్పై దుమ్మెత్తి పోశారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున, పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తరఫున రాష్ట్రపతికి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ప్రకటిస్తూ విజయ సాయి రెడ్డి తన ప్రసంగాన్ని ప్రారంభించారు.

2004 నుంచి 2014 వరకు సాగిన కాంగ్రెస్ దుష్పరిపాలనతో పోల్చుకుంటే భారత్ సాధించిన గణనీయమైన ప్రగతి రాష్ట్రపతి ప్రసంగంలో చెప్పుకోదగ్గ విశేషంగా ఆయన అభివర్ణించారు. చరిత్రకు సైతం గంతలు కట్టి దశాబ్దాల తమ పాలన ఎంత గొప్పదో చెప్పుకోవడానికి కాంగ్రెస్ పార్టీ తాపత్రయపడుతుంటుంది. ఇలాంటి చిల్లర రాజకీయాలతో కాంగ్రెస్ దేశ ప్రజలను వంచించలేదు. కాంగ్రెస్ దుష్పరిపాలనకు అతి పెద్ద బాధిత రాష్ట్రం ఆంధ్రప్రదేశ్.

హేతుబద్ధత లేకుండా అశాస్త్రీయంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని విభజించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఆర్థిక, సామాజిక వ్యవస్థను కోలుకోలేని విధంగా దెబ్బ తీసిందని విజయసాయి రెడ్డి పేర్కొన్నారు.

సూర్య
cinema@suryaa.com
విజయవాడ
మంగళవారం
6 ఫిబ్రవరి 2024



# విశ్వంభరలో జాయిన్ అయిన త్రిష



మెగాస్టార్ చిరంజీవి కొన్ని రోజుల క్రితం హైదరాబాద్లో వేసిన మ్యాసివ్ సెట్లో తన మాగ్నమ్ ఓపస్ మూవీ 'విశ్వంభర' షూటింగ్లో జాయిన్ అయ్యారు. ఈ చిత్రం కోసం హైదరాబాద్లో మొత్తం 13 మ్యాసీవ్ సెట్లను నిర్మించింది చిత్ర బృందం. ఈ చిత్రంలో మెగాస్టార్ చిరంజీవి సరసన కథానాయికగా నటించడానికి సౌత్ క్వీన్ త్రిష కృష్ణన్ను మేకర్స్ ఎంపిక చేశారు. త్రిష కృష్ణన్ షూట్లో జాయిన్ అయ్యారు. ఆమెకు చిరంజీవి, దర్శకుడు వశిష్ట, నిర్మాతల నుంచి ఘన స్వాగతం లభించింది. మెగా మాస్ బియాండ్ యూనివర్స్లో ఆమె తన చార్మ్, గ్రేస్ ను జోడించడానికి సిద్ధంగా వున్నారు. త్రిష గతంలో చిరంజీవి కల్సి 'స్టాలిన్'లో పనిచేశారు, ఈ కాంబినేషన్లో మ్యాజికల్ కెమిస్ట్రీని మనం ఆశించవచ్చు. మెగా ఫాంటసీ అడ్వెంచర్ను ప్రముఖ నిర్మాణ సంస్థ యువి క్రియేషన్స్ నిర్మిస్తోంది. విక్రమ్, వంశీ, ప్రమోద్లు అత్యంత భారీ బడ్జెట్తో నిర్మిస్తున్న ఈ సినిమా ఇప్పటి వరకు మెగాస్టార్ చిరంజీవికి కాస్ట్లీయస్ట్ చిత్రంగా నిలుస్తోంది. ఈ సినిమా సాంకేతికంగా చాలా గ్రాండీయర్, విజువల్ వండర్ గా ఉండబోతుంది. ఎంఎం కీరవాణి సంగీతం అందిస్తుండగా, ఛోటా కె నాయుడు సినిమాటోగ్రాఫర్. ఏఎస్ ప్రకాష్ ప్రొడక్షన్ డిజైనర్ కాగా, సుస్మిత కొణిదెల కాస్ట్యూమ్ డిజైనర్.

# ఇన్ స్టాలో 21 మిలియన్ ఫాలోవర్స్ కు చేరుకున్న విజయ్

హీరో విజయ్ దేవరకొండ ఇన్ స్టాగ్రామ్ లో మరో ల్యాండ్ మార్క్ కు చేరుకున్నారు. ఈ సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ లో ఆయన 21 మిలియన్ ఫాలోవర్స్ కు రీచ్ అయ్యారు. అల్లు అర్జున్ తర్వాత అత్యధిక ఫాలోవర్స్ కలిగిన స్టార్ హీరోగా విజయ్ దేవరకొండ నిలిచారు. విజయ్ ఇన్ స్టాగ్రామ్ను ఇంతమంది ఫాలోవర్స్ అనుసరించడం స్టార్గా ఆయన క్రేజ్ను చూపిస్తోంది. సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండే విజయ్ దేవరకొండ తన కెరీర్ గురించి కొత్త సినిమాల అప్డేట్స్ గురించి ఎప్పటికప్పుడు ఫ్యాన్స్ కు, ప్రేక్షకులకు ఎప్పటికప్పుడు తెలియజేస్తుంటారు. అలా విజయ్ సోషల్ మీడియాలో ఒక క్రేజ్ తెచ్చుకున్నారు. తన గురించి వచ్చే రూమర్స్ కు ఈ వేదికల మీద నుంచే క్లారిటీ ఇస్తుంటారు. అలాగే సోషల్ ఇష్యూస్ మీద తన స్పందన తెలియజేస్తారు. ఇవన్నీ జెన్యూన్ గా ఉండటంతో విజయ్ దేవరకొండను తెలుగు నుంచే కాక ఇతర రాష్ట్రాల నుంచి లక్షలాది మంది ఫాలో అవుతుంటారు. విజయ్ దేవరకొండ ప్రస్తుతం ఫ్యామిలీ స్టార్ సినిమాలో నటిస్తున్నారు. పరశురామ్ దర్శకత్వంలో దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తున్న ఈ సినిమా ఏప్రిల్ 5న థియేటర్స్ లోకి గ్రాండ్ గా రాబోతోంది.



# పెళ్లిపుస్తకం తరువాత నా కెరీర్‌లో ఆ స్థాయి లగ్గం



సుభిశి ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై వేణుగోపాల్ రెడ్డి నిర్మిస్తున్న సినిమా లగ్గం. భీమదేవరపల్లి బ్రాంచి సినిమాతో దర్శకుడిగా మంచి గుర్తింపు తెచ్చుకున్న రమేష్ చెప్పాల ఈ సినిమాకు రచన-దర్శకత్వం వహిస్తున్నారు. సాయి రోనక్, గనవి లక్ష్మణ్ హీరో హీరోయిన్లుగా నటిస్తున్న ఈ సినిమాలో రాజేందప్రస్రాద్ కీలకపాత్రలో నటిస్తున్నారు. ఈ సినిమా పూజా కార్యక్రమాలతో ప్రారంభం అయ్యింది. ఈ సందర్భంగా డా . రాజేందప్రస్రాద్ ప్రసాద్ మాట్లాడుతూ...లగ్గం సినిమాలో ఎవ్వరు, ఎప్పటికీ మరిచిపోలేని పాత్ర పోషిస్తున్నాను. నా కెరీర్ లో పెళ్లివుస్తకం తరువాత అంత గొప్ప పాత్ర ఈ సినిమాలో చేస్తుండడం విశేషం. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉన్న తెలుగు వారందరికీ ఈ కథ కథనాలు కనెక్ట్ అవుతాయి. లగ్గం విందు భోజనం లాంటి సినిమా అన్నారు. దర్శకుడు రమేష్ చెప్పాల మాట్లాడుతూ... పెళ్లి చేసుకోవడం అంటే రెండు కుటుంబాలు కలవడం కాదు!! రెండు మనసులు కలవడం. అంటూ గట్టి దావత్ ఇవ్వబోతున్నా అన్నారు. ఈ చిత్రానికి చరణ్ అర్జున్ సంగీతం అందిస్తున్నారు. బొంతల నాగేశ్వర రెడ్డి ఎడిటర్. బేబీ చిత్ర కెమెరామెన్ బాల్ రెడ్డి సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. ఫిబ్రవరి 5నుండి పూజా కార్యక్రమాలతో పాటు రెగ్యులర్ షూటింగ్ జరువుకుంటుంది.

# రాజా ది రాజా లాంచ్



రుత్విక్ కొండ కింది, విశాఖ దిమాన్ హీరో హీరోయిన్లుగా వ్రిందావన్ క్రియేషన్స్ తమ తొలి సినిమాగా రాజా ది రాజా సినిమాను నిర్మిస్తోంది. ఈ సినిమాకు మణి కాంత్ గెల్లి దర్శకత్వం వహిస్తున్నారు. చాణక్య అద్దంకి, నిహారిక రెడ్డి నిర్మాతలు. రాజా ది రాజా సినిమా ఇవాళ హైదరాబాద్ లో లాంఛనంగా ప్రారంభ మైంది. తెలంగాణ సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, దర్శకులు రవి బాబు, ఎస్వీ కృష్ణారెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా దర్శకుడు మణికాంత్ గెల్లి మాట్లాడుతూ -తెల్లవారితే గురువారం సినిమా తర్వాత నేను డైరెక్షన్ చేస్తున్న మూవీ ఇది. ఒక మంచి లవ్ స్టోరిని, థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ కలిపి తెరకెక్కిస్తు న్నాను. నేచర్ తో రిలేట్ అయిన ఉన్న ఒక పాయింట్ కథలో ఉంటుంది. పూర్తి కమర్షియల్ మూవీ కాకపోయినా..కమర్షియల్‌గా వర్కవుట్ అయ్యేలా రూపొందిస్తున్నాం.

# నవల ఆధారంగా తెరకెక్కనున్న బటర్ ఫ్లై

సైరా పదిన్నర సంవత్సరాల వయసులో బటర్ఫ్లై అనే నవలను రాసింది. సైర మన దేశంలోనే అతిపిన్న వయస్కురాలైన నవలా రచయిత. ఇప్పుడు సైరా వయస్సు 13 సంవత్సరాలు. ఈ నవల పేరు చూసి ఇది చిన్న పిల్ల రాసిన ఫెయిరీ టేల్ అనుకుంటే పొరపడినట్లే. తను రెండవ క్లాస్‌లో ఉన్నప్పుడు మొదటిసారి తన ఫ్రెండ్ నోటినుంచి ఆమె తల్లితండ్రుల విడాకుల గురించి విన్నది. ఆ తరువాత ప్రతి రెండు మూడు నెలలకు ఇంకో క్లాస్మేట్ తల్లితండ్రులు విడిపోవడం ఆ పిల్లలు ఎప్పుడూ ఏడుస్తూ గడపడం చూసి మొదట వాళ్లను ఓదార్చే ప్రయత్నం చేసి విఫలమైంది. తను చాలా మధనపడి తన వయసు ఉన్న ఈ పిల్లల సమస్యపై తనే బాగా రాయగలనని అనుకుని రాయడం మొదలు పెట్టింది. మొత్తం తొమ్మిది రోజుల్లో ఈ బుజ్జి నవలను పూర్తి చేసింది. సైర ఇప్పుడు బంజారా హిల్స్ లో ఉన్న మెరిడియన్ స్కూల్ లో 9 వ తరగతి చదువుతుంది. సైర బాగా పాడు తుంది. పలు యాడ్ ఫిల్మ్ కి స్క్రిప్ట్ రాసింది. కొన్ని యాడ్స్ లో నటిం చింది. జనవరి 26 నుండి 28 వరకు జరిగిన హైదరాబాద్ లిటరరీ ఫెస్టివల్‌లో పానలిస్టుగా ఆహ్వా నం అందుకొని పాల్గొన్న అతి పిన్న వయస్కురాలైన రచయిత సైరా.



# ఈగల్ ఔట్‌పుట్ చాలా అద్భుతం





మాస్ మహారాజా రవితేజ మోస్ట్ ఎవైటెడ్ స్టయిలీష్ మాస్ యాక్షన్ ఎంటర్ టైనర్ఈగల్. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై నిర్మాత టీజీ విశ్వ ప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా, వివేక్ కూచిభొట్ల సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. కావ్య థాపర్, అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్, పాటలకు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఫిబ్రవరి 9న ఈగల్ ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్ గా విడుదల కానుంది. ఈ నేపధ్యంలో ఈగల్ ప్రీ రిలీజ్ ఈవెంట్ గ్రాండ్ సక్సెస్ ఫుల్ గా జరిగింది. ప్రీరిలీజ్ రిలీజ్ ఈవెంట్ లో మాస్ మహారాజా రవితేజ మాట్లాడుతూ.. ఈ చిత్రంలోని దాదావు నటీనటీనటులతో పని చేయడం ఇదే తొలిసారి. నవదీవ్కు బలమైన క్యారెక్టర్ దక్కాలని ఎప్పటి నుంచో అనుకుంటున్నా. ఈ సినిమాతో తనకి మంచి పేరు వస్తుందని నమ్ముతున్నాను. ఎవరూ ఊహించలేని విధంగా డైలాగ్స్ చెప్పాడు. ఇద్దరం కలిసి ఓ కామెడీ సినిమాలో చేయాలని వుంది. తనలో చాలా మంచి హ్యూమర్ వుంది. శ్రీనివాస్ రెడ్డి, వినయ్ రాయ్, శ్రీనివాస్ అవసరాల, అజయ్ ఘోష్.. అందరూ అద్భుతంగా పెర్ఫార్మ్ చేశారు. సినిమా చాలా బాగా వచ్చింది. ప్రేక్షకుల రియాక్షన్ కోసం ఎదురుచూస్తున్నాను. దేవ్ జాండ్.. రాక్ స్టార్. అద్భుతమైన మ్యూజిక్ చేశాడు. తను భవిష్యత్‌లో మరిన్ని చిత్రాలు చేయాలని కోరుకుంటున్నాను. మాస్టర్ ధ్రువన్ పాత్రతో చిన్నపిల్లలు కనెక్ట్ అవుతారు. విశ్వ ప్రసాద్‌గారు, వివేక్ గారు పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నాకు హోమ్ ప్రొడక్షన్ లాంటింది. ఈ ప్రొడక్షన్‌లో ఎన్ని సినిమాలు చేయడానికైనా సిద్ధమే. అంత కంఫర్ట్ వుంటుంది. విశ్వ ప్రసాద్‌గారు చాలా క్లియర్‌గా వుంటారు. వున్నది వున్నట్లుగా మాట్లాడతారు. క్లియర్ గా వుంటారు కాబట్టి నాకు నచ్చుతారు. ఎందుకంటే నేను క్లియర్‌గా వుంటాను. విశ్వ ప్రసాద్ గారికి ఆల్ ది వెరీ బెస్ట్. మణి చాలా అద్భుతమైన డైలాగ్స్ రాశాడు. అనుపమ పాత్రే ఈ సినిమా కథను నడిపిస్తుంది. కావ్య లవ్లీ క్యారెక్టర్ చేసింది. డైరెక్టర్ కార్తిక్ కి విపరీతమైన క్లారిటీ వుంది. ఎక్స్ ట్రార్డినరీగా తీశాడు. ఈ సినిమా పెద్ద విజయం సాధించి తనకి మంచి పేరు తీసుకురావాలని కోరుకుంటున్నాను. నాకు నేను విపరీతంగా నచ్చిన గెటప్ లో కనిపిస్తాను. ఈ గెటప్ రావడానికి దాదావు మూడు నెలలు పట్టింది. ఫస్ట్ టైం ఇలాంటి మేకోవర్. అందరిలానే నేను ప్రేక్షకుల స్పందన కోసం ఎదురుచూస్తున్నాను. ఫిబ్రవరి 9న థియేటర్స్‌లో కలుద్దాం జై సినిమా' అన్నారు.

# జ్యోతిక అమ్మ ఒడి ట్రైలర్

జ్యోతిక ప్రధాన పాత్రలో ఎస్ వై గౌతమ్ రాజ్ దర్శకత్వంలో డ్రీమ్ వారియర్ పిక్చర్స్ బ్యానర్ పై ఎస్ ఆర్ ప్రకాష్ ఎస్ ఆర్ ప్రభు నిర్మించిన తమిళ చిత్రం రాక్షసి. ఐదేళ్ల క్రితం తమిళనాట విడుదలైన ఈ చిత్రం మంచి విజయాన్ని అందుకుంది. తాజాగా ఈ చిత్రాన్ని తెలుగులో అమ్మ ఒడి టైటిల్‌తో విడుదల చేస్తున్నారు. వడ్డి రామానుజం, వల్లెం శేషారెడ్డి ఈ సినిమాను ఏపీ తెలంగాణలో గ్రాండ్ గా రిలీజ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా తెలుగు ట్రైలర్ ను విడుదల చేశారు. ఇందులో ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలను మార్చే టీచర్‌గా జ్యోతిగా కనిపిస్తున్నారు. పాడైపోయిన స్కూళ్లను.. పునరుద్ధించాలనుకునే పాత్రలో జ్యోతిక నటించిన తీరు అందర్నీ ఆకట్టుకుంటుంది. విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించే వారికి ఆమె ఒక రాక్షసి అంటూ జ్యోతిక పాత్రను పరిచయం చేయడం సినిమాపై ఆసక్తిని పెంచుతుంది. నాగినీడు హరీష్ పేరడీ, పూర్ణిమ భాగ్యరాజ్ ముఖ్యపాత్రలు పోషించారు. ఈ సందర్భంగా వడ్డి రామానుజమ్, వల్లెం శేషారెడ్డి మాట్లాడుతూ..తెలుగు ట్రైలర్ కు మంచి స్పందన వస్తుంది. తమిళంలో విజయం సాధించిన ఈ చిత్రం తెలుగులోనూ సక్సెస్ సాధిస్తుందని నమ్మకం ఉంది. విద్యా వ్యవస్థలోని లోటుపాట్లను చూపించేలా ఈ చిత్రాన్ని దర్శకుడు గౌతమ్ రాజ్ అద్భుతంగా రూపొందించారు. డబ్బింగ్ మరియు సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసి త్వరలోనే సినిమా రిలీజ్ డేట్ ను ప్రకటిస్తాం అని చెప్పారు.



# సినిమా పై పెట్టుకున్న నమ్మకాన్ని ప్రేక్షకులు నిలబెట్టారు



ఈ ఇయర్ బిగినింగ్ లోనే టాలీవుడ్ కు మరో సూపర్ హిట్ ఇచ్చింది అంబాజీపేట మ్యారేజి బ్యాండు సినిమా. సుహాస్, శివాని నాగరం జంటగా నటించిన ఈ చిత్రాన్ని జీఏ2 పిక్చర్స్, దర్శకుడు వెంకటేష్ మహా బ్యానర్ మహాయన మోషన్ పిక్చర్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్ టైన్ మెంట్ బ్యానర్స్ సంయుక్తంగా నిర్మించారు. దర్శకుడు దుశ్యంత్ కటికినేని రూపొందించారు. శరణ్య ప్రదీప్, నితిన్ కీ రోల్స్ చేశారు. ఓవర్సీస్ సహా విడుదలైన అన్ని చోట్లా బ్లాక్ బస్టర్ దిశగా వెళ్తున్న అంబాజీపేట మ్యారేజి బ్యాండు సినిమా సక్సెస్ మీట్ ను హైదరాబాద్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యాక్టర్ త్రినాథ్ మాట్లాడుతూ – ఈ సినిమాలో ఎర్రన్న అనే మంచి క్యారెక్టర్ చేశాను. నాకే కాదు ఈ సినిమాలో చాలామంది ఆర్టిస్టులకు చాలా బలమైన క్యారెక్టర్స్ ఉన్నాయి. ఇదంతా మా డైరెక్టర్ దుశ్యంత్ గారి ప్రతిభే అని చెప్పాలి. అంబాజీపేట మ్యారేజి బ్యాండు సినిమాకు మరింత పెద్ద సక్సెస్ ఇవ్వాలని కోరుకుంటున్నా. అన్నారు. సినిమాటోగ్రాఫర్ వాజిద్ బేగ్ మాట్లాడుతూ – ఇది నా డెబ్యూ మూవీ. నన్ను నమ్మి సినిమాటోగ్రాఫర్ గా ఛాన్స్ ఇచ్చిన గీతా ఆర్ట్స్, ధీరజ్ గారికి థ్యాంక్స్ చెబుతున్నా. ఈ సినిమాకు పనిచేసిన వాళ్లంతా ఒక టీమ్ గా వర్క్ చేశారు. సుహాస్ బ్రదర్ నాకు ఎప్పటికీ ఒక ఇన్స్పిరేషన్ గా నిలిచిపోతాడు. అన్నారు.యాక్టర్ నితిన్ మాట్లాడుతూ – తమిళం, మలయాళంలో వస్తున్న మంచి కంటెంట్ మూవీస్ తెలుగులోనూ రావాలని అనుకునేవారి కోరికను అంబాజీపేట మ్యారేజి బ్యాండు తీర్చిందని అనుకుంటున్నా. థియేటర్స్ విజిటింగ్ చేస్తున్నప్పుడు హాల్స్‌లో ఈ సినిమాకు వస్తున్న రెస్పాన్స్ చాలా హ్యాపీగా ఉంది. సుహాస్ హీరోను కాదు మంచి యాక్టర్ ను అని ప్రూవ్ చేసుకున్నారు. శివాని, శరణ్య క్యారెక్టర్స్ కథలో హై తీసుకొచ్చాయి. అన్నారు. హీరోయిన్ శివాని మాట్లాడుతూ – అంబాజీపేట మ్యారేజి బ్యాండుతో హిట్ అందుకున్న మా ప్రొడ్యూసర్ ధీరజ్ గారికి కంగ్రాట్స్. ఆయన ఇలాంటి మరెన్నో సక్సెస్ లు అందుకోవాలి. అమ్మా నాన్న తర్వాత నేను రుణపడి ఉండేది మా డైరెక్టర్ దుశ్యంత్ గారికే. ఆయన నన్ను హిట్ సినిమాతో హీరోయిన్ గా ఇంట్రడ్యూస్ చేశారు. సుహాస్ వల్లే ఇవాళ ఇలాంటి మంచి సినిమా వచ్చింది. సుహాస్ కు సక్సెస్ కంటిన్యూ కావాలి. లీడ్ పెయిర్ కే కాదు మిగతా ఆర్టిస్టులందరికీ మంచి పేరొచ్చింది. మా సినిమాకు సపోర్ట్ చేసిన ప్రతి ఒక్కరికీ థ్యాంక్స్. అన్నారు.

# ఫిబ్రవరి 23న థియేటర్స్‌లో సిద్ధార్థ్ రాయ్



టాలీవుడ్లోని దాదావు అందరు స్టార్ హీరోలతో పనిచేసిన పాపులర్ చైల్డ్ ఆర్టిస్ట్, యంగ్ హీరో దీపక్ సరోజ్ 'సిద్ధార్థ్ రాయ్' తో హీరోగా అరంగేట్రం చేస్తున్నారు. హరీష్ శంకర్, వంశీ పైడిపల్లి వంటి పెద్ద దర్శకుల వద్ద పనిచేసిన వి యశస్వీ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఈ చిత్రం ప్రమోషనల్ కంటెంట్ కు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. తాజాగా మేకర్స్ సిద్ధార్థ్ రాయ్' రిలీజ్ డేట్‌ని అనౌన్స్ చేశారు. ఫిబ్రవరి 23న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ గా విడుదల కానుంది. యూనిక్ కాన్సెప్ట్, కంటెంట్ తో రూపొందిన ఈ చిత్రం టీజర్, ట్రైలర్, పాటలు ఇప్పటికే వైరల్ అయి హ్యూజ్ బజ్ ని క్రియేట్ చేశాయి. శ్రీ రాధా దామోదర్ స్టూడియోస్, విహాన్ విహిన్ క్రియేషన్స్ పతాకాలపై ప్రొడక్షన్ నెం 1గా జయ అడపాక, ప్రదీప్ పూడి, సుధాకర్ బోయినలు సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో ప్రముఖ సాంకేతిక నివుణులు పని చేస్తున్నారు. సెన్సేషనల్ కంపోజర్ రథన్ సంగీతం అందించారు. శ్యామ్ కె. నాయుడు కెమరా మెన్ కాగా, ప్రవీణ్ పూడి ఎడిటర్ గా పని చేస్తున్నారు.

# తండేల్ కీలక షెడ్యూల్



యువ సామ్రాట్ నాగ చైతన్య, సక్సెస్ ఫుల్ డైరెక్టర్ చందూ మొండేటి, ప్రముఖ నిర్మాణ సంస్థ గీతా ఆర్ట్స్ క్రేజీ కాంబినేషన్లో మోస్ట్ ఎవైటెడ్ ఫిల్మ్ 'తండేల్. అల్లు అర వింద్ సమర్పణలో భారీ బడ్జెట్ తో నిర్మాత బన్నీ వాసు నిర్మిస్తున్న ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. తాజాగా చిత్ర యూనిట్ కీలక లెంతీ షెడ్యూల్ ని పూర్తి చేసింది. ఈ షెడ్యూల్‌లో నాగ చైతన్య, సాయి పల్లవి, ఇతర తారాగణంపై సినిమాలోని చాలా కీలకమైన సన్నివేశాలని చిత్రీకకరించారు. ఈ మేరకు వర్కింగ్ స్టిల్స్ ని మేకర్స్ విడుదల చేశారు. ఈ చిత్రాన్ని చాలా రియ లిస్టిక్‌గా తీస్తున్నారు. వర్కింగ్ స్టిల్స్ చూస్తే అది అర్థమౌతోంది. నాగ చైతన్య, సాయి పల్లవి చాలా సహజ సిద్ధంగా కనిపించారు. ప్రేక్షకులకు అద్భుతమైన సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ అందించడం కోసం సుందరమైన, సహజసిద్ధమైన లోకేషన్స్‌లో చిత్రాన్ని షూట్ చేస్తున్నారు మేకర్స్. ఇప్పటికే విడుదలైన 'తండేల్' ప్రమోషనల్ కంటెంట్ సంచ లనం సృష్టించింది. ఎసెన్స్ అఫ్ 'తండేల్' గ్లింప్స్ నేషనల్ వైడ్ గా ట్రెండై సినిమాపై అం చనాలని మ్యాసీవ్‌గా పెంచింది. ఈ చిత్రంలో రాజు అనే జాలరి పాత్రలో నాగ చైతన్య నటిస్తుండగా, అతని మనసుని గెలుచుకున్న అమ్మాయిగా సాయిపల్లవి కనిపిస్తోంది. ఇందులో అద్భుతమైన మ్యాజికల్ లవ్ స్టోరీ ఉండబోతుంది. నాగ చైతన్య, సాయి పల్లవి కెమిస్ట్రీ మెస్మరైజింగ్ చేయనుంది. యదార్థ సంఘటనల కథ ఆధారంగా రూపొందుతున్న ఈ చిత్రాన్ని చాలా ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు.

# అభిమానిలో నానమ్మ పాత్రలో



అమ్మ అనే పాత్రకు మొదట గుర్తు వచ్చేది అన్నపూర్ణమ్మ .. టాలీవుడ్‌లో ఎంత మంది అమ్మ పాత్రలు చేసినా సరే... అన్నపూర్ణమ్మ చేసిన అమ్మ పాత్రలు మాత్రం చిరస్థాయిలో నిలిచిపో తాయి అనేది వాస్తవ. టాలీవుడ్ లో అసలు అమ్మ అంటే ఇలా ఉండాలి అంటూ ఆమె చేసిన అమ్మ పాత్రలు టాలీవుడ్ జనానికి చూపించాయి. సీనియర్ ఎన్టీఆర్ మొదలు చిరంజీవి, మోహన్ బాబు, బాలకృష్ణ, వెంకటేష్ వంటి అగ్ర హీరోలకు ఆమె అమ్మగా నటించి మెప్పించారు. భావోద్వేగ సన్ని వేశాల్లో ఆమె నటన ఎంతగానో ఆకట్టుకునేది. ముఖ్యంగా టాలీవుడ్ జనాలకు అన్నపూర్ణమ్మ అనగానే అమ్మ పాత్ర కళ్ళ ముందు ఉంటుంది. అంతకు ముందు ఎంత మంది వచ్చినా సరే ఆమె చేసిన పాత్రలకు ఒక ప్రత్యేక గుర్తింపు వచ్చింది. అప్పట్లో దర్శకులు కూడా అన్నపూర్ణమ్మ కోసం అంటూ ప్రత్యేకంగా అమ్మ పాత్రను డిజైన్ చేసేవారు అంటే అతిశయోక్తి కాదు. టాలీవుడ్ జనాలు కూడా ఆమెను ఆదరించారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185, SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185, SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185, SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.